RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి



ఎడిటర్ : బూర్ల వెంకన్న | కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 97 | బుధవారం , జూలై 23 , 2025 , | పేజీలు -20 | వెల : 5/-



## ధన్‌ఖర్ రాజీనామాకు రాష్ట్రపతి ఆమోదం

■ జగ్‌దీప్ ఆయురారోగ్యాలతో ఉండాలని మోదీ ఆకాంక్ష

న్యూఢిల్లీ,తెలంగాణ పత్రిక : ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా సమర్పించగా.. మంగళవారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము దానికి ఆమోదం తెలిపారు. ఈ సమాచారాన్ని రాష్ట్రపతి కార్యాలయం హోంమం త్రిత్వ శాఖకు తెలియజేసింది. అలాగే దీనికి సంబంధించి త్వరలో నోటిఫి కేషన్ జారీ కానుంది. అనారోగ్య కారణాలతో ధన్‌ఖడ్ రాజీనామా చేస్తున్నా ట్లుగా ప్రకటించారు. అయితే ఆయన రాజీనామాపై ఎలాంటి అనుమా నాలు ప్రభుత్వం పక్షాన వ్యక్తం కాలేదు. సరికదా ఆయన ఆయురారోగ్యా లతో ఉండాలని కోరుకుంటున్నానని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ఉప రాష్ట్రపతి పదవితో సహా వివిధ హోదాల్లో ధన్‌ఖడ్ దేశానికి సేవలు అందించారని అన్నారు. రాజ్యసభ ఛైర్మన్ హోదాలో పార్లమెంటు– వర్షాకాల సమావేశాల తొలిరోజున కార్యక్రమాలను

మిగతా 2లో...

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై
# వెనకడుగు లేదు

■ ఎలాటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధం
■ అవసరమైతే న్యాయపోరాటినికి కూడా వెనకాడం
■ కేంద్రం దీనిని వెంటనే ఆమోదించి చిత్తశుద్ధి చాటాలి
■ రామచంద్రరావు లీగల్ నోటీసులకు జడిసేది లేదు
■ మీడియాతో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్,తెలంగాణ పత్రిక : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై న్యాయపరమైన సమస్యలు వస్తే ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలంగాణ డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. కులగణన సర్వే ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. సచివాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. బిసి రిజర్వే షన్లలో వెనక్కి పోయే ప్రసక్తి లేదని అన్నారు. కులగ ణన అవసరం లేదని భాజపా మొదట మాట్లాడింది. తెలంగాణ ప్రభుత్వం, రాహుల్ గాంధీ ఒత్తిడితో జన గణనలో కులగణన చేరుస్తామని ప్రధాని మోదీ ప్రక టించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్ర పతి వద్ద పెండింగ్‌లో ఉంది. ఈ బిల్లుకు పార్లమె ంట్‌లో అన్ని పార్టీల మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తాం. కులగణనను క్యాబినెట్‌లో, శాసనసభలో ప్రవేశపెట్టి ఆమోదించాం. అసెంబ్లీలో మద్దతు తెలిపిన పార్టీలు పార్లమెంట్‌లోనూ మద్దతు తెలపాలి. ఆర్డినెన్స్ గవర్నర్ ఆమోదం పొందగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ముందుకెళ్తాం అని అన్నారు. రాష్ట్రంలో నిర్వహించిన కులగణన ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. గవర్నర్ ఆర్డినెన్స్ జారీ చేయగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ముందకెళ్తామని స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీలో కొన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయని, అసెంబ్లీలో మద్దతు తెలిపిన పార్టీలు పార్లమెంట్లో కూడా పోరాటం చేయాలని కోరారు. ఈ బిల్లు త్వరగా ఆమోదం పొందే ప్రయత్నాలు చేస్తు న్నామని వివరించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికా రంలోకి వస్తే కుల గణన చేపడతామని రాహుల్ గాం ధీ హామీ ఇచ్చారని.. ఆయన చెప్పిన మాట ప్రకారమే రాష్ట్రంలో అధికారంలోకి రాగానే కుల గణన నిర్వహిం చామని గుర్తు చేశారు. జాతీయ స్థాయిలో కులగణన అంశం తెరపైకి రావడంలో తెలంగాణ రాష్ట్రానిది కీలక పాత్ర అని పేర్కొన్నారు.

మిగతా 2లో...



## ఉచితబస్సు ప్రయాణంలో రికార్డు

■ 200 కోట్లకు చేరిన జీరో టిక్కెట్ల జారీ

హైదరాబాద్,తెలంగాణ పత్రిక : తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం.. మహాలక్ష్మి పథకంలో భాగంగా మంగళవారం వరకు 199.60 కోట్ల జీరో టికెట్లు– జారీ చేశారు. రేపటితో అంటే.. జులై 23వ తేదీతో 200 కోట్లకు ఈ జీరో టికెట్ల జారీ చేరనుంది.

మిగతా 2లో...

## తెలంగాణ గరిమను చాటిన మహానుభావుడు దాశరథి : కెసిఆర్



హైదరాబాద్,తెలంగాణ పత్రిక :నా తెలంగాణ కోటి రతనాల వీణ' ... అంటూ తెలంగాణ గరిమను, తన సాహిత్యం ద్వారా ప్రపంచా నికి చాటిన గొప్ప తెలంగాణ కవి, దాశరథి కృష్ణమాచార్య అని బీఆర్ఎస్ అధినేత

మిగతా 2లో...



వివరాలు 2లో

## తెలంగాణలో మూడ్రోజులు భారీ వర్షాలు

## బిజెపిది బిసి వ్యతిరేక వైఖరి

■ అందుకే రిజర్వేషన్లను వ్యతిరేకిస్తోంది
■ బిసిల కోసం అవసరమైతే ఎంపిలు రాజీనామా చేయాలి
■ మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్,తెలంగాణ పత్రిక : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం అసా ధ్యం అనడం బీజేపీ అసలు స్వరూ పాన్ని బయటపెడుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. బిజెపి మాట్లాడుతున్న తీరు దాని బిసి వత్యిరే కతను బయటపెట్టిందన్నారు. మంగళ వారం ఆయన మాట్లాడుతూ.. గతం లో పక్క రాష్ట్రం తమిళనాడులో ఇదే విధమైన రిజర్వేషన్లు అమలు అయ్యా యి. సుప్రీంకోర్టు ఇందిరా సహనీ కేసులో స్పష్టంగా చెప్పింది రాష్ట్ర ప్రభుత్వాల వద్ద ప్రమాణితమైన సమాచారం, ఎంపెరికల్ డేటా ఉంటే వారు రిజర్వేషన్ నిర్ణయం తీసుకోవచ్చని అన్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ ప్రభుత్వం సర్వే చేసింది, కేబినెట్ ఆమోదం తీసుకుంది, శాసనసభ ఆమోదం పొందింది. గవర్నర్ ఆమోదంతో అది ఇప్పుడు ఢిల్లీలో ఉంది. కాబట్టి కేంద్ర ప్రభుత్వం

మిగతా 2లో...



## అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పేదలకు చేరాలి

■ ప్రభుత్వ లక్ష్యాలు నెరవేరేలా కలెక్టర్లు కృషి చేయాలి
■ పథకాల ఫలితాలు అందేలా క్షేత్రస్థాయి చర్యలు
■ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లకు మంత్రుల ఆదేశం

హైదరాబాద్,తెలంగాణ పత్రిక : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాల అమ లులో జిల్లా కలెక్టర్లు కీలకంగా వ్యవహ రించాలని, ఆయా సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు చేరే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభా కర్, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు జిల్లా కలెక్టర్లను ఆదేశిం చారు. మంగళవారం ఉదయం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,

మిగతా 2లో...

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

■ చేసిన పనులపై ఎప్పటికప్పుడు వివరించాలి
■ పెద్ద ఎత్తున కార్యక్రమాలపై వివరించేలా ప్రచారం
■ సమాచారశాఖ అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష



హైదరాబాద్,తెలంగాణ పత్రిక : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఏడాదిన్నర కాలంలో ఎన్నోసంక్షేమ పథ కాలను ప్రవేశపెట్టి అమలు చేస్తూ ముందుకు సాగుతున్నదని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్,సమా చార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అయితే ఎన్ని మంచి పనులు చేసినప్పటికీ చేసిన మంచి పనులను సవివరంగా ప్రజల్లోకి తీసుకెళ్లలేకపోతున్నామని అభిప్రాయపడ్డారు. నేడు ప్రతిపక్షంలో ఉన్న పార్టీ పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో చెయ్యని వాటిని చేసినట్లుగా గోబెల్స్ ప్రచారంతో ప్రజల ను మభ్యపెట్టిందని, ప్రతిపక్షంలో కూడా అదే ఒరవడిని కొనసాగిస్తూ

మిగతా 2లో...



## నిజాంపై ధిక్కార స్వరం మన దాశరథి

■ నివాళి అర్పించిన మాజీమంత్రి కెటిఆర్

హైదరాబాద్,తెలంగాణ పత్రిక : తెలంగాణ ప్రజల ఉద్యమ స్ఫూర్తికి ప్రతిరూపం దాశరథి కృష్ణమాచార్య అని మాజీ మంత్రి, భారత రాష్ట్రసమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. కవిగా, రచయితగా.. తన రచనలతో

మిగతా 2లో...

## రాష్ట్రపతి ముర్ముతో డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ భేటీ

■ మర్యాదపూర్వక భేటీ అంటూ ప్రకటన విడుదల



న్యూఢిల్లీ,తెలంగాణ పత్రిక : రాజ్యసభ డిప్యూటీ– ఛైర్మన్ హరివంశ్ మంగళవారం రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిశారు. సోమవారం సాయంత్రం జగదీప్ ధన్‌ఖర్ ఉప రాష్ట్రపతిగా రాజీనామా చేయగా మంగళశార్ రాష్ట్రపతి దానిని ఆమోదించారు. ఈ నేపథ్యంలో హరివంశ్ రాష్ట్రపతిని కలువడం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రపతి భవన్ 'ఎక్స్' పోస్ట్‌లో భేటీకి సంబంధించిన చిత్రాన్ని షేర్ చేసింది. రాజ్యసభ డిప్యూటీ– ఛైర్మన్ హరివంశ్ రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును మర్యాదపూర్వకంగా కలిసినట్లు– తెలిపింది. జగదీప్ ధన్‌ఖర్ పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజే పదవికి రాజీనామా చేసి అందరికీ షాక్ ఇచ్చారు. మంగళ వారం రాజ్యసభలో ఉదయం హరివంశ్ సభకు అధ్యక్షత వహించారు. అయితే, విపక్షాల ఆందోళనలతో ప్రారంభమైన కొద్దిసేపటికే రాజ్యసభ కార్యకలాపాలు బుధవారానికి వాయి దాపడ్డాయి. ఉపరాష్ట్రపతి రాజీనామా కారణంగా రాజ్యసభ ఛైర్మన్ పదవి సైతం ఆటోమేటిక్‌గా ఖాళీ అయ్యింది. ఉపరాష్ట్ర పతి ఎగువ సభకు ఎక్స్–అఫిషియో ఛైర్మన్. ఈ పరిస్థితుల్లో ఆయన రాజీనామాకు రాష్ట్రపతి ఆమోదం తెలుపడంతో వర్షా కాల సమావేశాల్లో రాజ్యసభ

మిగతా 2లో...



## బిసి రిజర్వేషన్లకు కాంగ్రెస్, బిజెపిల మోకాలడ్డు

■ ఎమ్మెల్సీ కవిత విమర్శలు

బీసీల రిజర్వేషన్లు అమలు కాకుండా కాంగ్రెస్, బీజేపీ రెండు జాతీయ పార్టీలు కుట్ర చేస్తున్నాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు.

వివరాలు 2లో

## కాంగ్రెస్‌కు షాక్.. రూ.199 కోట్ల విరాళాలపై పన్ను మినహాయింపునకు ట్రిబ్యునల్ నిరాకరణ



వివరాలు 2లో




వివరాలు 2లో

## ఫ్లైట్లో మంటలు

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



(మొదటి పేజీ తరువాయి)

# ధన్‌ఖర్ రాజీనామాకు రాష్ట్రపతి

సజావుగా నిర్వహించిన ధన్‌ఖడ్.. రాత్రి కల్లా అనూహ్యంగా రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు పంపారు. అనారోగ్య కారణాల వల్లే తాను పదవి నుంచి వైదొలుగుతున్నట్లు- అందులో పేర్కొన్నారు. వైద్యుల సూచనల మేరకు ఆరోగ్యానికి ప్రాధాన్యమిస్తూ.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 67(ఎ)కు అనుగుణంగా నేను ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నా. బాధ్యతల నిర్వహణలో నాకు అండగా నిలిచిన రాష్ట్రపతికి కృతజ్ఞతలు. పదవీకాలంలో మేం చాలా ప్రశాంతమైన, అద్భుతమైన వర్కింగ్ రిలేషన్‌ను కొనసాగించాం. ప్రధాన మంత్రి, మంత్రి మండలికీ హృదయపూర్వక కృతజ్ఞతలు అని ధన్యవాదాలు చెప్పారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకూ పదవీకాలం ఉంది. అయితే రెండేళ్ల 344 రోజులకే ఆయన వైదొలగాలని నిర్ణయించుకున్నారు. దేశ 14వ ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వర్తించిన ఆయన సోమవారం సాయంత్రం వరకూ ఆరోగ్యంగా కనిపించినప్పటికీ రాత్రికి అదే కారణంతో రాజీనామా చేయడం అందర్నీ ఆశ్చర్యపరుస్తోంది. ధన్‌ఖడ్ రాజీనామా ఊహించని పరిణామమని కాంగ్రెస్ వ్యాఖ్యానించింది. ఆరోగ్య అంశం కంటికి కనిపిస్తున్నా కనిపించనివి ఏవో దీనివెనక ఉండి ఉంటాయని అనుమానం వ్యక్తంచేసింది.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై

తెలంగాణలో కులగణన చేసిన తర్వాతే దీనిపై దేశవ్యాప్తంగా చర్చ మొదలైందన్నారు. కులగణన సర్వేను చాలా పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించామని అందుకే తెలంగాణను చూసి కేంద్ర ప్రభుత్వం కూడా కుల గణన చేస్తామని ప్రకటించిందన్నారు. తెలంగాణ జరిగిన విధానమే రేపు దేశవ్యాప్తంగా అమలు కానుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కులగణన, జనగణన చేయడానికి ఇంకా చాలా సమయం ఉందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ఏవైనా న్యాయపరమైన సమస్యలు వస్తే ఎదుర్కొవడానికి కూడా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.తెలంగాణ ప్రభుత్వం చేసిన కులగణన సర్వే దేశానికి మార్గదర్శకంగా నిలుస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు.భారత రాష్ట్ర సమితి ప్రజలను మభ్యపెట్టింది. అందరూ అలాగే చేస్తారని ఆ పార్టీ నేతలు అనుకుంటున్నారేమో. కులగణన సర్వేను చాలా పకడ్బందీగా, పారదర్శకంగా చేపట్టాం. అందుకే తెలంగాణను చూసి కేంద్రం కూడా కులగణనను ప్రకటించిందని భట్టి అన్నారు. రాష్ట్ర భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావుకు బీసీలంటే చిన్నచూపు ఉన్నట్లుంది. ఆయన పంపిన లీగల్ నోటీసులకు ఎలా సమాధానం చెప్పాలో నాకు తెలుసు. నోటీ-సులకు భయపడేది లేదని కౌంటర్ ఇచ్చారు. నోటీసులు అందిన తరువాత ఏవిధంగా సమాధానం చెప్పాలో తనకు తెలుసన్నారు. రామచందర్ రావుకి దళితులన్నా బడుగు బహీన వర్గాలన్నా చిన్న చూపని విమర్శించారు. రోహిత్ వేముల ఆత్మహత్య చేసుకోవడానికి రామచందర్ రావు కూడా కారణమంటూ ఇటీవల భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. రివార్డుగా బీజేపీ అధిష్టానం ఆయనకు తెలంగాణ చీఫ్ పదవి ఇచ్చిందని ఆరోపించారు. రామచందర్ రావుకు తెలంగాణ చీప్ పదవి ఇవ్వడంపై బీజేపీ అధిష్టానం ఒకసారి పునరాలోచించాలని భట్టి అన్నారు. భట్టి వ్యాఖ్యలను తప్పుబట్టిన రామచందర్ రావు తన న్యాయవాదితో లీగల్ నోటీ-సులు పంపించారు. మూడు రోజుల్లో బేషరతుగా క్షమాపణ చెప్పాలని.. లేకపోతే రూ.25 కోట్ల పరువు నష్టం దావా వేస్తానని రామచందర్ రావు నోటీ-సుల్లో హెచ్చరించారు. దీనిపై క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి ఉంటుందని సూచించారు.

# బిజెపిది బిసి వ్యతిరేక వైఖరి

ఈ నిర్ణయాన్ని 9వ షెడ్యూల్‌లో చేర్చాల్సిన బాధ్యత ఉందని ఆయన అన్నారు. తెలంగాణ బీజేపీ ఎంపీలు రిజర్వేషన్ల కోసం రాజీనామా చేయాలి. నిజంగా బీసీల పక్షాన నిలబడాలని ఉంటే, రిజర్వేషన్లు అమలయ్యేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చి చూపాలి. లేకపోతే బీసీల పట్ల కుట్ర చేస్తూ ఉంటారని భావించాలని మంత్రి ఘాటుగా వ్యాఖ్యానించారు. అనాడు మండల కమిషన్‌ను వ్యతిరేకించింది బీజేపీయే. ఇప్పుడు మళ్లీ బీసీల రిజర్వేషన్లపై వక్రబుద్ధిని చూపిస్తోంది. తెలంగాణలోని అన్ని బీసీ సంఘాలు ఈ కుట్రను గమనించి రిజర్వేషన్ హక్కులను కాపాడేందుకు ముందుకు రావాలని పొన్నం పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుంది. మా ముఖ్యమంత్రి
రేవంత్‌రెడ్డి బీసీల పక్షాన నిలుస్తున్నారు. మా పీసీసీ అధ్యక్షుడు కూడా బీసీ వర్గానికే చెందినవారు. మా వర్గాలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోం అని హెచ్చరించారు. అదే సమయంలో, బీజేపీపై విరుచుకుపడుతూ, మీరు ముఖ్యమంత్రి బీసీ అని, సిఎల్పీ నాయకుడు బీసీ అని మభ్యపెడతారు. కానీ పార్టీ అధ్యక్ష పదవిని బీసీ వర్గానికి ఇవ్వని మీరు, మళ్లీ బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్నారు. ఇది మీ అసలు స్వరూపం అని మంత్రి ఆరోపించారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి

ప్రజల కళ్లకు గంతలు కడుతోందని విమర్శించారు. తమ ప్రభుత్వం చేసినదాన్ని కూడా పూర్తిగా చెప్పుకోలేకపోతున్నా మని అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఐ అండ్ పిఆర్ స్పెషల్ కమీ షనర్ సిహెచ్. ప్రియాంక, ముఖ్యమంత్రి ప్రజా సంబంధాల అధికారి జి. మల్సూర్‌తో కలిసి మంగళవారం జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహి ంచారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రి ఆలోచనలకు అనుగుణంగా ఇందిరమ్మ ప్రభుత్వం ఏడాది న్నరలో ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు ఎంతోచేసినప్పటికీ ఆశించిన రీతిలో ప్రజలకు వివరించలేకపోతున్నామని అన్నారు. ఇచ్చిన హామీలనే గాక ఇతర అంశాలలో ప్రజోపయోగ పనులు చేపట్టామని , 60 వేల ఉద్యోగాలు భర్తీ చేసి దేశంలోనే ఇంత భారీ నియామకాలు చేప ట్టిన రాష్ట్రంగా తెలంగాణను అగ్రపథంలో నిలి పామన్నారు. ఇవేగాక మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, పేదలకు సన్నబియ్యం, మహిళలకు రూ. 500లకే గ్యాస్ సిలిండర్, రైతుభరోసా పెంపు, రుణమాఫీ, ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, డైట్ ఛార్జీలు 40 శాతం పెంపు,ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల పంపిణీ ఇలా రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి ఎంతో చేశామన్నారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలలో చేయలేనిది ఏడాదిన్నరలో చేసి చూపించాం. పది సంవత్సరాలలో పేదలకు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ఆలోచన కూడా చేయలేదు. ఉన్న రేషన్ కార్డులలో పేర్లు కూడా నమోదు చేయలేదు. గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డుల్లో పేరునమోదు కోసం ఎదురు చూస్తున్న 15 లక్షల మంది పేదల పేర్లను రేషన్ కార్డులలో నమోదు చేశాం. కొత్తగా 7 లక్షల రేషన్ కార్డులిచ్చాం. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చాం. ఆర్థికంగా ఎంతో ఇబ్బంది ఉన్నాకూడా పేదల సంక్షేమం విషయంలో ఈ ప్రభుత్వం రాజీ పడడం లేదన్నారు. ఈ ప్రభుత్వం తీసుకున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత జిల్లాస్థాయిలో పౌరసంబంధాల శాఖ అధికారులదేనని ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో జాయింట్ డైరెక్టర్ జగన్ డిప్యూటీ డైరెక్టర్ మధు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్లకు కాంగ్రెస్, బిజెపిల మోకాలడ్డు

## ఎమ్మెల్సీ కవిత విమర్శలు

**హైదరాబాద్,జులై 22:** బీసీల రిజర్వేషన్లు అమలు కాకుండా కాంగ్రెస్, బీజేపీ రెండు జాతీయ పార్టీలు కుట్ర చేస్తున్నాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. మంగళవారం కవిత మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును శాసనసభ, మండలిలో ఆమోదించి రాష్ట్ర ప్రభుత్వం పంపిందని.. కానీ రిజర్వేషన్‌లకు మతం రంగు పులిమి రాష్ట్రపతి వద్దకు కేంద్ర ప్రభుత్వం పంపలేదని ఎమ్మెల్సీ కవిత అన్నారు . తెలంగాణలో బీజేపీకి ఓట్లు- రావని తెలిసే, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు రిజర్వేషన్ల బిల్లు తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చలేమని మాట్లాడారని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు. ఉత్తరాది రాష్ట్రాల్లో50 శాతానికి పైగా రిజర్వేషన్లు అమలు చేస్తూ, దక్షిణాది రాష్ట్రాల్లో న్యాయపరమైన సమస్యలు అంటూ దాటవేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికి 50 సార్లకు పైగా ఢిల్లీ వెళ్లారని.. కానీ రిజర్వేషన్లపై ప్రధానమంత్రి నరేంద్రమోదీపై ఒత్తిడి ఎందుకు తీసుకురావడం లేదని ప్రశ్నించారు. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి, 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో కెవిట్ పిటీ-షన్ వేసి, రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తీసుకొచ్చి, చట్టబద్ధత కల్పించాలని ఎమ్మెల్సీ కవిత కోరారు.

# అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు

వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు,కార్యదర్శులు, విభాగాధి పతులతో అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడి యో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూ భారతి, వివిధ రెసిడెన్షియల్ స్కూళ్లలో భోజన, మౌలిక వసతుల ఏర్పాటు, వనమహోత్సవంలో మొక్కలు నాటడం, మహాలక్ష్మి పథకం తదితర అంశాలపై సమీక్ష చేశారు. రాష్ట్ర మంత్రులు వివిధ అంశాల వారీగా జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు కలెక్టర్లు, అధికారులు నిర్విరా మంగా కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రులు పొంగులేటి తదితరులు మాట్లాడుతూ ప్రజాపాల నలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్య ంలో ఈ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టింద ని,క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్లు, అధికా రులు ముఖ్య పాత్ర పోషించాలని, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసు కుంటున్న ఎన్నో పథకాల ఫలితాలను వారికి అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, దానికగుణంగా కార్యాచ రణ ప్రణాళికను రూపొందించుకోవాలని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి ఆదేశాల కనుగుణం సాంఘిక, బిసి, మైనారిటీ- సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్య మైన ఆహారాన్ని అందించాలని, హాస్టళ్ల లో నిర్వాహణపై ఎప్పుటికప్పుడు తనిఖీ లు నిర్వహించి వారంలో ఒక్కరోజు అధికారులందరూ ఆ హాస్టళ్లలో బస చేయాలని కలెక్టర్లను మంత్రులు ఆదేశి ంచారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లకు వీటి నిర్వాహణపై పలు సూచనలు చేశారు. పెంచిన డైట్ ఛార్జీలకు అనుగుణంగా నాణ్యమైన భోజన వసతి కల్పించాలని ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని, వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రావొద్దని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రులు శ్రీ పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమారులు జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు.
హాస్టళ్ల ప్రాంగణాల్లో పచ్చదనం పరిశుభ్రతల్లో భాగంగా శానిటేషన్‌ను చేపట్టాలని, అన్ని జిల్లాల్లో ఎగ్ టెండర్స్ ప్రక్రియను త్వరలో పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో నెలకోసారి పేరెంట్స్ కమిటీ మీటింగ్‌లను ఏర్పాటు- చేయాలని సూచించారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా 200 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని, ఈ సందర్భంగా 97 బస్సు డిపోలు, 321 బస్‌స్టేషన్లలో వేడుకలను నిర్వహించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ లక్ష్యాల మేరకు అర్హు÷నై ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణంలో ఇసుక కొరత లేకుండా కలెక్టర్లు తగు చర్యలు తీసుకోవాలని, ఇసుక రవాణాలో లబ్ధిదారుడినికి ఉచితంగా అందజేయాలని, ఇసుక రవాణా విషయంలో లబ్ధిదారునికి ఎలాంటి భారం కలుగకుండా చూడాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. ప్రతి వారం దీనిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రగతిని సమీక్షిస్తానని మంత్రి తెలిపారు. భూభారతిలో నమ్మో÷నై దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్లను ఆదేశించారు. నిబంధనలకు అనుగుణంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో విరివిగా మొక్కలు నాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యకార్యదర్శులు నదీమ్, ఎన్. శ్రీధర్, దానకిషోర్, నవీన్‌మిట్టల్, యోగితారాణా, క్రిస్టినా చొంగ్తూ, కార్యదర్శులు లోకేశ్‌కుమార్, జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్, విపి గౌతమ్, పిసిసిఎఫ్ సువర్ణ, ఇ.శ్రీధర్, సృజన, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ గరిమను చాటిన

కేసీఆర్ తెలిపారు. దాశరథి శత జయంతి సందర్భంగా వారి కృషిని కేసీఆర్ స్మరించుకున్నారు. కవిగా, రచయితగా, తెలంగాణ అస్మితను, తన ప్రాంత ప్రజల కష్టాలను, ప్రపంచానికి వినిపించిన తెలంగాణ గర్వించదగ్గ భూమి పుత్రుడు దాశరథి అని కేసీఆర్ అన్నారు.

# తెలంగాణలో మూడ్రోజులు భారీ వర్షాలు



**హైదరాబాద్,జులై 22:** ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో తెలంగాణలో మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాష్ట్రంలో పలు జిల్లాలకు ఇవాళ రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు- వాతావరణ శాఖ సంచాలకురాలు డాక్టర్ నాగరత్న తెలిపారు. కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఆయా జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు- తెలిపారు. ఆదిలాబాద్, నిజామాబాద్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయన్నారు. వీటికి ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసినట్లు- చెప్పారు.

# ఉచితబస్సు ప్రయాణంలో రికార్డు

దీంతో ఏడాదిన్నర రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో మహిళల సంక్షేమంతోపాటు- వారి సాధికారతకు పెద్ద పీట వేసినట్లు- అయింది. ఎన్నికల సందర్భంగా మహిళలకు ఇచ్చిన హామీని



ఈ ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుంది. తద్వారా ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ పథకాన్ని విజయవంతంగా అమలు చేసినట్లు- అయింది. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం కొలువు తీరిన జస్ట్ 48 గంటల్లోనే అంటే.. డిసెంబర్ 9వ తేదీన ఈ మహాలక్ష్మి పథకాన్ని అమలు చేశారు. ఈ పథకం దేశప్రజలందరిని ఆకర్షించిన సంగతి తెలిసిందే.

# నిజాంపై ధిక్కార స్వరం



ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన దాశరథి శతజయంతి సందర్భంగా నివాళులర్పించారు.నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా అక్షర యుద్ధం సాగించి ధిక్కార స్వరం వినిపించిన వైతాళికుడు. రుద్రవీణ, అగ్నిధార, కవితాపుష్యకం, పునర్నవం, అమృతాభిషేకం, తిమిరం లో సమరం లాంటి సంకల నాలు, అద్భుత కావ్యాలు రచించారు. పీడిత ప్రజల గొంతుకగా జీవించిన దాశరథి తెలంగాణ ప్రజల ఉద్యమ స్ఫూర్తికి ప్రతిరూపం. అంతటి మహాకవిని గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం సముచితంగా గౌరవించింది. వారి పేరిట సాహితీ పురస్కారాన్ని ఏర్పాటు- చేసి.. జయంతిని అధికారికంగా నిర్వహించింది. ఆ మహనీయుడి రచనలు, పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించే బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు.

# రాష్ట్రపతి ముర్ముతో డిప్యూటి ఛైర్మన్ హరివంశ్ భేటీ



కార్యకలాపాలు మొత్తం డిప్యూ టీ-ఛైర్మన్ హరివంశ్ చూసుకోను న్నారు. పార్లమెంట్ సమా వేశాల తొలిరోజున జగదీప్ ధన్‌ఖర్ చురుగ్గానే కనిపించారు. ఉదయం సభలో సానుకూలంగా చర్చలు జరపాలని ఆయన సభ్యులకు సూచించారు. జస్టిస్ యశ్వంత్ వర్మపై అభిశంసన తీర్మాన నోటీసును అంగీకరించిన ఆయన.. ప్రక్రియను వివరిం చారు. జస్టిస్ శేఖర్ యాదవ్‌పై సమర్పించిన అభిశంసన నోటీ సులో ఒక ఎంపీ డబుల్ సంతకంపై విచారణను చేయను న్నట్లు- తెలిపారు. అయితే, ఆరోగ్య కారణాలు పేర్కొంటు- ఆయన తక్షణం అమలులోకి వచ్చేలా ఆయన పదవికి రాజీ నామా చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపిన రాజీనా మా లేఖలో వైద్యుల సూచన మేరకు ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యం ఇచ్చేందుకు రాజీనామా చేస్తున్నట్లు- ఆయన వెల్లడించారు.ఆయన మార్చిలో ఎయిమ్స్‌లో చేరారు. ఆ తర్వాత వైద్యులు ఆయనను ఢిల్లీ వెలుపలకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. జూన్‌లో ఉత్తరాఖండ్‌లోని కుమావున్ విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన వేదికపైనే స్పృహ కోల్పోయారు. ఆ రోజు వేడి పరిస్థితులు ఉన్నట్లుగా అధికారులు తెలిపారు. ఈ నెల ప్రారంభంలో ఆయన కేరళలో పర్యటించారు. ఈ సమయంలో ఆరోగ్యం క్షీణించగా.. భార్య ఆయనకు అండగా ఉన్నారు. జులై 17న ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో స్వల్పంగా అస్వస్థతకు గురయ్యారు. వెంటనే ఆయన భార్య మంచినీళ్లు తీసుకువచ్చి ఇవ్వగా పరిస్థితి మెరుగైంది. ఈ క్రమంలోనే ఆయన ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వైద్యుల సూచనల మేరకు కీలక బాధ్యతల నుంచి తప్పుకున్నట్లు- తెలుస్తున్నది.

# కాంగ్రెస్‌కు షాక్.. రూ.199 కోట్ల విరాళాలపై పన్ను మినహాయింపునకు ట్రిబ్యునల్ నిరాకరణ

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ పార్టీకి ఆదాయం పన్ను అప్పిలేట్ ట్రిబ్యునల్ (%×ూూ%)లో చుక్కెదురైంది. 2018-19 ఆర్థిక సంవత్సరానికి రూ.199.15 కోట్ల విరాళాలపై పన్ను మినహాయింపు ఇవ్వాలని కోరుతూ దాఖలు చేసిన అప్పీల్‌ను ఐటీఏటీ తోసిపుచ్చింది. ఆదాయపు పన్ను చట్టం కింద పన్ను మినహాయింపు క్లెయిమ్ కోసం పార్టీ ఆలస్యంగా రిటర్నులు దాఖలు చేసిందని, కీలకమైన లీగల్ షరతులను పాటించడంలో విఫలమైందని ఐటీఏటీ పేర్కొంది. చట్ట ప్రకారం మొత్తం ఆదాయానికి పన్ను చెల్లించాల్సిందేనని స్పష్టం చేసింది.ఆలస్యంగా పన్ను రిటర్న్ దాఖలు చేయడం వల్ల రాజకీయ పార్టీలకు పన్ను మినహాయింపు ఇచ్చే సెక్షన్ 13ఏకు అర్హత కోల్పోయిందని ద్విస్వభ ఐటీఏటీ బెంచ్ తమ ఆదేశాల్లో పేర్కొంది. సెక్షన్ 139(1)కింద ఆర్థిక సంవత్సరంలో రిటర్న్‌ల దాఖలు 2018 డిసెంబర్ 31వ తేదీ వరకూ గడువు పొడిగించినా 2019 ఫిబ్రవరి 2న పార్టీ రిటర్న్‌లు దాఖలు



చేసినట్టు బెంచ్ పేర్కొంది. రూ.199 కోట్లు విరాళంగా వచ్చాయని చూపుతూ పన్ను మినహాయింపు కోరినట్టు తెలిపిం ది.ఛారిటబుల్ ట్రస్టుల కు రిటర్న్‌ల సమర్పణలో జాప్యం అయినా అనుమతించాలనే సెక్షన్ 12ఏను రాజకీయ పార్టీలకు కూడా వర్తింపజేయాలని కాంగ్రెస్ చేసిన వాదనను ట్రిబ్యునల్ తోసిపుచ్చింది. సెక్షన్ 13ఏ ప్రకారం టైమ్‌లైన్‌ను కఠినంగా అమలు చేయాల్సి ఉంటుందని తెలిపింది. కాగా, కాంగ్రెస్ ఆలస్యంగా రిటర్న్‌లు దాఖలు చేయడంతోపాటు దాతల నుంచి ఎక్కువ మొత్తంలో విరాళాలు స్వీకరించినట్టు ఐటీ అధికారులు కనుగొన్నారు. నిబంధనల ప్రకారం ఒక్కొక్కరి నుంచి గరిష్టంగా రూ.2,000 వరకూ మాత్రమే విరాళాలు స్వీకరించాల్సి ఉండగా, రూ.14.49 లక్షలను నగదు రూపంలో తీసుకున్నట్టు గుర్తించారు. కాంగ్రెస్ పన్ను మినహాయింపు విజ్ఞప్తిని ఐటీ శాఖ అధికారుల తోసిపుచ్చడమే కాకుండా మొత్తానికి పన్ను చెల్లించాలని నోటీసులు పంపారు. ఈ నిర్ణయాన్ని కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్ టాక్స్ సమర్థించగా, దీన్ని సవాలు చేస్తూ ఇన్‌కమ్ టాక్స్ అప్పిలేట్ ట్రిబ్యునల్‌కు కాంగ్రెస్ వెళ్లింది. అయితే తాజాగా అక్కడ కూడా కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ తగిలింది. కాంగ్రెస్ పార్టీకి తాత్కాలిక ఉపశమనం కల్పించేందుకు ఐటీఏటీ నిరాకరించింది. దీంతో మొత్తం రూ.199 కోట్ల విరాళాలకు కాంగ్రెస్ పార్టీ ఆదాయం పన్ను చెల్లించాల్సి ఉంటుంది.

# ల్యాండ్ అయిన కాసేపటికే ఎయిర్ ఇండియా విమానంలో మంటలు

**ఢిల్లీ, జులై 22:** హాంకాంగ్ నుండి ఢిల్లీకి ప్రయాణిస్తున్న ఎయిర్ ఇండియా విమానం AI315 ఢిల్లీ ఎయిర్ పోర్ట్ లో ల్యాండ్ అయిన కొద్దిసేపటికే మంటల్లో చిక్కుకుంది. ఆక్సిలరీ పవర్ యూనిట్లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. విమానం గేట్ దగ్గర ఆగి, ప్రయాణికులు దిగడం ప్రారంభించిన తర్వాత మంటలు రేగాయని ఎయిర్‌లైన్ ఒక ప్రకటనలో తెలిపింది.ప్రయాణికులు, సిబ్బంది సురక్షితంగా ఉన్నారు. విమానంలోని ప్రయాణీకులందరూ సాధారణంగానే దిగిపోయాక ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో విమానానికి కొంత మేర నష్టం జరిగినట్లు ఎయిర్ ఇండియా ప్రకటించింది. తదుపరి దర్యాప్తు కోసం విమానం నిలిపివేశామని సంస్థ తన %శ% ఖాతాలో చేసిన ఒక ప్రకటనలో పేర్కొంది.కాగా, ఈ ప్రమాదం తర్వాత ఎయిర్‌లైన్ నిర్వహణ, విమానాల తనిఖీలపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. జూన్ 12న జరిగిన అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో 260 మంది మరణించిన తర్వాత ఎయిర్ ఇండియాపై తీవ్ర నిఘా కొనసాగుతుండగా ఈ ఘటన జరిగింది.కాగా, నిన్న ఢిల్లీ నుండి కోల్‌కతాకు వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా విమానం రన్‌వేపై గంటకు 155 కి.మీ వేగంతో ప్రయాణిస్తున్నప్పుడు సాంకేతిక సమస్య తలెత్తడంతో సర్వీసు రద్దు చేశారు. ఈ ఘటన ఢిల్లీ విమానాశ్రయంలో జరిగింది. 160 మంది ప్రయాణికులతో కూడిన ఎయిర్‌బస్ %ూూ%321 విమానం ఈ ప్రమాదంలో చిక్కుకుంది. రాత్రి 7:30 గంటలకు బయలుదేరాల్సిన విమానం. టేకాఫ్ నిలిపివేసిన తర్వాత అందరు ప్రయాణికులను సురక్షితంగా విమానం నుంచి దింపేశారు.



## వేములవాడ రాజన్న ఆలయంలో 25 నుంచి శ్రావణమాసం ప్రత్యేక పూజలు



**వేములవాడ జూలై 22 తెలంగాణ దినపత్రిక** వేములవాడ రాజన్న ఆలయంలో ఈనెల 25 నుంచి ఆగస్టు 22 వరకు శ్రావణమాసం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఈవో రాధాభాయి తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రధాన కార్యక్రమాలు ఇవీ.. జూలై 25 (మొదటి శుక్రవారం) : శ్రీరాజరాజేశ్వరీ అమ్మవారికి ప్రత్యేక పూజలు జూలై 28 (మొదటి సోమవారం) : శ్రీస్వామికి అభిషేకాలు, రాత్రి మహాలింగార్చన ఆగస్టు 1 (రెండో శుక్రవారం) : శ్రీరాజరాజేశ్వరీదేవీకు ప్రత్యేక పూజలు ఆగస్టు 4 (రెండో సోమవారం) : ఉదయం 5:30 గంటలకు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, శ్రీస్వామివారి ప్రత్యేక పూజలు ఆగస్టు 8 (మూడో శుక్రవారం) : వరలక్ష్మీ వ్రతం, మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు ఆగస్టు 9 (శనివారం) : రాఖీ పౌర్ణమి ఆగస్టు 11 (మూడో సోమవారం) : ఉదయం 5:30 నుంచి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, శ్రీస్వామికి ప్రత్యేక పూజలు ఆగస్టు 15 (నాలుగో శుక్రవారం) : శ్రీరాజరాజేశ్వరీ అమ్మవారికి ప్రత్యేక పూజలు ఆగస్టు 16 (శనివారం – శ్రీకృష్ణాష్టమి) : రాత్రి 8 గంటలకు శ్రీకృష్ణలీలలు ఉట్లుకొట్టే వేడుక ఆగస్టు 18 (నాగుల చవితి) : ఉదయం 5:30 నుంచి మహాన్యాస రుద్రాభిషేకం ఆగస్టు 19 (ఆరుద్ర నక్షత్రం) : ఉదయం 5:30 నుంచి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం ఆగస్టు 21 (మాసశివరాత్రి) : ఉదయం 5:30 నుంచి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం ఆగస్టు 22 (శుక్రవారం) : అమ్మవారికి ప్రత్యేక పూజలతో కార్యక్రమాలు ముగుస్తాయి.రాజన్న ఆలయ ఈవో రాధాభాయి

## ఏబీవీపీ ఆధ్వర్యంలో సంగారెడ్డి లో రాస్తారోకో.




**సంగారెడ్డి జూలై 22 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం** భువనేశ్వర్ లో అత్యాచారం చేసిన ఎన్ఎస్ యు ఐ నాయకుడ్ని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సంగారెడ్డి లోని కొత్త బస్టాండ్ ముందు, ఏబీవీపీ ఆధ్వర్యంలో మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. ఎన్ ఎస్ యు ఐ నాయకులు దిష్టిబొమ్మను దహనం చేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆకాష్ మాట్లాడుతూ, ఇలాంటి నాయకులని ఎన్ ఎస్ యు అని పేరు పెట్టుకుని ప్రఖ్యాతలు సంపాదించుకొని చెడు పనులు చేయడానికి సిగ్గు ఉండదా అని ఆయన మండిపడ్డారు. ఇలాంటి అత్యాచారం చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జరుగుతున్నటువంటి ఇంకా కొన్ని సంఘటనలు కూడా ఇలాంటివి జరగకుండా ఉండాలంటే పోలీస్ సిబ్బంది ఘాటుగా ఉండాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు మహిళలు అందరూ పాల్గొన్నారు. కొద్దిసేపు ట్రాఫిక్ జామ్ అవడంతో పోలీసులు వచ్చి ట్రాఫిక్ ని సరి చేశారు.

## పండగల కొనసాగుతున్న బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాలు



**వేములవాడ, జూలై,22, తెలంగాణ పత్రిక.** వేములవాడ అర్బన్ మండలం ఎంపీటీసీ పరిధిలో గల చింతలతన, శబాష్ పల్లి, కొడుముంజ గ్రామాలకు సంబందించిన బీ ఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్బంగా నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అన్ని స్థానాల్లో విజయ దుందుబి మోగించాలని ఆ దిశగా అందరూ కూడా కష్టపడాలని, బీఆర్ఎస్ పార్టీ వేములవాడ ఇంచార్జ్ చెల్మెడా లక్ష్మి నరసింహ రావు సూచించిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని అన్ని ఎంపిటిసి స్థానాలు, జడ్పిటిసి స్థానం, సర్పంచి స్థానాలలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావు,మాజీ జడ్పీటీసీ మ్యాకల రవి, ఎంపీపీ బూర వజ్రమ్మ బాబు, వైస్ ఎంపీపీ ఆర్సి రావు ,కొమ్మనబోయిన అభిమన్యు యాదవ్,భూమల్ల లక్ష్మణ్, ఉప సర్పంచ్ కొమ్మనబోయిన తిరుపతి, రాజశేఖర్, అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, సర్పంచులు, ఉప సర్పంచులు, మాజీ వార్డ్ సభ్యులు పార్టీకి ప్రాణమైన కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## వేములవాడలో మహిళల కోసం మేకప్ హెయిర్ పే పై ప్రత్యేక శిక్షణా శిబిరం

**- ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.**





**వేములవాడ, జూలై,22, తెలంగాణ పత్రిక.**

వేములవాడ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో మహిళా బ్యూటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మేకప్, హెయిర్ స్టైలింగ్ పై ప్రత్యేకంగా ఒక రోజు శిక్షణా సెమినార్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హాజరయ్యారు.మహిళల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి, వారికి ఆర్థికంగా స్వయం సమృద్ధిగా మారేందుకు ఈ రకమైన శిక్షణలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచం వేగంగా మారిపోతున్న ఈ యుగంలో మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలి.అందుకోసం తమ ప్రతిభను వెలికి తీయడానికి ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు ఎంతో అవసరం.స్వయం ఉపాధికి ప్రోత్సాహం ఇచ్చే ఈ రంగం ద్వారా మహిళలు స్వతంత్రంగా నిలబడే అవకాశముంది అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రముఖ బ్యూటీషియన్స్, శిక్షకులు ఆధునిక మేకప్ టెక్నిక్‌లు, హెయిర్ స్టైలింగ్ నిపుణతలు, పార్లర్ నిర్వహణకు సంబంధించిన అనేక కీలక విషయాలను పాల్గొన్న మహిళలకు వివరించారు.ఈ కార్యక్రమాన్ని మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. చివర్లో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు అందజేశారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో సంఖ్య 49 పై వెనక్కి తగ్గి తాత్కాలికంగా నిలిపి వేసినందుకు ధన్యవాదాలు

**- కొమురం భీం జిల్లా కొలం సంఘం జిల్లా అధ్యక్షులు**



**వాంకిడి జూలై 22 (తెలంగాణ పత్రిక):-**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము జి ఓ సంఖ్య 49 నిలుపుదల చేసినందుకు రాష్ట్ర గౌరవ శ్రీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు అని,మరియు దగ్గరుండి జీవో 49 ను నిలుపుదలకు సహకరించిన పంచాయతీరాజ్ శాఖ మంత్రి వర్యులు గౌరవ శ్రీమతి సీతక్క గారికి ఎప్పుడు ఆదివాసి సంఘాలు ఋణపడి ఉంటారని ఆయన పేర్కొన్నారు.గత నెల రోజులుగా 49 జీవో రద్దు కోసం జిల్లాలోని 15 మండలాల్లో సాగుతున్న ఈ పోరాటంలో ఆదివాసి సంఘాలకు మద్దతు పలికిన ప్రజా సంఘాలకు, తుడుం దెబ్బ నాయకులకు మరియు వివిధ రాజకీయ పార్టీ నాయకులకు ఈ సందర్భంగా వారికి ఆయన కృతజ్ఞత తెలిపారు. అలాగే జిల్లా లోని ఆదివాసి సంఘాలు కోరుకున్నది జీ వో 49 నిలుపుదల చేయడం కాదు అని, దీన్ని శాశ్వతంగా రద్దు చేయాలని, లేక పోతే ఈ పోరాటాన్ని ఇంకా ఉధృతంగా కొనసాగి స్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు.మరియు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు మారుమూల గ్రామాలలో కేటాయించిన రోడ్లకు అటవీ శాఖ అధికారులు అనుమతి ఇవ్వక పోవడంతో, ఆదివాసి గ్రామాల్లో రోడ్లు వంతెనలు లేక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. కావున రోడ్లకు, వంతెనలకు కూడా అటవీ శాఖ అధికారులు అనుమతి ఇచ్చేటట్లు చొరవ చూపాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో తుడుం దెబ్బ మండల గౌరవ అధ్యక్షులు ఉయిక రాము, మడావి భీంరావ్ ,ప్రధాన కార్యదర్శి పంద్రం సురేష్, సీడం పగ్గు, బండు ,గుండ రాజయ్య , దుర్వ లక్ష్మణ్, పాలకు రావు,మండల బిజెపి నాయకులు దుర్గం పెంటు, వివిధ గ్రామాల పటేల్ లు,నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దాశరథి కృష్ణమాచార్య శతజయంతి వేడుకలు

**- నివాళులర్పించిన బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు**
**- బిఆర్ఎస్ యువ నేత రాపోలు నవీన్ కుమార్**



**నేరేడుచర్ల: జూలై 22 ( తెలంగాణ పత్రిక)** నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ తెలంగాణ గొంతుకను తన సాహిత్య%శీ% ద్వారా వినిపించిన మహాకవి దాశరథి కృష్ణమాచార్య అని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యువ నేత రాపోలు నవీన్ కుమార్ ఘనంగా నివాళులర్పించారు మంగళవారం నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన కవి దాశరథి శతజయంతి కార్యక్రమాన్ని నిర్వహించిన సందర్భంగా హాజరైన వారు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ జిల్లా మహబూబాబాద్ మండలంలోని గూడూరు గ్రామంలో జన్మించిన దాశరథి తెలంగాణ నిజాం నవాబు పట్ల చిన్న వయసు నుంచి తిరగబడే తత్వంతో తన కలంతో ప్రజలను జాగృతి పరచారని అన్యాయాలు, అక్రమాల మీద ఆయన కురిపించిన కవిత సౌరభాలు మహోన్నతమైన అవినీతిపై అక్షర శస్త్రాలను సంధించి నూతన సమాజాన్ని కాంక్షించిన ఉద్యమ ధీరుడు అని తెలంగాణను తట్టి లేపే విధంగా తన సాహిత్యాన్ని పరుగులు తీయించి ఏనాడు వెన్నుచూపని తన సాహసోపేతమైన ప్రయాణంలో అనేక అవమానాలు అనేక చిత్రహింసలు భరించి కలంతో సమాజాన్ని జాగృతంచేసిన ఉద్యమ నేత అని, ఆయన రాసిన ఆ చల్లని సముద్ర గర్భం దాచిన బడ బానల మెంతో అనే గేయం నేటికీ అనేక వేదికల మీద వినిపిస్తుందని మా నిజాము రాజు తెలంగాణకు పట్టిన బూజు అని నిర్భయంగా ప్రకటించిన విప్లవధార దాశరథి కృష్ణమాచారి అని అన్నారు కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపల్ వెంకటరమణ అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఎస్.కె ఇంతియాజ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు కొమ్రరాజు వెంకట్, తక్కెళ్ళ నాగార్జున పంగా నరసింహారావు అమరవరపు సాగర్ కనిక జాషువా సంస్కృతి నవ్య అనూష దీప స్వాతి పాల్గొంటారు.

## చెరువు పునరుజ్జీవానికి కాలనీ అసోసియేషన్ స్వచ్ఛంద కృషి



**- పార్క్ అభివృద్ధికి ప్రజల సహకారంతో ముందడుగు**
**- కౌసల్య కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శివ ప్రసాద్**







**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్: కౌసల్య కాలనీ అసోసియేషన్ వాసులు**మానవతా విలువలకు ప్రతీకగా, సామూహిక బాధ్యతకు నిదర్శనంగా మరోసారి తమ సంఘటిత శక్తిని చాటుకుందని కౌసల్య కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శివ ప్రసాద్ అన్నారు. ప్రభుత్వ మద్దతు లేకుండానే, స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి మద్దెలకుంట చెరువును శుభ్రపరచడం, పూడికతీయడం, పక్కనే ఉన్న పార్క్‌లో వాకింగ్ ట్రాక్ మరమ్మతులు, పచ్చదనం వృద్ధి, ఆటస్థలాల ఏర్పాట్లను విజయవంతంగా చేపట్టారు. కౌసల్యా కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, కాలనీలోని దాతలు, స్థానిక నివాసముంటున్న వారి సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టడం గర్వకారణమన్నారు. కుంటున పడివున్న చెరువుకు జీవం పోసి నీటి నిల్వ సామర్థ్యం పెంచడంతో, వర్షాకాలంలో మంచినీటి నిల్వతో పాటు భూగర్భ జలాల సామర్థ్యం పెరగటానికి ఎంతగానో దోహదపడనుందన్నారు. పార్క్ సుందరీకరణలో భాగంగా, వాకింగ్ ట్రాక్ మరమ్మతులు, చెత్త తొలగింపు, చెట్లు, మొక్కల పెంపకం, పిల్లల ఆట విడుపుకోసం పార్క్ ను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. పార్క్ చిన్న, పెద్దలందరికీ ఆరోగ్యకరమైన విశ్రాంతి స్థలంగా మారిందని అన్నారు. గత 10 సంవత్సరాలుగా కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలోనే పార్కుల్లో పిల్లల ఆట వస్తువుల ఏర్పాటుతో పాటు వాటి నిర్వహణ, పారిశుధ్య పనులు, చెట్ల పెంపకం జరగడం మంచి పరిణామం అన్నారు. గత 3 సంవత్సరాలలో మూడుపార్కు స్థలాలను కబ్జాలకు గురికాకుండా కాలనీవాసుల సంఘటిత పోరాటాలతో కాపాడి ఆ మూడు పార్కులలో ఆట వస్తువులు ఏర్పాటు చేసి పార్కు స్థలాలకు కంచెలు వేసి పరిరక్షించుకోవడంతో పాటుగా గుడి నిర్మాణం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నేటి కాలంలో నగరమంతా కాంక్రీట్ మయంగా పచ్చదనం కొరవడుతున్న సమయంలో రాజకీయ నాయకుల బెదిరింపులను, కేసులను ఎదుర్కొంటూ, కాలనీ లో ఉన్న పార్క్ స్థలాలను కాపాడుకొంటూ కౌసల్య కాలనీ అసోసియేషన్ ముందుకు వెలుతూ నగరంలోని ఇతర కాలనీలకు ఆదర్శంగా నిలుస్తోందని కొనియాడారు. భవిష్యత్తులో కాలనీ వాసులంతా ఏకమై మరింత అభివృద్ధి చేసుకోవాలని కోరారు. కాలనీవాసులు కాలనీ అసోసియేషన్ పార్క్ లో కొంత భాగం పెండింగ్ లో ఉన్న కాంపౌండ్ వాల్, లైటింగ్ పార్క్ ఆధునీకరణ కోసం ప్రభుత్వాన్ని, నిజాంపేట్ మున్సిపల్ అధికారుల సహకారాన్ని కోరుతున్నామన్నారు.

## బాగా పని చేసే వారికి తప్పక రివార్డ్స్, గుర్తింపు



**- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**








**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 22 ( తెలంగాణ పత్రిక )** ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి సిబ్బంది బాధ్యతగా పని చేస్తూ ప్రజలలో ఒకరిగా ఉండాలి రామగుండం పోలీస్ కమిషనర్ సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పెద్దపల్లి జోన్ పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్ కు స్టేషన్ పోలీస్ అధికారులు పుష్పగుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి కేసుల వివరాలను తెలుసుకొని పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. స్టేషన్ లోని పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, నిర్వహిస్తున్న పని తీరు, వారికి ఏదైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధి బౌగోలిక పరిస్థితులు, ముఖ్య మైన ప్రదేశాలు, ఈ ప్రాంతం లోని మావోయిస్టుల, వారి కుటుంబ వివరాలు, పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే, వాటిని ఏవిదంగా నియంత్రణ చేయాలి అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ స్టేషన్ రికార్డ్స్, హిస్టరీ షీట్స్, మండల భౌగోళిక స్థితి, నేరాల నమోదు, కేసుల స్థితిగతులు, కోర్టు క్యాలెండర్, సాంకేతికత మొదలగు వాటిని పరిశీలించారు. అక్రమ రవాణా, అసాంఘి కార్యకలాపాలను నిరోదించాలని సిబ్బందిని ఆదేశించారు. పారదర్శకంగా పోలీసింగ్ ఉండాలి అని ప్రజలకు పోలీసు సేవలను వేగంగా అందించాలని సిబ్బందికి తెలిపినారు. గంజాయి రవాణా, వినియోగం నిరోదించేలా బాధ్యతగా పని చేయాలని అన్నారు. పెట్రోలింగ్ పెంచాలని, డయల్ 100 కాల్స్ పై సిబ్బంది వేగంగా స్పందించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా అవగాహన కల్పించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు పని చేయాలని అన్నారు. సైబర్ నేరాలు జరగకుండా ప్రజలు సైబర్ మోసాలకు గురి కాకుండా అవగాహన కల్పించాలని కోరారు. బాగా పని చేసే సిబ్బందికి రీవార్డ్స్, ప్రోత్సాహకాలు ఉంటాయి అని తెలిపినారు. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు స్పందించాలసిన బాధ్యత అందరిపై ఉంది అని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్, బిట్లు, పెట్రోలింగ్ పగడ్బందీగా నిర్వహిస్తూ నేరాల నియంత్రణకు కృషి చేయాలని సీపీ తెలిపారు.చివరగా పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులతో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు.ఈ తనిఖీల్లో పెద్దపల్లి ఇంచార్జ్ ఏసీపీ శ్రీనివాస్, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, పోత్కపల్లి ఎస్ఐ డి. రమేష్, కాల్వ శ్రీరాంపూర్ ఎస్ ఐ వెంకటేష్, సిసి హరీష్ ఉన్నారు

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం



# మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు

**కరీంనగర్ టౌన్,జూలై22(తెలంగాణ పత్రిక)**
కరీంనగర్ స్మార్ట్ సిటీ ప్రదాత మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ నిండు నూరేళ్ళు ఆయురోగ్యాలతో జీవించి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్ అన్నారు. వినోద్ కుమార్ జన్మదినం సందర్భంగా నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో నగరంలోని తెలంగాణ చౌక్ లో సంబరాలు నిర్వహించారు. బారి కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు.బాటసారులకు మిఠాయిల తో పాటు పూల పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చల్ల హరిశంకర్ మాట్లాడుతూ కరీంనగర్ పట్టణం స్మార్ట్ సిటీ జాబితాలో లేకున్నా కేంద్ర ప్రభుత్వంతో పోరాడి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఒప్పించి స్మార్ట్ సిటీ సాధించారని తద్వారా తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ నగరానికి ధీటుగా కరీంనగర్ ను మాజీ మంత్రి గంగుల కమలాకర్ తో కలసి నగరాన్ని అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. 2014వ సంవత్సరానికి ముందు కరీంనగర్కు గ్రామంగా ఉండేదని 2014




వ సంవత్సరంలో ఎంపీగా వినోద్ కుమార్ గెలవగానే స్మార్ట్ సిటీ సాధించి నగరాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారని అన్నారు. వారు ఎంపీగా ఓడిపోయినా కూడా.. నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ప్రజలతో మమేకమవుతూ కార్యకర్తలకు అండగా ఉంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమం లో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, కొత్తపెల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ రుద్రరాజు, బిఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు దిండిగాల మహేష్ ,కంసాల శ్రీనివాస్, గందె మాధవి - మహేష్, గుగ్గిళ్ళ జయశ్రీ- శ్రీనివాస్ నందెల్లి రమాదేవి ,కుర్ర తిరుపతి, మరియు బిఆర్ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి , బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి , బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు డివిజన్ ఇన్చార్జులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు బిఆర్ఎస్ మహిళా నాయకురాలు, కార్యకర్తలు,బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కార్యకర్త కుటుంబానికి బీఆర్ఎస్ నాయకులు ఆర్థిక సాయం



**తెల%శీ%గాణ ప్రతిక,చిట్యాల, జులై 22 :** జయశంకర్ భూపాలపల్లి చిట్యాల మండల కేంద్రంలోని వెంకట్రావుపల్లి(సి) గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కనకం తిరుపతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా బీఆర్ఎస్ పార్టీ చిట్యాల మండలాధ్యక్షుడు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో జమ చేసిన రూ.26 నగదుతో పాటు 50 కిలోల బియ్యాన్ని మృతిని కుటుంబ సభ్యులకు అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ పరంగా అండగా ఉంటామని భరోసాని ఇచ్చారు. అనంతరం అల్లం రవీందర్ మాట్లాడుతూ.. కనకం తిరుపతి ఒకే పార్టీలో దీర్ఘకాలికంగా పనిచేసిన నమ్మకమైన కార్యకర్త అని, తను బీఆర్ఎస్ పార్టీ సైనికుడిగా తీరని లోటు అని అన్నారు. అనంతరం నాయకులంతా కలిసి మృతుని చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్, పార్టీ మండల ప్రధానకార్యదర్శి ఏరుకొండ రాజేందర్ గౌడ్, పార్టీ టౌన్ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్ గౌడ్, పార్టీ యూత్ మండలాధ్యక్షుడు తౌటం నవీన్, సీనియర్ నాయకులు బైరంభద్రయ్య, పాంద్రాల వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి శస్త్ర చికిత్స అనంతరం ఉచిత కళ్లద్దాల పంపిణీ










**- ప్రైవేట్ హిస్పిటల్ కు దీటుగా పెద్దపల్లి ప్రభుత్వ దవాఖాన. ఉచితంగా పలు శస్త్ర చికిత్సలు.**
**- పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు గతంలో అభివృద్ధికి నోచుకొని పెద్దపల్లి ప్రధాన ఆసుపత్రి.**
**- ప్రజా ప్రభుత్వంలో 50 పడకల నుండి 100 పడకలకు ఆధునీకరణ.**
**- త్వరలో ప్రభుత్వ దవాఖానలో ఏం.ఆర్.ఐ సేవలు కూడా ప్రారంభిస్తాం.**
**-పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 22 ( తెలంగాణ పత్రిక )**
పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి శస్త్ర చికిత్స చేయించుకున్న వారికి మొదటిసారిగా ప్రభుత్వం తరుపున ఉచితంగా కళ్ళద్దాలను ఆసుపత్రి సూపరిండెంట్ సిబ్బందితో కలిసి స్థానిక పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు పంపిణి చేశారుఅనంతరం ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందిస్తునందుకు గాను సూపరిండెంట్ ని వైద్యులను ఎమ్మెల్యేఅభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రైవేటు ఆసుపత్రులకు ధీటుగా పనిచేస్తుందన్నారు. మన పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అధునాతనమైన వైద్య పరీక్షలు మరియు శస్త్ర చికిత్సలు అందిస్తూ పేద కుటుంబాలకు సహాయసహకారాలు అందిస్తున్నామని తెలిపారు. ప్రైవేటు ఆసుపత్రులకు తగ్గకుండా ప్రభుత్వ ఆసుపత్రి అన్ని విధాలుగా సేవలను అందిస్తూ పేదవారికి వైద్య ఖర్చులు లేకుండా చేస్తున్నామని గుర్తుచేశారు. మన ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో గణనీయమైన మార్పులు చేశామని అన్నారు. పెద్దపల్లి జిల్లా ప్రజలు మరియు నియోజవర్గ ప్రజలందరూ ప్రభుత్వ వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కంటి శస్త్ర చికిత్స గాని, డయాలసిస్, చర్మ వైద్యం, ముక్కు, నోరు, గొంతు చిన్న పిల్లల వైద్యం అలాగే నవజాతి శిశువుల కోసం మెరుగైన వైద్య సేవలు, మాత శిశు ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్యం మరియు గర్భిణీ స్త్రీలకు అధిక ఖర్చుతో కూడిన తిఫ్ఫా స్కానింగ్ ను సైతం ఉచితంగా చేయడం లాంటి మరెన్నో వైద్య సేవలు ప్రభుత్వం తరుపున ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీధర్, ఆర్.ఏం.ఓ, ఆసుపత్రి సిబ్బంది, వైద్యులు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్, మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జరిగే బంద్ ను జయప్రదం చేయండి

**- ఏఐవైఎఫ్ - ఏఐఎస్ఎఫ్ నేతల విజ్ఞప్తి**



**నేరేడు చర్ల : జులై 22 (తెలంగాణ పత్రిక)**ఈనెల 23వ తేదీన రాష్ట్రవ్యాప్త వామపక్ష విద్యార్థి సంఘాల బంద్ కార్యక్రమాన్ని నేరేడుచర్లలో ని అన్ని ప్రభుత్వ ప్రైవేటు కళాశాలల పాఠశాలల యాజమాన్యాలు సహకరించి విజయవంతం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ సభ్యుడు కొమ్మరాజు వెంకట్ విజ్ఞప్తి చేశారు మంగళవారం నాడు నేరేడుచర్ల మండల కేంద్రంలో జరిగిన ఏఐవైఎఫ్ ఏఐఎస్ఎఫ్ సంయుక్త సమావేశంలో వారు మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు 8 వేల కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలని గత పది సంవత్సరాలుగా సంక్షేమ హాస్టల్స్ కు కనీసం సున్నాలు కూడా కొట్ట లేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నదని,, గత ప్రభుత్వం చేసిన ఈ దుర్మార్గపు విధానానికి నేటి ప్రభుత్వమైనా చరమగీతం పాడాలని, అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టాలని గత ప్రభుత్వ హామీ ఇచ్చిపోయిందని కావున విద్యార్థులు విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారువారి వెంట పరికె భరత్ జయంత్ పరికే వివేక్ నక్క వెంకట్ ఎస్కే సైదా ఉన్నారు.

# వంద పడకల ఆసుపత్రిలో ఇద్దరు చిన్నారులను కాపాడిన పిల్లల వైద్యులు

**- వైద్యుల కు కృతజ్ఞతలు తెలిపిన, తల్లిదండ్రులు.**

**మణుగూరు జులై22, తెలంగాణ పత్రిక.** మణుగూరు ఏరియా ఆసుపత్రి నందు ఇద్దరు స్పెషలిస్ట్ వైద్యులచే చిన్నపిల్లలకు వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. మణుగూరు మండలం లోని రామానుజారం గ్రామానికి చెందిన నీహారిక(5) మణుగూరుకు చెందిన దీక్షిత్(6) . ఈ ఇద్దరు పిల్లలు గత రెండు సంవత్స రముల నుండి శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతున్నారు.వారం క్రితం ఇద్దరు చిన్నపిల్లలకు శ్వాస తీసుకోవటానికి కూడా ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడడం తో స్థానిక ఏరియా హాస్పి టల్ కి తీసుకువచ్చారు.వెంటనే చిన్న పిల్లల స్పెషలిస్ట్ వైద్యులు డాక్టర్ శ్రీదేవి,డాక్టర్ సుప్రియ లు వారిని అడ్మిట్ చేసుకొని,వారికి వైద్య పరీక్షలు నిర్వహించి, వారికి స్టేటస్ ఆస్తమాటికస్ అనే వ్యాధితో బాధపడుతున్నట్లు నిర్ధారించారు. అయితే వీరికి రక్తంలో ఆక్సిజన్ లెవెల్స్ 90% కంటే తక్కువగా ఉండటం, పల్మనరి



సీవియార్టీ 6 కంటే ఎక్కువ గా ఉండటం,మాట్లాడలేని పరిస్థితుల్లో ఇద్దరు పిల్లలు ఉండటం గమనించారు. వైద్యులు వెంటనే ఆ ఇద్దరు పిల్లలకు ఆక్సిజన్ సపోర్ట్, స్టీరాయిడ్స్,యాంటీబయోటిక్స్,నెబ్యూలైజేషన్ చికిత్స ద్వారా ఐదు రోజులు వారికి నిత్యం వైద్యం అందించి, వారిని సంపూర్ణ ఆరోగ్యంగా తీర్చిదిద్ది డిశ్చార్జ్ చేయటం జరిగింది. ఈ నేపథ్యం లో ఎవరైనా పిల్లలు ఆస్తమాతో బాధపడుతున్నట్లు గుర్తించిన తల్లిదండ్రులు వెంటనే వారిని ఏరియా ఆసుపత్రి మణుగూరు కి వచ్చి తగిన చికిత్స చేయించుకోవాల్సిందిగా ఈ ఇద్దరు వైద్యులు కోరు తు న్నారు.ఈ ఇద్దరు స్పెషలిస్టు వైద్యులు ఆసుపత్రిలో జన్మిస్తున్న నవజాత శిశువుల తో పాటు ప్రతి రోజు ఆసుపత్రికి వస్తున్న చిన్నపిల్లలకి 24 గంటలు అందుబాటులో ఉండి మంచి వైద్య సేవలు అందించటం శుభసూచకమని,ఆ చిన్నారుల తల్లిదండ్రులు వారి పిల్లలకి అందిన వైద్య సేవలను కొనియాడాతూ పిల్లల వైద్యులను కృతజ్ఞతలు తెలిపారు.

# డ్రోన్లను వినియోగించడం వల్ల సమయాన్ని, రసాయనాలను తగ్గించుకోవచ్చు

**- వ్యవసాయ అధికారి రాంప్రసాద్**



**టేక్మాల్ జులై 22: (తెలంగాణ పత్రిక):-** టేక్మాల్ మండలంలోని తంప్లూర్ గ్రామంలో రైతులు వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం మరియు నానో యూరియా పై మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్ అవగాహన కల్పించారు అందులో భాగంగారైతులు పురుగు మందులను పిచికారీ చేయడానికి డ్రోన్ల ను ఉపయోగించడం వల్ల రసాయనాలు పంటలపై ఏకరీతిగ ప్రయోగించబడతాయి ఇది పంట దిగుబడికి ఉపయోగపడుతుంది డ్రోన్లను ఉపయోగించడం ద్వారా రసాయనాల మొత్తాన్ని తగ్గించడంలో కూడా సహాయపడుతుంది, ఇది పర్యావరణానికి ప్రయోజనకరంగా ఉంటుంది. అదనంగా, డ్రోన్లు తక్కువ వ్యవధిలో ఎక్కువ వ్యవసాయ పంటలను పిచికారి చేయడంలో తోడ్పడుతుంది .తద్వారా మాన్యువల్ స్ప్రేయింగ్ కు అవసరమైన శ్రమ మరియు సమయాన్ని తగ్గిస్తుంది మరియు పంట నిర్వహణకు సంబంధించిన మరిన్ని పనుల కోసం రూపొందించబడ్డాయి. హెర్బి సైడ్లు, క్రిమిసంహారకాలు మరియు ఆకుల ఎరువులు వంటి వివిధ పదార్థాలను ఉపయోగించి ఖచ్చితమైన స్ప్రేయింగ్ మరియు సీడింగ్ కోసం ఈ డ్రోన్లు ఇప్పుడు ఉపయోగిస్తున్నారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# సంస్కృతి సాంప్రదాయాలు కట్టుబాట్లు తెలుసుకునే విధంగా మ్యూజియం రూపకల్పన




**- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బీ రాహుల్**

**భద్రాచలం జూలై 22(తెలంగాణ పత్రిక)**
నేటి తరం గిరిజన బాల బాలికలకు తాతల కాలంలో ఆచరించిన గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు తెలుసుకునే విధంగా మ్యూజియం రూపకల్పన చేసిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బీ రాహుల్ ను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారావు అన్నారు. ఐటిడిఏ ప్రాంగణంలో మంగళవారం ట్రైబల్ మ్యూజియంను



దుమ్ముగూడెం మండలంలోని కొత్తపల్లి గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న బాలుర గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల విద్యార్థులు 600 మంది, 24 మంది ఉపాధ్యాయులు సందర్శించి మ్యూజియంలో పొందుపరిచిన గిరిజనుల అన్ని కళాఖండాలను క్లుప్తంగా తిలకించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ అంతరించిపోతున్న గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు నేటితరం బాల బాలికలకు తెలిసే విధంగా కళాఖండాలు ఏర్పాటు చేయడంతో వాటి యొక్క చరిత్రను విద్యార్థులకు అర్థమయ్యే విధంగా తెలుగులో ముద్రించి ప్రదర్శించడం వలన విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగతమైందని, మ్యూజియంలో మాత్రం గిరిజనులకు సంబంధించిన స్పష్టమైన సమాచారం విద్యార్థులకు తెలిసే విధంగా మ్యూజియం నిర్వహకులు ప్రతి అంశం తెలియజేయడం చాలా బాగుందన్నారు. పాఠశాల లకు మ్యూజియం సందర్శనకు ప్రత్యేక ప్యాకేజీ ద్వారా అవకాశం కల్పించి విద్యార్థులకు ఆటవిడుపుగా ఇటువంటి సందేశాలు ఉన్న గిరిజన కళాఖండాలు చూపెట్టడం వలన వారిలో మేధాశక్తి పెరిగి, గిరిజన సంస్కృతి సాంప్రదాయాల గురించి పూర్తిస్థాయిలో తెలుసు కుంటారని, అలాగే పాత తరం గిరిజనులు వాడే పనిముట్లు, గిరిజన వంటకాలు చాలా అద్భుతంగా ఉన్నాయన్నారు. ఆదివాసి గిరిజనుల సంస్కృతి భాష మరియు గిరిజనుల వేషధారణ కనుమరుగు కాకుండా కోయ భాషను తాను నేర్చుకొని భాష యొక్క అంతర్యాన్ని గిరిజనులు మరిచిపోకుండా అందరూ ఆచరించే విధంగా ఆయన చేస్తున్న కృషికి మా పాఠశాల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రత్నం, నాగేశ్వరరావు, చెన్నారావు, శివ ప్రసాద్, రమేష్, నరేందర్ మ్యూజియం నిర్వహకులు మాధవి, చలపతిరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయాలి




**నేరేడుచర్ల: జూలై 22 (తెలంగాణ పత్రిక)** ఈనెల 23 వ తారీఖున జరగబోయే విద్యాసంస్థల బంద్ ను విజయవంతం చేయాలని హుజూర్నగర్ డివిజన్ పి డి ఎస్ యు నాయకులు మాతంగివిజయ్ మాట్లాడుతూ ప్రైవేట్ కాలేజీలో ఫీజుల దోపిడి ని అరికట్టాలంటూ ఈ ప్రభుత్వం ప్రవేటు కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల నియంత్రణ చట్టం తీసుకొస్తామని చెప్పి నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇందుకోసంరేపు జరగబోయే విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలంటూ కోరడం జరిగింది. ఇట్టికార్యక్రమంలో ఒగ్గు అన్వేష్, షేక్ దావీద్, ఎం గణేష్, జి రోహిత్ సాయి, ఎం సాయిరాం పాల్గొనడం జరిగింది.

# శాస్త్ర చికిత్సలకై సంప్రదించండి

**- మెరుగైన వైద్యం అందిస్తున్నాం**
**- డా. సునీల్,మెడికల్ సూపరింటెడెంట్, ఏరియా ఆసుపత్రి మణుగూరు.**



**మణుగూరు జులై22,తెలంగాణ పత్రిక.** మణుగూరు ఏరియా హాస్పిటల్ లో ఇద్దరు గైనకాల జిస్టులు,ఇద్దరు చిన్నపిల్లల వైద్య నిపుణులు, ఎనస్తీసియా డాక్టర్, రేడియాలజిస్ట్,జనరల్ మెడిసిన్ లాంటి స్పెషలిస్ట్ వైద్యులతో ఆసుపత్రికి వస్తున్న రోగులకు మంచి వైద్యం అందిస్తున్నామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్ ఒక ప్రకటనలో తెలిపారు.తల్లి పిల్లల ఆరోగ్యమే ముఖ్య ఉద్దేశంతో ప్రతిరోజు గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించి,వారికి కావలసినటువంటి మందులు అందించి, సుఖ కాన్పులు అయ్యే విధంగా హాస్పటల్లో ట్రైనింగ్ పొందిన నర్సింగ్ ఆఫీసర్స్ తో వారికి ప్రతినిత్యం సలహాలు ఇవ్వడం జరుగుతు న్న దని, కాన్పు కష్ట సమయంలో సిజేరియన్ ఆపరేషన్స్ చేయడం కూడా జరుగుతున్నదని తెలిపారు. ఏరియా ఆసుపత్రి లో ప్రతిరోజు 300 మూడు వందల నుండి అయిదు వందల వరకు రోగులు వైద్య సేవలు పొందుతున్నారని అన్నారు.

## వెల్దుర్తి మండలం లో రెండు వందల టన్నుల యూరియా అందుబాటులో ఉందని రైతులు ఆందోళన చెందుద్దని

**- వెల్దుర్తి మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ**



**వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై,22 (తెలంగాణ పత్రిక):** వర్షాకాలం కు సరిపడా యూరియా అందుబాటులో ఉందని రైతులు ఆందోళన చెందవద్దని వెల్దుర్తి మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ సూచించారు. మంగళవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎరువుల విక్రయ కేంద్రాన్ని ఆమె సందర్శించారు. యూరియా నిలువలు స్టాక్ రిజిస్టార్ ను తనిఖీ చేశారు. మండలంలో 2 వందల టన్నుల యూరియా అందుబాటులో ఉందని సూచించారు. ఎరువుల నిలువలు రైతులకు తెలియజేసే విధంగా స్టాక్ రిజిస్టర్ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రతి సెంటర్ లో రైతులకు యూరియా నిలువలు అర్థం అయ్యే విధంగా షాపు బయట బోర్డు ఏర్పాటు చేసేవిధంగా సూచనలు చేయటం జరిగిందిరైతులు ఎరువుల వివరాలు బోర్డు లో రాసి పెట్టిన ధరల వివరాలు చూసుకుని కొనుగోలు చేసుకునే అవకాశం ఉందని మండల వ్యవసాయ శాఖఅధికారి ఝాన్సీ సూచించారు

## దాశరధి శతజయంతి వేడుకలు.

**- ప్రజలను చైతన్యం చేసిన ఉద్యమ కవి దాశరథి**
**- నా తెలంగాణ కోటి రతనాల వీణ అని గర్జించిన కవి దాశరథి**
**- కోదాడ మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్**



**కోదాడ : జూలై 22**జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల కోదాడ యందు దాశరధి కృష్ణమాచార్య శతజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. 1925 న జన్మించిన దాశరధి కృష్ణమాచార్య 100 సంవత్సరాలు శతజయంతి సందర్భంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కోదాడ మండల విద్యాధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి సలీం షరీఫ్ పాల్గొని మాట్లాడినారు. ప్రజలను చైతన్యవంతం చేసిన ఉద్యమ కవి దాశరధి అని పేర్కొన్నారు. ప్రముఖ ఉర్దూకవుల సాహిత్యాన్ని అనువదించి విమర్శకుల ప్రశంసలను దాశరధి పొందినారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చివరి ఆస్థాన కవిగా, నా తెలంగాణ కోటి రతనాల వీణ అని గర్జించిన కవిగా,ఆవేశానికి అక్షరజ్ఞానాన్ని, అభ్యుదయ భావాలను జోడించి, ప్రాచీన పద్యశైలితోను, సరళమైన భాషలో భావంతో సినీ పాటల గేయ రచయితగా ప్రజల హృదయాలలో నిలిచిన మహాకవి దాశరథి. పాఠశాల తెలుగు భాష ఉపాధ్యాయులు వీర బ్రహ్మాచారి, ముక్కామల జానకి రామ్ ,చిన్నప్ప దాశరధి సాహిత్య కృషిని వివరించినారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో బాలికపై అత్యాచారం.



**రాజేంద్రనగర్ ప్రతినిధి జూలై 22,తెలంగాణ పత్రిక..** తాగిన మైకంలో ఓ యువకుడు పదేళ్ల బాలికపై అత్యాచారం చేసిన సంఘటన శంషాబాద్ ఆర్ జి ఐ ఏ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. శంషాబాద్ ఆర్ జి ఐ ఏ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుజరాత్ రాష్ట్రానికి చెందిన ఇర్ఫాన్ హుస్సేన్ కొన్ని సంవత్సరాల క్రితం బతుకుదెరువు నిమిత్తం శంషాబాద్ కు వలస వచ్చాడు. మంగళవారం రోజు తెల్లవారుజామున మద్యం మత్తులో శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరా హాస్పిటల్ ఎదురుగా ఉన్న ఫ్లైఓవర్ కింద పదేళ్ల బాలికపై అత్యాచారానికి ఒడిగట్టాడు. స్థానికులు, కుటుంబ సభ్యుల సమాచారంతో ఇన్స్పెక్టర్ బాలరాజు ,సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకొని నిందితుడిని అరెస్టు చేశారు. బాధితురాలు స్థానికంగా కుటుంబ సభ్యులతో కలిసి యాచిస్తూ జీవనం సాగిస్తూ ఉంటుందని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## నిజాం నిరంకుశత్వంపై గలమెత్తిన కవి దాశరధి

**- కృష్ణమాచార్య చిత్రపటానికి నివాళులర్పించిన -హెడ్ మాస్టర్ గుడిపాటి కోటయ్య**




**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూలై 21:** మిర్యాలగూడ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జప్తి వీరప్ప గూడెం నందు దాశరధి కృష్ణమాచార్య శత జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుడిపాటి కోటయ్య మాట్లాడుతూ ఆంధ్ర మహాసభ కార్యకర్తగా తెలంగాణ ప్రాంత ప్రజల దోపిడీకి, అణిచివేతకు, పీడనకు వ్యతిరేకంగా నిజాం నిరంకుశత్వంపై కలమెత్తిన కవి దాశరధి కృష్ణమాచార్య 19 సంవత్సరాల వయసులోనే నిజాం ప్రభుత్వం ఇందూరు జైలులో వేస్తే పండ్లు తోముకునే బొగ్గుతో జైలు గోడలపై నిజాం ప్రభువును ధిక్కరిస్తూ.. ముసలి నక్కకు రాచరికం దక్కునే... మా నిజాము రాజు తరతరాల బూజు అంటూ ధిక్కరించి తెలంగాణ ప్రాంత ప్రజలను చైతన్య పరిచిన కవి.నా గీతావళి ఎందాక ప్రయాణంబౌనో అందాక ఈ భూగోళంనకు అగ్గిపెట్టెదను అని నిజామును దిక్కరిస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ కలం ద్వారా గలం ద్వారా ధిక్కార స్వరాన్ని వినిపించిన కవి దాశరధి కృష్ణమాచార్య ఇంత ధిక్కార స్వరాన్ని వినిపిస్తూ కూడా సినీ కవిగా..ముసి ముసి నవ్వులు నవ్వుతూ చలాకి నవ్వులు రువ్వుతూ అఃటూ సినీ వినీల ఆకాశంలో వేగుచుక్కగా అద్భుత పాటలను రాసిన కవిగా కీర్తి పొందాడు. ఆంధ్రప్రదేశ్ చివరి ఆస్థాన కవిగా కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీతగా ఉన్న కృష్ణమాచార్యులను నేటి యువత ఆదర్శంగా తీసుకొని సమాజంలో జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దామోదర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, మాధవి, శ్రీనివాసరెడ్డి, జలరాం, చంద్రకళ, రవికుమార్, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# ఈటెల పెద్ద మోసగాడు

**-కేసీఆర్ ని విమర్శించే స్థాయి ఈటల ది కాదు..**
**రాజకీయ భిక్ష పెట్టింది కేసీఆర్ కాదా....**
**- అవినీతి తో అక్రమంగా సంపాదిస్తే తన్ని పార్టీ నుంచి వెల్లగొట్టారు**
**- హుజురాబాద్ గడ్డ కేసీఆర్ అడ్డ**
**- బిఆరెస్ కార్యకర్తల జోలికి వస్తే ఉరికించి కొడుతాం**
**బీజేపీ లోకి వెళ్లిన ప్రతి ఒక్కరు బిఆరెస్ లోకి వాపస్ రావాలి**
**- గుడ్లు అమ్ముకునే స్థాయి బంగారు గుడ్లు అమ్ముకునే స్థాయి కి ఎలా పోయావ్**
**బండి సంజయ్ ట్రాప్ లో పడింది నేను కాదు ఈటలనే**
**- హుజురాబాద్ ప్రజలు ఈటల ను ఎప్పుడో మరచిపోయారు**
**- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నిలబెట్టుకోవాలి**
**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**హుజురాబాద్ జూలై 22 (తెలంగాణ పత్రిక)**
ఈటల రాజేందర్ పెద్ద మోసగాడని టికెట్ ఇచ్చి అన్నం పెట్టిన కేసీఆర్ తో పాటు హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలను నమ్ముకున్న కార్యకర్తలతో పాటు ను కూడా మోసం చేశాడని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ధ్వజమెత్తాడు. మంగళవారం హుజురాబాద్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈటల రాజేందర్ ది కేసీఆర్ ను విమర్శించే స్థాయి కాదని, కెసిఆర్ పెట్టిన భిక్షతో పదవులు పొంది ఇప్పుడు కేసీఆర్ ని విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. ఈటలకు రాజకీయ బిక్ష పెట్టి 2 సార్లు మంత్రిగా చేసిన కేసీఆర్ విమర్శించడం అంటే తిన్నింటి వాసాలు లెక్కబెట్టడమే అవుతుందని అన్నారు. దేవుడు లాంటి కేసీఆర్ను విమర్శిస్తే పుట్టగతులు ఉండవని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లో ఉన్నప్పుడు లేని బీసీల మీద ప్రేమ ఇప్పుడు కొత్తగా ఎలా పుట్టిందని ఆయన ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీలో ఉండి పార్టీకే వెన్నుపోటు పొడిచి ముఖ్యమంత్రి కావాలనుకున్న నీ ఆశలను బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు తిప్పి కొట్టారని అన్నారు. పేద ప్రజల నెత్తుటి రక్తాన్ని పీల్చి వందల ఎకరాలు కబ్జా చేస్తే దానిని సహించని కెసిఆర్ పార్టీ నుంచి బయటకు వెళ్ళగొట్టింది నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు. కొడుకు బిడ్డ పేర్లు పక్కన రెడ్డి అని పెట్టుకున్న నీవు బీసీ ఎలా అయితావని ఆయన ప్రశ్నించారు. కమలాపూర్ లో ఉన్న ఈటెల బంధువులను ఏనాడైనా హైదరాబాద్కు తీసుకువెళ్లి కనీసం అన్నం పెట్టావా అంటూ ధ్వజమెత్తారు. ఈటల రాజేందర్ బిసి ముసుగులో ఉన్న దొర అని అన్నారు. గుడ్లు అమ్ముకునే స్థాయి నుంచి బంగారు గుడ్లు అమ్ముకునే స్థాయి నుంచి బంగారు గుడ్లు అమ్ముకొని వరకు ఎలా ఎదిగామని ఆయన అన్నారు. హుజురాబాద్ గడ్డ బిక్ష పెడితే షామీర్పేట్ గడ్డ నాది అని ఎలా అంటావాని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లో నాటి టిఆర్ఎస్ కార్యకర్తలను మభ్యపెట్టి తన వెంట తిప్పుకొని ఇప్పుడు షామీర్పేట్ కి వెళ్లి వాళ్లను నట్టేట ముంచారని అన్నారు. ఈటెల వెంట వెళ్లిన టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధైర్య పడవద్దని టీఆర్ఎస్ తలుపులు ఎప్పుడు తెరిచే ఉంటాయని, ఈటలను నమ్ముకొని మోసపోయిన వారంతా తిరిగివస్తే వారికి ఎప్పుడు ఆహ్వానం పలికేందుకు హుజురాబాద్ నియోజకవర్గం లో నేను సిద్ధంగా ఉంటానని అన్నారు. ఈటల రాజేందర్ బిఆర్ఎస్ కార్యకర్తల జోలికి వచ్చి ఇబ్బందులకు గురి చేస్తే చూస్తూ ఊరుకోనని హెచ్చరించారు. ఈటల రాజేందర్ పార్టీలో చేరక ముందే మా నాన్న సాయినాథ్ రెడ్డి, కెప్టెన్ లక్ష్మీ కాంతారావు హుజురాబాద్ నియోజకవర్గం లో అన్ని స్థానాలు గెలిపించాలని గుర్తు చేశారు. హుజురాబాద్ గడ్డ ఎప్పటికీ కెసిఆర్ అడ్డాగానే ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. రానున్న గ్రామపంచాయతీ మున్సిపల్ అన్ని ఎన్నికలలో హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రతి పోటీలో టిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించి తీరుతానని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ తో వెళితే నన్ను బిజెపిలో కలుస్తానంటూ మాట్లాడటం సిగ్గుచేటు అని అన్నారు. అలా అయితే ఇటీవల ఈటెల రాజేందర్ బట్టి విక్రమార్కతో ఒక ఫంక్షన్కు వెళ్లారని అక్కడ దిగిన ఫోటో తను అఫీషియల్ అకౌంట్లో పోస్ట్ చేశారని అలా అయితే ఈటల రాజేందర్ కూడా కాంగ్రెస్లో చేరుతున్నారా అని ఆయన ప్రశ్నించారు. బండి సంజయ్ ట్రాప్ లో కౌశిక్ రెడ్డి పడ్డారని ఈటెల మాట్లాడుతున్నారని బండి సంజయ్ ట్రాప్ లో పడింది నేను కాదని ఈటలనేనని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లోని కొన్ని గ్రామాలకు 25 వేల చొప్పున పంపించి తన ఇంటి ముందు ధర్నా చేయాలని విజ్ఞప్తి చేసినప్పటికీ పట్టుమని 200 మంది కూడా వెళ్లలేదని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం ఈటెల రాజేందర్ ను ఎప్పుడో మర్చిపోయిందని, ఇక హుజురాబాద్ లో ఈటెల రాజేందర్ కి ఎలాంటి మద్దతు దొరకదని విషయాన్ని మర్చిపోకూడదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన ఘాటుగా స్పందించారు. హుజురాబాద్ నియోజకవర్గం లో దళిత బంధు రెండో విడత వెంటనే అమలు చేయాలని, సుమారు 40000 మంది ఇంద్ర మహిళ కోసం దరఖాస్తులు పెట్టుకున్నారని వారందరికీ వెంటనే ఇందిరమ్మ ఇల్లు కూడా కేటాయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను హుజురాబాద్ లో పూర్తిస్థాయిలో అమలు చేసే వరకు వదిలిపెట్టేదే లేదని ఆయన అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బి ఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ రావు, ఎంపీపీలు రాణిసురేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, కన్నూరి సత్యనారాయణరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ గందే రాధిక శ్రీనివాస్, రాజేశ్వరరావు తక్కలపల్లి, సంగేమ్ ఐలయ్య, రంజిత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ మలేరియా పై ప్రత్యేక ఫోకస్ పెట్టండి

**- జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి**
**- రోగులకు మెరుగైన వైద్య సేవలు**
**- వైద్యులు సమయాపాలన పాటించాలి**





**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 22తెలంగాణ పత్రిక :** జిల్లాలో వర్షాలు అత్యధికంగా పడుతున్నందున జ్వరాలు అంటువ్యాధులు ప్రబలకుండా ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సదుపాయాలు అందాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి వైద్యులను ఆదేశించారు. మంగళవారం నాంపల్లి క్లస్టర్ఆఘాపురలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో అత్యధికంగా వర్షాలు పడుతుందన్న డెంగ్యూ ,మలేరియా అలాగే అంటు వ్యాధులు ప్రబలకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు.అదే విధంగా ఆరోగ్య మహిళా ప్రోగ్రాం కింద ప్రతి మంగళవారం మహిళలకు 8 రకాల పరీక్షలు అందుతున్నాయ అని వైద్యుల ద్వారా తెలుసుకున్నారు.నాంపల్లి క్లస్టర్ కింద 8 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,13 బస్తీ దావఖానాలలో మందుల కొరత లేకుండా చూడాలని అలాగే వచ్చిన రోగులకు మెరుగైన వైద్య సేవలు అందాలని అడిషనల్ డిఎంహెచ్ ఓ కు ఆమె ఆదేశించారు.వైద్యులు సమయపాలన పాటించాలని సూచిస్తూ ఆస్పత్రిలో ఓపి వివరాలు మెడికల్ స్టోర్, హాజరు పట్టిక, ఐ. ఆర్ ఎల్, డ్రస్సింగ్ గదులను ఆమె పరిశీలించారు. అదేవిదంగా ఆసుపత్రికి వచ్చే గర్భిణీలకు టీకాలతో పాటు పౌష్టికారం తీసుకునే విదంగా సూచించాలని, యోగా, వ్యాయామం చేసేలా అవగాహన కల్పించాలని తెలిపారు.ఆస్పత్రికి వచ్చిన రోగులతో వైద్య సదుపాయాలపై ఈ సందర్భంగా ఆమె అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి లోని గదులతో పాటు పరిసర ప్రాంతంలో ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్యాధికారి డాక్టర్ హేమలత,మెడికల్ ఆఫీసర్ ఉమేరా, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## న్యాయవాది యాతాకుల క్రాంతి కి శ్రద్ధాంజలి.





**- సీనియర్ సివిల్ జడ్జి కె సురేష్**

**కోదాడ:** జూలై 22 యువ న్యాయవాది యాతాకుల క్రాంతి మరణానికి సంతాపం మంగళవారం కోదాడ కోర్టులో జడ్జిలు కోర్టు రిఫరెన్స్ ప్రోగ్రాం నిర్వహించారు.ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి కె.సురేష్ మాట్లాడుతూ క్రాంతి మంచి భవిష్యత్తు ఉన్న యువ న్యాయవాదన్నారు.ఆమె అకాల మరణం ఆమె కుటుంబానికి తీరని లోటన్నారు.ఆమె చిన్నప్పటి నుండి లాయర్ కావాలనే ఆలోచనతో చదివి ఇంకాఎంతో స్థాయికి ఎదగాలని కోరుకున్నారని కానీ అర్ధంతరంగా అనారోగ్యంతో మరణించడం భాధాకరమన్నారు. అడ్వకేట్స్ తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు. ముందుగా ఒక నిముషం మౌనం పాటించి జడ్జిలు 30 నిముషాలు పెన్ డౌన్ చేసి ఘన నివాళులు అర్పించారు. తర్వాత బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు. ఈ సభకు అధ్యక్షత వహించిన బార్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ క్రాంతి తండ్రి కోర్టు ఉద్యోగం చేస్తూ కూతురు ఉన్నత చదువులు చదివించారని,ఆమెను కోర్టు ఆఫీసర్ గా చూడాలనుకున్నప్పటికి చిన్న వయసులోనే చనిపోవడం బాధాకరమన్నారు.ఆమె కుటుంబానికి బార్ అసోసియేషన్ అండగా ఉంటుందని చెప్పారు. ఆమె మరణానికి సంతాప సూచికగా అడ్వకేట్స్ వర్క్ సస్పెండ్ న్యాయవాదులు పని చేయకుండా వుంటారు. బార్ అసోసియేషన్ సభ్యులు అందరూ ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య, కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, సీనియర్ న్యాయవాదులు వై సుధాకర్ రెడ్డి, ఎస్ రాధాకృష్ణ మూర్తి,మేకల వెంకట్రావు, టి హనుమంతరావు, ఎస్.శరత్ బాబు, చింతకుంట్ల రామిరెడ్డి, గట్ల నర్సింహారావు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె భవ్య, ఒకటవ అదరపు జూనియర్స్ సివిల్ జడ్జి ఎండి ఉమర్, రెండవ అదనపు జడ్జి ఎస్ డి జాకీయా సుల్తానా, ఈదుల కృష్ణయ్య,వి రంగారావు, రంజాన్ పాషా,కొండల్ రెడ్డి, వెంకటేశ్వరరావు, సుధాకర్, వెంకటేశ్వర్లు, రమేష్ బాబు,కరీం,హుస్సేన్, నవీన్,చలం,మురళి, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సామాజిక వర్గంతో ప్రభుత్వం చెలగాటమా

**- బీసీలకు దక్కని సామాజిక న్యాయం**
**- బీసీల పట్ల కపట ప్రేమ చూపిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు**
**- పచ్చిమట్ల రవీందర్ గౌడ్, బీఎస్పీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్**



**హుస్నాబాద్, జులై 22 (తెలంగాణ పత్రిక)** బీసీ సామాజిక వర్గంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెలగాటమాడుతున్నాయని బిఎస్పి హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ అన్నారు మంగళవారం హుస్నాబాద్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు కల్పిస్తామని హామీ ఇచ్చి గెలుపొందడం జరిగిందని, అసెంబ్లీలో బిల్లు చేశాం, కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ 9వ షెడ్యూల్లో చేర్చి బీసీలకు రిజర్వేషన్లు పెంచే బాధ్యత వారిదే అని తెలపడం జరుగుతుందని. కాని బీసీల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కపట ప్రేమ చూపిస్తూ రాష్ట్ర మంత్రి వర్గంలో రాష్ట్రంలో 57% బీసీలు ఉంటే కేవలం ముగ్గురికే అవకాశం ఇవ్వడం, అదేవిధంగా వివిధ నామినేటెడ్ పోస్టులలో బీసీలకు చాలా తక్కువ స్థాయిలో ప్రధాన్యత ఇవ్వడం ప్రత్యక్షంగా చూడటం జరుగుతుందని అన్నారు. చివరికి రాష్ట్ర సమాచార హక్కు కమిషన్ లో 7 పోస్టులు ఉంటే కూడా బీసీలకు అవకాశం ఇవ్వకపోవడం చాలా దారుణమైన విషయమని, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ఓసీలకు సంబంధించి ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు తేవడంలో 3 రోజులలో బిల్లు తీసుకొని రావడం జరిగిందని. కానీ మోదీ ప్రభుత్వం బీసీల రిజర్వేషన్ బిల్లు తన టేబుల్ మీద పెట్టుకుని 11 ఏళ్లు గడిచిన తీరికలేని, పట్టించుకోని బీసీ సమాజం పట్ల విఫల ప్రధానిగా మారడం జరిగిందని,బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై బీజేపీ ఎంపీలు నోరు మెదపకపోవడం బీసీల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో ప్రజలు అర్థం చేసుకోవాలని బీఎస్పీ పార్టీ పక్షాన కోరడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇక బిఆర్ఎస్ పార్టీ వైఖరి గతంలో మాజీ సీఎం,వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఉన్న బీసీల 34 శాతం రిజర్వేషన్లను 22 శాతానికి తగ్గించి బీసీలను రాజకీయంగా ఎదగకుండా చేసిన చరిత్ర స్పష్టంగా కనబడుతుంది. బీసీలకు, బహుజనులకు న్యాయం జరగాలంటే వచ్చే ఎన్నికలలో బీఎస్పీ పార్టీని ఆదరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎలగందుల శంకర్, మొగిలిపాక శ్రీనివాస్, గొర్ల సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలను , భూమిని అడవిని నీటిని కార్పొరేట్లకు అప్పచెప్పే కుట్రే జీ.ఓ.నెంబర్ 49

**- టైగర్ కన్జర్వేషన్ రిజర్వు ఫారెస్ట్ ను రద్దు చేయాలి**
**- కరపత్రాల విడుదల**
**- భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ సిపిఎం**



**తెలంగాణ పత్రిక/ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి.** ఆదివాసిలను మరియు ఇతర పేదలను జల్ జంగిల్ జమీన్ కు దూరం చేసే జీ.ఓ నెంబర్ 49 ని 2025 మే 30న మోడీ సర్కార్ కు తలవంచి రేవంత్ సర్కార్ తీసుకు వచ్చింది, ఈ జీఓ అమలయితే కుమురం భీమ్ జిల్లాలోని 339 గ్రామాలకు మనుగడ లేకుండా పోతుంది, కావున వెంటనే ఈ జీఓ 49 కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపసంహరించుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం కుమురం భీమ్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తు మండలంలోని లింబుగూడ,భీమ్ గూడ గ్రామంలో కరపత్రాల విడుదల చేయడం జరిగింది, ఈ సందర్భంగా సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్ కొలం సంఘం జిల్లా అధ్యక్షులు ఆత్రం.జలపతి మాట్లాడుతూ జీఓ 49 తడోబా ,అందేరి రిజర్వు ఫారెస్ట్ ను కవ్వాల్ రిజర్వ్ ఫారెస్ట్ లో కలుపుతూ కుమురం భీమ్ జిల్లాలోని కాగజ్ నగర్, ఆసిఫాబాద్ పరిధిలోని 339 గ్రామాలను పేర్కొంటూ తీసుకువచ్చిన జి ఓ నెంబర్ 49కి కుమురం భీమ్ కన్జర్వేషన్ రిజర్వ్ ఫారెస్ట్ ను రద్దు చేయాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ప్రాంతం భారత రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఉన్నందున జిల్లాలో గ్రామ సభలు నిర్వహించకుండా , స్థానిక గిరిజనుల ప్రజాభిప్రాయం తీసుకోకుండా, పీసా చట్టం అమలు చేయకుండా జీఓ ను తీసుకురావడం రాజ్యాంగ వ్యతిరేకం, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా బిజెపి పాలించే రాష్ట్రాలలో అవలంబిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం సిగ్గుచేటు, పులుల సంరక్షణ అడవుల సంరక్షణ పేరుతో ఖాళీ చేయించి ప్రభుత్వ అడుగుని కార్పొరేట్ కంపెనీలకు అప్పచెప్పి ఆదివాసులను ఇతర పేదలను అడవులకి ఊరికి భూమికి దూరం చేయాలనే కుట్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పన్నుతున్నాయి, దానికి నిదర్శనమే జీఓ నెంబర్ 49 తీసుకురావడం, దీన్ని ఉపసంహరించుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం కుమురం భీమ్ జిల్లా కమిటీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తుంది, ఆదివాసులను నిరుపేద ప్రజలను కలుపుకొని రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఈ ప్రభుత్వానికి తెలియజేస్తున్నము. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు జాడి.తిరుపతి.ఆత్రం, దేవరావు సీడం, జైతు ఆత్రం. మారు ఆత్రం. లక్ష్మణ్,భీమ్ రావు తదితరులు పాల్గొన్నారు..

# శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు సతీమణి ప్రవీణ



**భద్రాచలం జులై 22(తెలంగాణ పత్రిక)** భద్రాచలం వెంకటేశ్వర కాలనీలో వేంచేసిన శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు సతీమణి ప్రవీణ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని మనసారా శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి వారిని కోరుకున్నారు. అనంతరం స్వామి వారి కళ్యాణంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మండల నాయకులు,కార్యకర్తలు,మాజీప్రజాప్రతినిధులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం



**హుస్నాబాద్, జులై 22 (తెలంగాణ పత్రిక)** హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తాత్కాలిక ప్రాతిపదికన కంప్యూటర్స్ మరియు గణితము సబ్జెక్టులలో అతిథి అధ్యాపకుల (గెస్ట్ ఫ్యాకల్టీ) నియామకం కోసం అర్హులైన ఆసక్తి కలిగిన పోస్ట్ గ్రాడ్యుయేట్ అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరడమైనదని ప్రిన్సిపాల్ విజయగిరి బిక్షపతి తెలిపారు. అభ్యర్థులు ఎస్సీ, ఎస్టీ అయితే కనీసం 50%, ఓసి మరియు బీసీలు అయితే కనీసం 55% మార్కులతో పీజీ పూర్తిచేసి వుండాలి, మరియు నెట్, సెట్, పీహెచ్డీ లలో ఏదైనా ఒకటి అదనపు అర్హత కలిగివుండాలని,ఒకవేళ పై అర్హతలు కలవారు దరఖాస్తు చేసికోకపోతే డిగ్రీ స్థాయిలో బోధనానుభవం కల అభ్యర్థులకు అవకాశం ఇవ్వబడుతుందని ఆయన తెలిపారుఅర్హత, ఆసక్తి గల అభ్యర్థులు తమ ఒరిజినల్ విద్యార్హత సర్టిఫికెట్లు మరియు వాటి ఒక జిరాక్స్ ప్రతులను జత చేస్తూ దరఖాస్తు ను ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుస్నాబాద్ లో జులై 24వ తేదీ సాయంత్రం 4 గంటల లోపు అందజేయాలని దరఖాస్తుల పరిశీలన అనంతరం, పిలిచినచో డెమో, ఇంటర్వ్యూ కు హాజరు కావాలని ప్రిన్స్ పాల్ తెలిపారు

# నిబంధనల ప్రకారమే గ్రామ పంచాయతీ నిధుల ఖర్చు , నిధుల దుర్వినియోగం ఎక్కడ జరగలేదు

**- వాంకిడి మాజీ సర్పంచ్ బండే తుకారాం**



**వాంకిడి జూలై 22 (తెలంగాణ పత్రిక):-** వాంకిడి గ్రామ పంచాయతీలో 30 నుంచి 40 లక్షలు నిధులు గోల్ మాల్ అని వార్త పత్రికలో మరియు కొన్ని వార్త టీవి చానల్స్ లో వస్తున్న వార్తలు పూర్తిగా ఆ వాస్తవమని అందులో నిజం లేదని, వాంకిడి మాజీ సర్పంచ్ బండే తుకారం గారు తెలిపారు. ఆయన సోమవారం సాయంత్రం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామపంచాయతీ లో వచ్చిన నిధులను ఇంజనీరింగ్ అధికారులతో ఎం.బి.రికార్డు ఆధారంగా బ్యాంక్ నుంచి డబ్బులు తీయడం జరిగింది.వాంకిడి మేజర్ గ్రామపంచాయతీ కావడంతో నిధులు సకాలంలో విడుదల కాక, ఇతరుల వద్ద నుండి డబ్బులను తీసుకొని పంచాయతీలో పారిశుధ్యం, నీటి సరఫరా ఇతర పనుల కోసం గ్రామపంచాయతీ లో పని చేసే సిబ్బంది బందువుల వద్ద నుండి నగదును అప్పుగా తీసుకొని, నిధులు మంజూరు అయిన వెంటనే సిబ్బంది ద్వారా తిరిగి ఇవ్వడం జరిగింది కాని పంచాయతీ సిబ్బంది బినామీ పేర్లపై ఒక్క పైసా కూడా దుర్వినియోగానికి పాలు పడలేదు.ముప్పై లక్షల వరకు నగదు పక్క దారి పట్టినట్లైతే , ప్రతి సంవత్సరం గ్రామ పంచాయతీలో నిధుల జమ మరియు ఖర్చుపై పంచాయితీ అధికారుల ద్వారా తనఖీ నిర్వహించబడుతు ందని,ఒకవేళ ముప్పై లక్షల వరకు నిధులు పక్క దారి పడితే తనఖీ చేసే అధికారులు ఎలా వదిలి పెడతారు.వాంకిడి గ్రామ పంచాయతీలో అభివృద్ధి పనులకు ఖర్చు చేసిన వస్తువులు ,ట్రాక్టర్ బాగు చేసినటువంటి బిల్లులను తాత్కాలిక కార్మికుల ద్వారా అప్పుగా తెచ్చి వారి ద్వారానే పనులకు సంబంధించిన నగదును ఇచ్చేందుకు తాత్కాలిక కార్మికుల ఖాతా లో జమ చేయడం జరిగింది అని ఆయన పేర్కొన్నారు.వచ్చే ఎన్నికలలో నన్ను ఎదిరించే దమ్ము, ధైర్యం లేక నాపై తప్పుడు వార్తలను సృష్టించి నిందలు వెస్తున్నాడని, చిల్లర నాయకుని చట్ట విరుద్ధ పనుల చిట్టా మొత్తం ఆధారాలతో బయట పెట్టే రోజు ఆసన్నం అయ్యిందని అనామక నాయకునిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.నేను నమ్ముకున్న నా గ్రామ పంచాయతీ ప్రజలే నాకు దేవుళ్ళుగా భావించి, వారి భవిష్యత్ అభివృద్దే ధ్యేయంగా ఎన్నికలకు వెళ్తాను అని, ఎన్నికలలో ప్రజలు ఎవరి వైపు నిలబడతారో గ్రామ ప్రజలే సమాధానం చెప్తారు అని అప్పటివరకు వేచి ఉండాలని ఆయన తెలిపారు. మండల మాజీ జెడ్.పి.టీ సి. అజయ్ కుమార్ గారు ,మాజీ ఉప సర్పంచ్ పవన్ సాయి గారు,రాకేష్ ,అశితోష్ కుమార్ ఉన్నారు.

# మహాలక్ష్మీ పథకం 200 కోట్ల మహిళల ఉచిత ప్రయాణ మైలురాయి వేడుకలు

**తెలంగాణ పత్రిక /ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి.** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మీ ఉచిత ప్రయాణ పథకం క్రింద టీ జి ఎస్ ఆర్ టి సి ద్వారా ఇప్పటివరకు 200 కోట్ల మహిళల ప్రయాణాల మైలురాయిని చేరుకోనుండటంతో, 2025 జూలై 23న రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక వేడుకలు నిర్వహించబడుతున్నాయని డిపో మేనేజర్ రాజశేఖర్ అన్నారుఈ సందర్భంగా ఆసిఫాబాద్ డిపోలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నారు.ప్రధాన అతిథిలుగా డిటిఓ రామచంద్ర సీఐ రవీందర్ ప్రిన్సిపాల్ శ్రీమతి శారద హాజరవుతున్నారు మహిళా ప్రయాణికుల అనుభవాలు అతిథుల ప్రసంగాలు పథకాన్ని ఆదరించి నిరంతరం ప్రయాణం చేస్తున్న 5 మంది మహిళా ప్రయాణికులకు సన్మానం మరియు బహుమతి విద్యార్థుల కోసం వ్యాసరచన, రంగవల్లి, చిత్రలేఖన పోటీలు బహుమతులు ఇవ్వబడతాయని అన్నారు.

# కోర్స్ లని ఇచ్చారు ఉపాధ్యాయులని మరిచారు

**- టీజీవీపీ ఆధ్వర్యంలో ధర్నా**



**బిక్నూర్ టౌన్, జూలై 22 ( తెలంగాణ దినపత్రిక)** తెలంగాణ విద్యార్థి పరిషత్ జిల్లా అధ్యక్షులు గంధం సంజయ్ మాట్లాడుతూ బిక్కనూర్ గ్రామంలో ఉన్నటువంటి జూనియర్ కళాశాలలో కొద్ది రోజుల క్రితం వచ్చినటువంటి బైపిసి కోర్స్ కి సంబంధించిన బయాలజీ బోటనీ మరియు ఎంపీసీకి సంబంధించిన కెమిస్ట్రీ సబ్జక్ట్స్ చెప్పేటటువంటి ఉపాధ్యాయులు కళాశాలలో లేరు అని దీనిపై నోడల్ ఆఫీసర్ సలాం సార్ గారికి ఎన్నిసార్లు వినతిపత్రం ఇచ్చిన పట్టించుకోనటువంటి దారుణ పరిస్థితి వెంటనే ఈ సమస్యపై ఆర్ ఐ ఓ స్పందించి అలాగే కామారెడ్డి జిల్లా జూనియర్ కళాశాల నోడల్ ఆఫీసర్ సలాం గారు ప్రత్యేక దృష్టి పెట్టి భిక్కనూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మూడు సబ్జెక్టుల ఉపాధ్యాయులని వెంటనే మంజూరు చేయాలని కోరారు అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న గాని ఇప్పటికీ విద్యా శాఖ మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటు అని విద్యాశాఖ అధికారులు విద్యార్థుల భవిష్యత్తులతో చెలగాటం ఆడకుండా వీలైనంత తొందరగా బిక్కనూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల కి మూడు పోస్టులు ఏవైతే ఖాళీగా ఉన్నాయో వాటిని వెంటనే మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మరియు అలాగే కామారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారులను కోరడం జరిగింది లేనియెడల డిఇఓ కార్యాలయాన్ని ముట్టడించే వరకు ఊరుకోమని తెలంగాణ విద్యార్థి పరిషత్ టీజీవిపి బిక్కనూరు శాఖ వారు డిమాండ్ చేసారు ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులు కామారెడ్డి రామాయంపేట కళాశాలలకు వలస వెళుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త కోర్సులు మంజూరు చేసి తీరా విద్యార్థులు జాయిన్ అయిన తర్వాత ఉపాధ్యాయులను కేటాయించకపోవడం చాలా దారుణమైన పరిస్థితి అని పేర్కొన్నారు. జిల్లా అధికారులు వెంటనే స్పందించి ఉపాధ్యాయులను కేటాయించకపోతే కళాశాలలో ప్రవేశం పొందిన మిగతా విద్యార్థులు కూడా వేరే కళాశాలలకు వలస వెళ్లే ప్రమాదం లేకపోలేదు. ఇట్టి విషయంలో తొందరగా నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. లేనియెడల టీజీవిపి బిక్కనూర్ శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా నియోజకవర్గ ఇన్చార్జ్ సమీర్ మండల ప్రెసిడెంట్ భరత్ కార్తీక్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది

# 'స్థానిక' ఎన్నికలపై బీజేపీ ఫోకస్



**ఎల్లారెడ్డి, జులై22(తెలంగాణ పత్రిక ):**రాష్ట్రంలో బీజేపీ బలంగా ఉందని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు పిలుపునిచ్చారు.మంగళవారం సదాశివనగర్ మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం సన్నాహక కార్యశాలను మండల పార్టీ అధ్యక్షుడు కుంట రాంరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ఎలాంటి వ్యూహాలను అమలు చేయాలో చర్చించడమే ప్రధాన ఎజెండాగా కార్యశాల నిర్వహించామన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ ఎంపీటీసీ, జడ్పీటీసీ సీట్లను కైవసం చేసుకునే విధంగా నాయకులు,కార్యకర్తలు పని చేయాలన్నారు.గ్రామ గ్రామాన కాంగ్రెస్,బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ద్వారా తెలంగాణ గ్రామాభివృద్ధి సాకారమైందని ప్రజలకు తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ లింగారావు,కోఆర్డినేటర్ గంగారెడ్డి,జిల్లా నాయకులు గంగాధర్ రావు,భాస్కర్ రెడ్డి,సాయిలు,మండల ప్రధాన కార్యదర్శులు అమృత భూంరావు,చక్రధర్ గౌడ్,మండల నాయకులు,శక్తి కేంద్రం ఇంచార్జిలు, బూత్ అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏడాదిన్నరలో కొండంత చేశాం- గోరంత కూడా చెప్పుకోలేకపోతున్నాం





**- సాధించిన ప్రగతికి విస్తృత ప్రచారం కల్పించాలి**
**- అప్పుడు, ఇప్పుడు ఆ పార్టీది గ్లోబల్ ప్రచారమే**
**- జిల్లా పౌరసంబంధాల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ..**
**- రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ,**

**మహబూబాబాద్ జూలై 22 (తెలంగాణ పత్రిక)** ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఐ.డి.ఓ.సి లోని పౌరసంబంధాల శాఖ కార్యాలయం నుండి జిల్లా పౌర సంబంధా ల అధికారి పి.రాజేంద్రప్రసాద్, సిబ్బంది కె.రాముతో కలిసి పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఏడాదిన్నర కాలంలో ఎన్నోసంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తూ ముందుకు సాగుతున్నప్పటికీ చేసిన మంచి పనులను సవివరంగా ప్రజల్లోకి తీసుకెళ్లలేకపోతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభిప్రాయపడ్డారు. నేడు ప్రతిపక్షంలో ఉన్న పార్టీ పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో చెయ్యనివాటిని చేసినట్లుగా గ్లోబల్ ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టిందని, ప్రతిపక్షంలో కూడా అదే ఒరవడిని కొనసాగిస్తూ ప్రజల కళ్లకు గంతలు కడుతోందని విమర్శించారు. తమ ప్రభుత్వం చేసినదాన్ని కూడా పూర్తిగా చెప్పుకోలేకపోతున్నామని అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఐపిఆర్ స్పెషల్ కమీషనర్ సిహెచ్. ప్రియాంక, ముఖ్యమంత్రి ప్రజాసంబంధాల అధికారి జి. మల్సూర్‌తో కలిసి మంగళవారం జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారులతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ఇందిరమ్మ ప్రభుత్వం ఏడాదిన్నరలో ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు ఎంతోచేసినప్పటికీ ఆశించిన రీతిలో ప్రజలకు వివరించలేకపోతున్నామని అన్నారు. ఇచ్చిన హామీలనే గాక ఇతర అంశాలలో ప్రజోపయోగపనులు చేపట్టామని , 60 వేల ఉద్యోగాలు భర్తీ చేసి దేశంలోనే ఇంత భారీ నియామకాలు చేపట్టిన రాష్ట్రంగా తెలంగాణను అగ్రపథంలో నిలిపామన్నారు. ఇవేగాక మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, పేదలకు సన్నబియ్యం, మహిళలకు రూ. 500లకే గ్యాస్ సిలిండర్, రైతుభరోసా పెంపు, రుణమాఫీ, ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, డైట్ ఛార్జీలు 40 శాతం పెంపు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల పంపిణీ ఇలా రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి ఎంతో చేశామన్నారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలలో చేయలేనిది ఏడాదిన్నరలో చేసి చూపించామన్నారు. పది సంవత్సరాలలో పేదలకు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ఆలోచన కూడా చేయలేదు. ఉన్న రేషన్ కార్డులలో పేర్లు కూడా నమోదు చేయలేదు. గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డుల్లో పేరునమోదు కోసం ఎదురు చూస్తున్న 15 లక్షల మంది పేదల పేర్లను రేషన్ కార్డులలో నమోదు చేశాం. కొత్తగా 7 లక్షల రేషన్ కార్డులిచ్చాం. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చాం. ఆర్థికంగా ఎంతో ఇబ్బంది ఉన్నాకూడా పేదల సంక్షేమం విషయంలో ఈ ప్రభుత్వం రాజీ పడడం లేదన్నారు. ఈ ప్రభుత్వం తీసుకున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత జిల్లాస్థాయిలో పౌరసం బంధాల శాఖ అధికారులదేనని ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో జాయింట్ డైరెక్టర్ జగన్, డిప్యూటీ డైరెక్టర్ మధు పాల్గొన్నారు.

# ఇన్‌స్టామార్ట్ రైడర్స్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు



**కరీంనగర్ టౌన్, జూలై22(తెలంగాణ పత్రిక )** కరీంనగర్ జిల్లా కి చెందిన తెలంగాణ పత్రిక ఆర్సీ రాపాక శంకర్ జన్మదిన వేడుకలను ఇన్‌స్టామార్ట్ రైడర్స్ ఘనంగా నిర్వహించారు.శంకర్ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షల తెలియజేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ గత రెండు నెలల వ్యవది లొనే ముగ్గురు రైడర్స్ ఆక్సిడెంట్ వలన అనారోగ్యబారిన పడ్డారు. వాళ్లకు చేయూత గా నిల్చిన ప్రతి రైడర్స్ కృతజ్ఞతలు తెలిపారు. వీరిలో ముందుండి రైడర్స్ కి ఆర్థిక చేయూత కార్యక్రమం చేపట్టిన అనబోయిన మల్లేశం,గాదం రాజ్ కుమార్,కాసు కృష్ణ యాదవ్,ముచ్చే ప్రేమ్ కుమార్,లకు శాలువాలతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమం లో అందరు రైడర్స్ పాల్గొన్నారు.

# గాలిపోచమ్మ తల్లి దయతో

## ప్రజలంతా సంతోషంగా ఉండాలి



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం డివిజన్, రావి నారాయణ రెడ్డి నగర్, గాలిపోచమ్మ ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ గాలిపోచమ్మ గుడిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకుల పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు స్వీకరించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ఆషాడ మాస బోనాల పండుగకు నియోజకవర్గంలో అన్ని చోట్ల భారీ ఏర్పాట్లు జరిగాయని కొనియాడారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రజలు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. తెలంగాణ ఆషాడ మాస బోనాల పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, నియోజకవర్గం ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సిఎచ్ బుచ్చిరెడ్డి,నర్సింహా, డాన్ శ్రీను, గణపతి రాయుడు, రాజు, రావు రమేష్, శ్రీకాంత్, జి.వి రమేష్, శివ, సి. శంకర్, ఎస్. ఎల్లయ్య, లక్ష్మయ్య,పద్మా, అంజమ్మ, యం.లక్ష్మి తో పాటు గాలిపోచమ్మ బస్తీవాసులు,తదితరులు పాల్గొన్నారు.

# తూముల శ్రీనివాస్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన

**- కురిమెళ్ళ శంకర్ బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షులు**



**భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 22 జూలై ( తెలంగాణ పత్రిక)** ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో రాష్ట్ర నాయిబామ్మ సేవా సంఘం ఉపాధ్యక్షులు మరియు భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు తూముల శ్రీనివాస్ జన్మదినోత్స వాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులందరి సమక్షంలో బహుజన్ సమాజ్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు కురుమళ్ళ శంకర్ అభినందిస్తూ, తుముల శ్రీనివాస్ నాయి బ్రాహ్మణ సమాజాన్ని చైతన్యం చేయటంలో కీలక పాత్ర పోషించారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకే నాయి బ్రాహ్మణ కమ్యూనిటీ ముద్దుబిడ్డగా పేరుగాంచారని బ్రాహ్మణ పక్షపాతి గా పాలక ప్రభుత్వాలపై అలుపెరుగని పోరాటాలు చేశారని పేర్కొన్నారు ఈ జన్మ దిన పండగను సీనియర్ కాంగ్రెస్ నాయకులు అన్నపురెడ్డిపల్లి బ్రమరాంబ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ మల్లెల నరసింహారావు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కేటీపీఎస్ బీసీ ఎంప్లాయిస్ యూనియన్ ప్రెసిడెంట్ కొమురవెల్లి రవీందర్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాసరావు తూముల సదానందం ఉబ్బనపల్లి కాశయ్య కురుమళ్ళ దుర్గయ్య,వెంకటయ్య జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు కడియాల సత్యనారాయణ ఇల్లందు చెర్ల పాల్వంచ మండలాల నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**సదాశివపేట,జూలై 22, (తెలంగాణ పత్రిక )** సదాశివపేట మండలంలోని వెల్టూరు గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆదేశాల మేరకు వెల్టూరు గ్రామంలో లబ్ధిదారులు పెంటయ్య 43,500, ఈశ్వరయ్య 26,000 రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందించడం జరిగిందన్నారు. చింత ప్రభాకర్ పేదల పెన్నిధి అని, చింత ప్రభాకర్ చేతులమీదుగా సీఎం ఆర్ అఫ్ చెక్కులు కోట్ల రూపాయల లో పంపిణీ చేయడం జరిగింది అన్నారు.సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు చింత ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ యాదమ్మ కృష్ణ, సత్యనారాయణ, పాండు, సురేష్ ,చోటు, దేవయ్య, సుందర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొయ్యూరు పరిసర గ్రామాల్లో ఉన్న గృహములో దోమల మందు పిచికారి చేయించిన మెడికల్ ఆఫీసర్ డాకర్ హారిక



**చర్ల జులై 22(తెలంగాణ పత్రిక)**మండల పరిధిలో ఉన్న కొయ్యూరు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హారిక ఆధ్వర్యంలో మలేరియా ప్రభావిత ప్రాంతమైన క్రాంతి పురం, గొల్లగూడెం, రేగుంట, కొత్తూరు, కేశవపురం గ్రామాలలో ప్రతి ఇంట్లో దోమల మందు పిచికారి చేయించారు. ఈ సందర్భంలో ఆమె మాట్లాడుతూ వర్షాకాలం మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని, ప్రజలు సాధ్యమైనంతవరకు దోమలు పుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ఫ్రైడే – డ్రై డే పాటించాలని. ఇంటి పరిసరాలలో నీటి నిలువలు లేకుండా చూసుకోవాలన్నారు. నిద్రించేటప్పుడు దోమలు కుట్టకుండా ప్రతి ఒక్కరు దోమతెరలు వాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ ధర్మారావు, హెల్త్ సూపర్వైజర్రాంప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ ధర్మారావు, మరి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజ్ఞాన్ హై స్కూల్ లో బోనాల పండగ





**కామారెడ్డి జిల్లా బిక్నూర్ టౌన్, జూలై 22 ( తెలంగాణ దినపత్రిక)** బిక్కనూర్ పట్టణ కేంద్రం లో గల విజ్ఞాన్ ఉన్నత పాఠశాల లో ఆషాడ మాససందర్భంగా తెలంగాణ ప్రజలు నిర్వహించుకునే బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్వయంగా విద్యార్థులే తెలంగాణ యొక్క సంస్కృతి, సాంప్రదాయాలను అనుసరిస్తూ పండుగలో పాల్గొన్నారు విద్యార్థులు తెలంగాణ సాంప్రదాయమైన పోతరాజు వేషధారణ మరియు అమ్మవార్ల యొక్క వేశాధారణ ధరించి నృత్యాల చేస్తూ బోనాల పండుగను ఘనంగా జరుపుకోవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ విజయ్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు క్లాస్ రూమ్ బోధనే కాకుండా తెలంగాణ సాంప్రదాయాలు అదేవిధంగా భారత దేశ సంప్రదాయాలు నేర్పించడంలో విజ్ఞాన్ హై స్కూల్ అనేక రకాలుగా కృషి చేస్తుందన్నారు కేవలం చదువు ఒక్కటే కాకుండా ప్రతి విద్యార్థికి కూడా మన సంస్కృతి సంప్రదాయాల పట్ల అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని విద్యాబుద్ధుల తోపాటు వినయం విధేయత ప్రతి విద్యార్థికి కూడా కల్పించాలని అనేది తమ ఉద్దేశం అని ఇలాంటి కార్యక్రమాలు చేయడానికి మా పాఠశాల ఎప్పుడు ముందుంటుంది అని అలాగే విద్యార్థుల తల్లిదండ్రుల నుండి కూడా మాకు సంపూర్ణ మద్దతు లభిస్తుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయబృందంమరియువిద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# అచ్యుతానందన్ మృతి కార్మిక, కష్టజీవులకు తీరని లోటు

**- నిబద్ధత క్రమశిక్షణ కలిగిన మహోన్నత నేత**
**- ఆయన ఆశయ సాధనలో ముందుకు సాగుతాం**
**- సీపీఎం జిల్లా కార్యదర్శి జి జయరాజు**



**సదాశివపేట, జూలై 22, ( తెలంగాణ పత్రిక )** కేరళ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, పీడిత ప్రజల పోరాట యోధుడు అచ్యుతానందన్ మృతి కార్మిక కష్టజీవులకు తీరని లోటని, నిబద్ధత క్రమశిక్షణ కలిగిన మహోన్నత వ్యక్తి అయిన అని సీపీఎం జిల్లా కార్యదర్శి జి జయరాజ్ అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన నిన్న సాయంత్రం మృతి చెందాడని తెలిపారు. స్థానిక సదాశివపేట సిపిఎం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగిందిఈ సందర్భంగా సిపిఎం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి జి జయరాజ్ మాట్లాడుతూ అచ్యుతానందన్ కేరళ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా గొప్ప సేవలందించారన్నారు. క్రమశిక్షణ కల్గిన ఆదర్శవంతమైన కమ్యూనిస్ట్ నేత అన్నారు. ఆయన ఆశయ సాధనలో మనమంతా ముందుకు సాగాలని ఆకాక్షించారు. ఆయన నిబద్ధత, క్రమశిక్షణ కల్గిన జీవితాన్ని మనమంతా ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మతోన్మాద శక్తులను ఓడించి వామపక్ష ప్రజాస్వామ్య, లౌకిక శక్తులను ముందుకు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సదాశివపేట ఏరియా కార్యదర్శి ప్రవీణ్ కుమార్ సిపిఎం నాయకులు భూషణం రమేష్ గౌడ్ ఆంజనేయులు ఏ సబ్, శివకుమార్ ఖయ్యూం హరికృష్ణ ,మల్లేశం రాములు, దుర్గయ్య, గోపాల్ అఖిల్ దితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుతోనే ప్రభుత్వ పథకాలు పొందేందుకు అర్హత

**- రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, శిక్షణ , గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**





**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూలై 22 (తెలంగాణ పత్రిక):** రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం మాత్రమే కాకుండా ప్రభుత్వానికి సంబంధించిన అన్ని రకాల పథకాలను పొందేందుకు అర్హత పొందుతారని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, శిక్షణ, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లో సిద్దిపేట శాసనసభ నియోజకవర్గ పరిధిలోని సిద్దిపేట అర్బన్ మండలం మరియు గజ్వేల్ శాసనసభ నియోజకవర్గ పరిధిలోని కొండపాక మండలానికి చెందిన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డు మంజూరు ప్రొసీడింగ్ లను సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావుతో కలిసి రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, శిక్షణ,గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల నూతన రేషన్ కార్డులను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం కాకుండా ప్రభుత్వానికి సంబంధించిన అన్ని రకాల పథకాలను పొందేందుకు అర్హత పొందుతారు. ప్రభుత్వ హామీ మేరకు రేషన్ కార్డు ఉన్నవారికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని ఎవరు ఊహించలేదని, ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న కానీ పేద ప్రజల కడుపు నింపేందుకు ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేపట్టిందన్నారు. రూ.9 వేల కోట్ల సన్నబియ్యం పంపిణికి రాష్ట్ర వ్యాప్తంగా ఖర్చు చేసిందన్నారు. గతంలో దొడ్డు బియ్యం పంపిణీ చేసినప్పుడు చాలామంది లబ్ధిదారులు వండుకొని తినకుండా ఆ బియ్యం అమ్మేవారు... కానీ ఇప్పుడు ప్రజలు ప్రభుత్వం సరఫరా చేసే సన్నబియ్యాన్ని సంతోషంగా తింటున్నారన్నారు. నాణ్యమైన సన్న బియ్యం సరఫరా అయ్యేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను ప్రజా పాలన ద్వారా నెరవేరుస్తున్నామన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిధిని 5 లక్షల నుంచి 10 లక్షల రూపాయల వరకు పెంపు, రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీ, రైతు భరోసా, సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ తదితర కార్యక్రమాలను చేస్తున్నామని తెలిపారు. మరింత నాణ్యమైన విద్యను నిరుపేద విద్యార్థులకు అందించాలనే ఉద్దేశంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్స్ నిర్మాణం చేపట్టామని...1970 సంవత్సరాల్లో ఇందిరమ్మ బీద ప్రజలకు అసైన్ భూములను పంపిణీ చేసిందని... అదే విధంగా ఇండ్లను నిర్మించి ఇచ్చారని చెప్పారు. వారి స్ఫూర్తితో 12 సంవత్సరాల క్రితం కూడా ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇచ్చామని... ప్రస్తుతం రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంనకు 3500 ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నామని తెలిపారు. వాటిని మరింత పెంచడానికి ముఖ్యమంత్రిని కోరడం జరిగిందని... లబ్ధిదారులు త్వరగా ఇండ్లు నిర్మించుకోవాలని, 400 నుండి 600 చదరపు అడుగుల్లో మాత్రమే నిర్మించుకుంటే ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని చెప్పారు. ఇండ్లు కట్టుకోవడానికి ఆర్థికంగా ఇబ్బంది ఉన్న లబ్ధిదారులకు స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ముందస్తు రుణాలను అందిస్తున్నామని చెప్పారు. బేస్మెంట్ వరకు ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు లక్ష రూపాయలు అందించడం జరిగిందన్నారు. సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ రేషన్ కార్డుల పంపిన నిరంతర ప్రక్రియ అని, ప్రజల అవసరాలను బట్టి పంపిణి జరుగుతుందని తెలిపారు. కొత్తగా కార్డులను పొందిన వారికీ ఈ నెల నుంచే సన్నబియ్యం పంపిణీ చేయాలని, రేషన్ కార్డుల ద్వారా పంపిణీ చేస్తున్న బియ్యంలో నూకలు ఎక్కువగా ఉండి అన్నం ముద్దగా అవుతుందని ఆరోపణలు వస్తున్నాయని చెప్పారు. నాణ్యమైన బియ్యం సరఫరా చేసేలా ప్రభుత్వం పర్యవేక్షించాలని..జిల్లా అభివృద్ధికి మంత్రి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె హైమావతి, ఎంఎల్సీ యాదవ రెడ్డి, దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా అదనపు కలెక్టర్లు గరీమ అగ్రవాల్, అబ్దుల్ హమీద్, జిల్లా పౌరసరఫరాల అధికారి తనూజ, సిద్దిపేట అర్బన్, కొండపాక తహాశీల్దారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఇలాకలలో ఇల్లు కూలిపోయిన పట్టించుకోని అధికారులు

**- తక్షణమే నష్టపరిహారం ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని భారతీయ జనతా పార్టీ అక్కన్నపేట్ మండల అధ్యక్షుడు రామంచ మహేందర్ రెడ్డి అధికారులకు డిమాండ్ చేశార**



**అక్కంపేట మండల్..22.. తెలంగాణ పత్రిక.** సోమవారం కురిసిన వర్షానికి సిద్దిపేట జిల్లా అక్కన్నపేట్ మండల్ రామవరం గ్రామానికి చెందిన వల్లపు సారయ్య గారి ఇల్లు కూలిపోవడం జరిగింది అయినా పట్టించుకోని అధికారులు ఇప్పటివరకు పట్టించుకుని పరిస్థితి అయ్యా ఎంపీడీవో గారు మీకు ఎన్నోసార్లు విన్నపించుకున్నాం ఈ ప్రాంతంలో చాలామందికి ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నారు కానీ మీరు అధికార పార్టీ నాయకులు ఎవరికైతే ఇల్లు ఉన్నదో పార్టీ కార్యకర్తలకు ఇల్లును మంజూరు చేయడం జరిగింది అధికారులకు ఏమి తెలియనట్టు వ్యవహరిస్తున్నారు ఇల్లు కూలిపోయి నష్టం జరిగినప్పటికీ ఇప్పటివరకు వాళ్ల గూడును విన్న పరిస్థితి లేదు తక్షణమే సారయ్యకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి వారి కుటుంబానికి ఆదుకోవాలని మహేందర్ రెడ్డి కోరారు ఇలాంటి కూలిపోయే ఇల్లులు చాలా మంది నిరుపేదలు ఉన్నరు వాళ్ళను పరిశీలించి వాళ్లకు కూడా ఇల్లు వచ్చే విధంగా చూడాలని ఇల్లు లేని వాళ్లు కిరాయికి ఉన్నవాళ్లు గుడిసెలో ఉన్నవాళ్లు రేకుల ఇండ్లు ఉన్నవాళ్లు ఒక్కొక్క గ్రామంలో ఒక్కొక్క విధంగా చాలామంది ఇబ్బందులు పడుతున్నారు గారు ఇంకోసారి ఇలాంటివి రిపీట్ అయితే భారతీయ జనతా పార్టీ తరఫున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాం

# ఉద్యమ కెరటం వీ ఎస్ అచ్యుతానందన్

# చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళ్ళు

**- సీపీపి (ఎం) మండల కమిటీ**

**చర్ల జులై 22(తెలంగాణ పత్రిక)**
ఎన్నో ఉద్యమ పోరాటాలు చేసిన తన 102 సంవత్సరాల జీవిత కాలంలో ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేసిన కేరళ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి, సీపీఐ ఎం పొలిట్ బ్యూరో సభ్యులు మృతి పట్ల చర్ల సీపీఐ ఎం మండల కమిటీ తీవ్ర దిగ్భ్రాంతిని తెలిపారు. ఈ సందర్భంగా దివికేగిసిన ఉద్యమ కెరటానికి రెడ్ సెల్యూట్ చెసారు. సీపీఐ(ఎం) అగ్ర నేతల్లో ఒకరైన కామ్రేడ్ వీ ఎస్ అచ్యుతానందన్ మృతికి సీపీఐ (ఎం)చర్ల మండల కమిటీ తీవ్ర విచారాన్ని వ్యక్తం చేసింది. ఈ సమావేశంలో మండల కార్యదర్శి రామారావు మాట్లాడుతూ వీ ఎస్ గాఅందరికీ చిరపరిచితులైన అచ్యుతానందన్ సుదీర్ఘకాలంగా అస్వస్థతతో బాధపడుతూ సోమవారం మధ్యాహ్నం 3.20 గంటలకు కన్నుమూశారని, ఆయన పొలిటా బ్యూరో మాజీ సభ్యులు కూడా సమర్థవంతమైన నిర్వాహకుడిగా పేరొందిన అచ్యుతానందన్ కేరళలో అనేక పోరాటాలకు నాయకత్వం వహించారని అన్నారు.ట్రావెన్కూర్ దివాన్కు వ్యతిరేకంగా పున్నప్రా - వాయలార్ తిరుగుబాటు సమయంలో వీఎస్ అజ్ఞాతంలోకి వెళ్ళాల్సి వచ్చిందని, అరెస్టయిన తర్వాత కస్టడీలో ఆయన తీవ్ర వేధింపులను ఎదుర్కొనాల్సిచ్చిందని 1956లో ఐక్య కమ్యూనిస్టు పార్టీ రాష్ట్రకమిటీకి వీఎస్ ఎన్నికయ్యారని, 1958లో నేషనల్ కౌన్సిల్ ఎన్నికయ్యారని కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్)ను ఏర్పాటు చేయడానికి నేషనల్కౌన్సిల్ ను వీడి బయటకు వచ్చిన 32మంది సభ్యుల్లోఅచ్యుతానందన్ చివరి వారని, 1980 నుండి 1991 వరకు సీపీఐ(ఎం) కేరళ రాష్ట్ర కార్యదర్శిగా ఆయన పనిచేశారని వర్మ విశ్లేషించారు. అనంతరం వెలిక్కకతు శంకరన్ అచ్యుతానందన్ చిత్రపటానికి పూలమాలవేసి మండల కమిటీ సభ్యులు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కన్వీనర్ పొడుపు కంటి సమ్మక్క, సి ఐ టి యు మండల నాయకులు పామారు బాలాజీ, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఊడుగుల సారోని, డివైఎఫ్ఐ నాయకులు సామల సాంబ, పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# అమ్మవారి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలి

**- సంగారెడ్డి లో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల వేడుకలు**

**సంగారెడ్డి జూలై 22 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం.** సంగారెడ్డి పట్టణంలోని గౌడ సంఘ ఆధ్వర్యంలో ఘనంగా బోనాల వేడుకలు మంగళవారం నిర్వహించారు మహిళలు తలపై బోనాలను ధరించి ఎఫ్ ఆర్ ఎస్ లోని శ్రీ రేణుక ఎల్లమ్మకు బోనాలు సమర్పించారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో పోతురాజులతో, శివసత్తుల మధ్య, ఊరేగింపుతో ఘనంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో మరియు డిజిఐఐసి చైర్పర్సన్ నిర్మలారెడ్డి, మరియు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్మల రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సాంప్రదాయాలతో ప్రజలంతా ఐక్యంతో జరుపుకునే వేడుకలు బోనాలు అని అన్నారు. ప్రజలంతా ఎల్లమ్మ తల్లి దయతో సుఖసంతోషాలు ఆయు రారోగ్యాలతో జీవించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు అందరూ పాల్గొని ఘనంగా బోనాల వేడుకలను నిర్వహించారు .



# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి





**- బీజేపీతోనే గ్రామ స్వరాజ్యం సాకారం**
**- ముస్తాబాద్ మండల బిజెపి అధ్యక్షుడు సౌల క్రాంతి కుమార్**
**- ముఖ్య అతిధిగా హాజరైన రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేపీ అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి**

**ముస్తాబాద్ ప్రతినిధి జూలై 22(తెలంగాణ పత్రిక)** ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఏఎంఆర్ ఫంక్షన్ హాల్ లో భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల అధ్యక్షుడు సౌల్ల క్రాంతి కుమార్ అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల మండల కార్యశాల సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామం స్వయం పాలనతో స్వయం సమృద్ధి సాధిస్తేనే అసలైన స్వరాజ్యం సాకారమవుతుందని జాతిపిత మహాత్మా గాంధీ నమ్మారని,పల్లెసీమలే దేశానికి పట్టుగొమ్మలు అని అభివర్ణించారు.రాష్ట్రంలోని గ్రామాల్లో గాంధీ ఆశయాలకు పూర్తి భిన్నమైన పరిస్థితి ఉందని స్వయం పాలనకు తూట్లు పొడిచారని స్వయం సమృద్ధి స్ఫూర్తిని దూరం పెట్టారని మహాత్మా గాంధీ ఆశయాలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నీరుగారుస్తోందని అన్నారు.గ్రామాభివృద్ధి విషయంలో బీఆర్ఎస్ వైఖరి కాంగ్రెస్ కు భిన్నంగా ఏమీ లేదని,తెలంగాణ ఏర్పడ్డాక అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసేందుకే ప్రయత్నించిందని గ్రామసభలు నిర్వహించకుండా రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఎమ్మెల్యే సిఫార్సుల ద్వారా సంక్షేమ పథకాల లబ్దిదారులను ఎంపిక చేసిందని అన్నారు.ఫలితంగా రేషన్ కార్డు నుంచి ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద పొందే ఇల్లు వరకు అర్హతలున్న ఎంతోమంది నష్టపోయారని 14వ,15వ ఆర్థిక సంఘం నిధులను సక్రమంగా ఉపయోగించలేదన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గ్రామాభివృద్దే దేశాభివృద్ధి అని నమ్మి గ్రామాలు స్వయం సమృద్ధి సాధించేందుకు అనేక చర్యలు చేపట్టారన్నారు.కేంద్రంలో బీజేపీ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 14వ ఆర్థిక సంఘం నిధులు నేరుగా గ్రామాలకే ఇచ్చే ఏర్పాటు చేశారని,15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు గ్రామ పంచాయతీతో పాటు మండల, జిల్లా పంచాయతీలకు కూడా నిధులు కేటాయించి వాటిని బలోపేతం చేశార న్నారు.గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులను పెంచడమే కాకుండా ఈ నిధుల ద్వారా గ్రామాల్లో సంపద సృష్టికి ప్రత్యేక మార్గదర్శకాలు ఇచ్చారన్నారు.గ్రామాలలో మరుగుదొడ్లు,స్మశాన వాటికలు,రైతు వేదికలు,హరితహారం కింద మొక్కలు నాటడం వంటి అనేక కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే అమలవుతున్నాయన్నారు.మంచినీటి సరఫరా కోసం జల్ జీవన్ మిషన్ కింద గ్రామాలకు కేంద్ర ప్రభుత్వమే నిధులు కేటాయించిందని ప్రధానమంత్రి సడక్ యోజన కింద ప్రతి గ్రామంలో పక్కా రోడ్ల నిర్మాణం కోసం నిధులు కేటాయించిందన్నారు. రైతులను ఆర్థికంగా ఆదుకునేందుకు కిసాన్ సమ్మాన్ నిధి పేరుతో ప్రతి సంవత్సరం భూవిస్తీర్ణంతో సంబంధం లేకుండా ప్రతి రైతు కుటుంబానికి రూ.6000 ఇస్తున్నారని, వ్యవసాయ ఉత్పత్తుల ఎంఎస్పీని రెండింతలు పెంచిందని వడ్లు,పత్తి వంటి పంటలను పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందని,గ్రామాభివృద్ధి విషయంలో మహాత్మా గాంధీ ఆశయాలు నెరవేరాలన్నా మోదీ సంకల్పం సాకారం కావాలన్నా అంకితభావం ఉన్న నాయకుడు ఉండాలన్నారు.చిత్తశుద్ధితో పనిచేయగలగే లక్షణాలు ఉన్న వారినే ఎంపిక చేసి బిజెపి బలపరుస్తోందన్నారు.బిజెపి బలపర్చిన అభ్యర్థులను గెలిపించి,మీ గ్రామం అభివృద్ధికి తోడ్పాటు అందించాలని,తెలంగాణ అభివృద్ధికి మోదీ ప్రభుత్వం సహకారం రూ.12 లక్షల కోట్లు,ఉజ్వల యోజన కింద 12 లక్షల మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు కేటాయించారన్నారు.ఆవాస్ యోజన కింద 2.50 లక్షలపేదలకు ఇండ్లు కేటాయించారని, ప్రతి నెలా ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున 2 కోట్ల పేదలకు ఉచిత బియ్యం,ఉపాధి హామీ పథకం కింద 56 లక్షల మందికి దినసరి వేతనం,కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా 80 లక్షల నిరుద్యోగులకు ఉద్యోగాలు,31 లక్షల రైతులకు ఏటా రూ.6000 చొప్పున కిసాన్ సమ్మాన్ నిధి,ఆయుష్మాన్ భారత్ కింద ఏడాదికి ఒక కుటుంబానికి రూ.5 లక్షల వరకు ఉచిత వైద్యం 83 లక్షల మందికి ప్రయోజనం,75 లక్షల ముద్రా రుణాలు, మొత్తం రూ.70వేల కోట్ల రుణం,పీఎం స్వనిధి కింద 4 లక్షల వీధి వ్యాపారులకు రుణాలు, మొత్తం రూ.1200 కోట్ల రుణం,రూ.6300 కోట్లతో రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ పునరుద్ధరణ, ఎన్టిపిసి పవర్ ప్లాంటుతో తీరిన విద్యుత్ కొరత, ఎం ఎస్ పి కి ధాన్యం, పత్తి సేకరణకు రూ.3 లక్షల కోట్లు,నిజామాబాద్లో పసుపు బోర్డు ప్రారంభం,చేనేత కార్మికుల కోసం రూ.1500 కోట్లతో కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్,స్వచ్ఛ భారత్ కింద 31 లక్షల మరుగుదొడ్ల నిర్మాణం, బీబీనగర్ లో ప్రతిష్టాత్మక ఎయిమ్స్ ఆసుపత్రి,సమ్మక్క సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ప్రారంభం వంటి పథకాలు అందించారన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరేస్తాం అని స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి అని అన్నారు.గ్రామస్థాయి వార్డ్ మెంబర్ నుంచి జిల్లా పరిషత్ చైర్మన్ వరకు బీజేపీ అభ్యర్థులే గెలవాలనీ,కార్యకర్తల బలం ఉన్న పార్టీ బీజేపీ అని వారి కష్టం ఎప్పుడూ మర్చిపోదన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మట్ట వెంకటేశ్వర్ రెడ్డి,జిల్లా కార్యదర్శి మీస సంజీవ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ అంజా గౌడ్,ముస్తాబాద్ మండల శాఖ బిజెపి సీనియర్ నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, వివిధ మోర్చాల నాయకులు, శక్తికేంద్రంఇన్చార్జులు,బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు జరిగే వామపక్ష విద్యార్థి సంఘాల బంద్ ను జయప్రదం చెయ్యండి

**- పీ డీ ఎస్ యూ చర్ల మండల కార్యదర్శి నానా పరువు మహేష్**




**చర్ల జులై 22(తెలంగాణ పత్రిక)** విద్యారంగంలో ఉన్న సమస్యలను పరిష్కారం చెయ్యాలని కోరుతూ జులై 23న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంద్ కు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పీ డీ ఎస్ యూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం చర్ల మండల కార్యదర్శి నానా పరువు మహేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి18 నెలలు అవుతుందని, ఇంతవరకు విద్యాశాఖ మంత్రిని నియమించక పోవడం అనేది ఇది చాలా దుర్మార్గమని అన్నారు. నూతన విద్యావిధానం 2020ని రద్దు చేసే విధంగా అసెంబ్లీ తీర్మానం చెయ్యాలని, ప్రయివేట్ కోర్పొరేట్ విద్యాసంస్థలల్లో పీజ్ నియంత్రణ చట్టం తీసుకోని రావాలని, కాలిగా ఉన్న టీచర్ ఎంఈవో, డీఈవో లెక్చేరల్, ప్రిన్సిపాల్ పోస్టులను భర్తీ చెయ్యాలని, అద్దెభవనాల్లో నడుస్తున్న గురుకులాల హాస్టల్స్ భవనాలకు స్వంత భవనాలు నిర్మించాలని, గురుకులాల సమయాన్ని శాస్త్రియ్యంగా మార్చాలని, పెండింగ్ స్కాలర్షిప్ పీజ్ రియాంబర్స్ మెంట్స్ విడుదల చెయ్యాలి, భజ్జెక్ట్ చిన్న ప్రైవేట్ విద్యాసంస్థలకు ప్రభుత్వం ప్రొత్సాహం, ఆర్థిక సహాయం అందించాలని వామపక్ష విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయని తెలిపారు.

# ప్రాణాలు పోతేనే స్పందిస్తారా

**- రోడ్డు మధ్యలో గుంతతో అవస్థలు పడుతున్న ప్రయాణికులు**
**- పట్టించుకోని సంబంధిత అధికారులు**






**నిర్మల్ జిల్లా లోకేశ్వరం జులై 22 (తెలంగాణ పత్రిక):** లోకేశ్వరం మండల కేంద్రం నుండి పంచగుడి వెళ్లే మార్గంలో మొహాల గ్రామ సమీపంలో రోడ్డు మధ్యలో గుంత ప్రమాదకరంగా మారింది. ఇటీవల పిప్రి ఎత్తిపోతల పథకం నిర్మాణంలో భాగంగా ఎగువ ప్రాంతానికి నీటి సరఫరా కోసం సంబంధిత కాంట్రాక్టర్ పైప్ లైన్ నిమిత్తం రోడ్డును తవ్వించి పైపులు వేసి అనంతరం ఆ ప్రాంతంలో మొరంతో పూడ్చడం జరిగింది. కానీ ఇటీవల కురిసిన వర్షాలకు మొరం కొట్టుకుపోయి రోడ్డు మధ్యలో పెద్ద గుంతలుగా ఏర్పడి వాహనదారులకు సంకటంగా మారాయి. ఈ మార్గం గుండానే మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల ప్రజలు పంచగుడి సమీపంలోని గోదావరి వంతెన మీదుగా నందిపేట్ తో పాటు నిజామాబాద్ జిల్లా కేంద్రానికి వివిధ అవసరాల నిమిత్తం ప్రతిరోజు వందల సంఖ్యలో వాహనాలు ప్రయాణాలు సాగిస్తుంటాయి. రాత్రుల్లలో ఈ గుంతలు కనిపించక ప్రయాణికులు ప్రమాదాల బారినపడి ఆసుపత్రుల పాలైన ఘటనలు కూడా ఉన్నాయి. ప్రయాణికుల ప్రాణాలు పోతే గానీ స్పందించరా? అంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# కథలాపూర్ లో రైతుల మహాధర్నా- నీరు విడుదల చేయాలని డిమాండ్







**కథలాపూర్ తెలంగాణ పత్రిక జులై 22** జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలో సాగునీటి కోసం రైతులు రోడ్డెక్కారు తమ పంటలకు ప్రధాన ఆధారమైన వరద కాలువ పూర్తిగా ఎండిపోవడంతో రైతులు నిరసనకు దిగారు కాలేశ్వరం ప్రాజెక్ట్ రివర్స్ పంపింగ్ ద్వారా వరద కాలువలోకి నీటిని వదలాలని ఈ సందర్భంగా రైతులు డిమాండ్ చేశారు ఇప్పటికే వరి పంటకు సిద్ధం చేసిన నారు ముదురుతుందని అన్నారు మరోవైపు ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో వర్షాధారిత పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు దిక్కుతోచని పరిస్థితులను నేపథ్యంలో పంటలను కాపాడుకునేందుకు రోడ్డుపై నిరసన దిగాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు వాపోయారు మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన రైతులు రోడ్డుపై బైఠాయించడంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ స్తంభించింది రైతులు చేపట్టిన నిరసన కార్యక్రమానికి బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు సంఘీభావం ప్రకటించగా స్థానిక లీడర్ లు రైతులతో కలిసి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు సంఘటన స్థలానికి చేరుకున్నా పోలీసులు రైతులకు నచ్చజెప్పి ప్రయత్నం చేశారు

# సీనియర్ రిపోర్టర్ పిడమర్తి గాంధీకి గవర్నమెంట్ డాక్టర్లచే ఘన సన్మానం.



**కోదాడ జూలై 22.** కోదాడ పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్ లో కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ యూనియన్ కు నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సీనియర్ రిపోర్టర్ పిడమర్తి గాంధీకి డాక్టర్లచే ఘన సన్మానం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా మీద అభిమానంతో నా మీద గౌరవంతో నా మిత్రులు డాక్టర్లు నన్ను సన్మానించడం చాలా సంతోషంగా ఉన్నదని.. రాబోవు రోజులలో ప్రతి ఒక్కరి సహాయ సహకారాలు తీసుకుంటూ మీడియా మిత్రులకు నా శ్రేయోభిలాషులకు ఆదర్శంగా నిలుస్తానని అలాగే ముందుకు వెళ్తానని అన్నారు .

## ఘనంగా మాజీ ఎంపీ జన్మదిన వేడుకలు



**గంగాధర జులై 22 (తెలంగాణ పత్రిక) :** గంగాధర మండలం గట్టు బుత్కూర్ గ్రామంలో మాజీ పార్లమెంట్ సభ్యులు వినోద్ కుమార్ జన్మదిన వేడుకలను తాజా మాజీ సర్పంచ్, కంకణాల విజేందర్ రెడ్డి, గ్రామ శాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్ పట్టణం స్మార్ట్ సిటీ గా ఏర్పాటు చేసిన ఘనత వినోద్ కుమార్ ది అని అన్నారు. వారు ఎంపీగాఓడిపోయినప్పటికీ కూడా నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ప్రజలతో మమేకమవుతూ కార్యకర్తలకు అండగా ఉంటున్నారని తెలిపారు.ఇలాంటి గొప్ప వ్యక్తి నిండు నూరేళ్ళు ఆయురోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదిన కానుకగా విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

**- బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి**




**వీణవంక ప్రతినిధి, జులై 23( తెలంగాణ పత్రిక).** మోదీ కానుకగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు అందిస్తున్న సైకిళ్ల పంపిణీ కార్యక్రమం మంగళవారం రోజున హుజురాబాద్ నియోజకవర్గం లో వీణవంక మండల పరిధిలో చల్లూరు ప్రభుత్వ పాఠశాలలో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, ఆయా మండల విద్యాధికారి శోభారాణి , బిజెపి మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ తో కలిసి విద్యార్థిని విద్యార్థులకు సైకిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. కరీంనగర్ పార్లమెంటు పరిధిలోనీప్రభుత్వ పాఠశాలలో పదవతరగతి చదువుతున్న దాదాపు 20వేల విద్యార్థిని విద్యార్థులందరికీ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సైకిళ్లను అందించడం గొప్ప విషయమన్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాల లో 10వ తరగతి చదువుకునే విద్యార్థిని విద్యార్థుల ప్రయాణ, రవాణా కష్టాలు అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థినీ విద్యార్థుల ప్రయాణ రవాణా కష్టాల గురించి రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్రెడ్డి, జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు గొట్టుముక్కల సంపత్ రావు, మాజీ మండలాధ్యక్షుడు రాజిరెడ్డి,గొడుగు వినోద్,లింగారెడ్డి ముత్యాల రవీందర్, భాస్కర్, మడికొండ వెంకటేష్,ఉడుత కుమార్ నాగరాజు,శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, రాజిరెడ్డి,నాని, శ్రీనివాస్, యాదగిరి కార్యకర్తలు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కస్తూర్బా బాలికల విద్యాలయంలో అడ్మిషన్ల కొరకు దరఖాస్తుల ఆహ్వానం.



**రాయికల్ జూలై 22(తెలంగాణ పత్రిక):**జగిత్యాల జిల్లా రాయికల్ మండల పరిధిలోని ఉప్పుమడుగు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్మీడియట్లో చేరడానికి స్పాట్ అడ్మిషన్లు చేసుకోవాల్సిందిగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ ప్రత్యేక అధికారి ఎన్ శోభారాణి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సిఇసి గ్రూప్ నందు 10 సీట్లు ఏం పీ హెచ్ డబ్ల్యు ఫిమేల్ గ్రూపు నందు 15 సీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. ఈనెల 23 బుధ వారం ఈ విద్యాలయంలో ఇంటర్మీడియట్లో చేరడానికి స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నాయని తెలి ఓపారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ అవకా సద్వినియోగం చేసుకొని తమ కళాశా ంటర్మీడియట్లోచేరాలనిఆమె సూచించారు.

## శ్రీవేద హైస్కూల్ లో ఘనంగా బోనాల పండుగ.






**కోటగిరి తెలంగాణ పత్రిక జూలై 22** కోటగిరి మండల కేంద్రంలోని శ్రీవేద హైస్కూల్లో మంగళవారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు విద్యార్థులు ఉపాధ్యాయులు సాంప్రదాయబద్ధంగా దుస్తులు ధరించి పాఠశాలలో బోనాలను ఏర్పాటు చేశారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనం సమర్పించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులు పాఠశాల నుంచి గ్రామంలోని పోచమ్మ ఆలయం ఎల్లమ్మ ఆలయం కు వెళ్లి బోనాలను సమర్పించారు. అమ్మవారికి చీరసారలతో ఒడిబియ్యం సమర్పించుకొని బోనాలను నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురియాలని పంటలు బాగా పండాలని అందరికీ ఆయురారోగ్యాలు సుఖశాంతులు కలగాలని అమ్మవారికి పూజలు నిర్వహించారు. విద్యార్థుల బోనాల ఊరేగింపు అందరిని అలగించింది ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తెల్ల అక్షర రవికుమార్ ఉపాధ్యాయునులు చంద్రకళ సంగీత నందిని సురేఖ సుప్రియ గంగాసాగరి సావిత్రి ప్రవళిక శ్రీలత నిషిత అశ్విని సునీత మౌనిక వినోద సౌజన్య తదితరులు పాల్గొన్నారు..

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

**- మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు నాయక్ ఆధ్వర్యంలో**





**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జులై 22. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-** మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ సహకారంతో, గూడూరు గ్రామ పంచాయతీ పరిధిలోని కలకత్తా తండా మాజీ వార్డు మెంబర్ వాంకుడోత్ శ్రీను కు 100,000/- లక్ష రూపాయలు, జీవన్ జీ హరీష్ లకు 60.000 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ లను అందజేసిన, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్. ఆయనతో పాటుగా గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి, మండల కార్యదర్శి సూర గంగయ్య, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ ఓర్సు రాజేందర్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## డార్విన్ స్కూల్లో వైభవంగా బోనాల పండుగ

**- ప్రత్యేక పూజలు నిర్వహించి సంతోషంగా పాల్గొన్న విద్యార్థులు.**






**చిగురుమామిడి,జులై22 (తెలంగాణ పత్రిక):**తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు అద్దంపట్టేలా ఆషాడమాసంలో బోనాలు ఉత్సవాలను చిగురుమామిడి మండల కేంద్రంలోని డార్విన్ స్కూల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ బోనాల సంబరాలను పాఠశాలలోని బాలబాలి కలంతా,పసుపు,కుంకుమ,వేపాకులతో అలంకరించిన బోనాన్ని తలపై మోస్తూ,డప్పు చప్పుళ్ల పోతురాజుల నృత్యాల నడుమ అమ్మవారికి ఘనంగా బోనం సమర్పించారు. ఈకార్యక్రమంలో యాజమాన్యం కొంపెల్లి సమ్మిరెడ్డి,దమయంతి ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు బుర్ర సతీష్ గౌడ్,బి.రమేష్,స్వప్న,భాగ్యలక్ష్మి,పత్తెం జ్యోతి,వసంత,మౌనిక, ఎన్.చామంతి,గీత,శ్రీ మూర్తి శ్రీలత,అరుణ,మల్లికా,లిప్సా,సుస్మిత,సఫియా,తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్ కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**జన్నారం భోజనపు సురేందర్ జూలై 22 (తెలంగాణ పత్రిక)** మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన గొర్రె శాంతయ్య కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ జన్నారం మండల నాయకులు సహాయం అందించారు. శాంతయ్య కువైట్ దేశంలో చిక్కుకున్న సందర్భంగా ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు వారు మంగళవారం గొర్రె శాంతయ్యతో మాట్లాడి ధైర్యాన్ని కల్పించారు. అనంతరం శాంతయ్య కుటుంబ సభ్యులకు రూ. పదివేల ఆర్థిక సహాయం చేసి ప్రభుత్వపరంగా అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముజఫర్ అలీ ఖాన్, సీనియర్ నాయకులు సయ్యద్ ఇసాక్, మండల ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మామిడిపల్లి ఇందయ్య, రాంపూర్ మాజీ సర్పంచ్ అలుగునూరి పద్మారావు, సయ్యద్ సమీర్ మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవాలంటే ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



**చర్ల జులై 22(తెలంగాణ పత్రిక)** మండల కేంద్రంలో ఉన్న బీజేపీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల మంగళవారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు నూప రమేష్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాఅధ్యక్షులు పసుమర్తి సతీష్, స్టేట్ కౌన్సిలర్ నంబర్ కుంజా ధర్మా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త గెలుపునే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో అందుతున్న నిధులను వాస్తవ ప్రచార హస్తంగా వినియోగించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 420 వాగ్దానాలతో ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. ఈ వాస్తవాలను ప్రజల్లోకి విస్తృతంగా చేర్చాలని, బీజేపీకి ఎక్కువ స్థానాలు సాధించాలంటే ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో బాధ్యతతో పని చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కుంజా ధర్మా, జిల్లా కార్యవర్గ సభ్యులు గునూరి రమణ, జిల్లా కౌన్సిల్ మెంబర్ బాబా సాహీం, మండల ప్రధాన కార్యదర్శి ఇర్ప సుబ్బారావు, మండల ఉపా అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, గంజి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి కుప్పా మాధవరావు తరుణ్ రెడ్డి, సరియం ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి ప్రధాన తపాలా కార్యాలయంలో అధునాతనమైన నూతన సేవలు.



**సంగారెడ్డి జూలై 22 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం.** సంగారెడ్డి ప్రధాన తపాలా కార్యాలయంలో అధునాతనమైన నూతన సేవలను సంగారెడ్డి డివిజనల్ పోస్టల్ సూపరిండెంట్ శ్రీహరి మంగళవారం ఉదయం రిబ్బన్ కట్ చేసి శాఖను ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో నూతన సేవలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీకి అనుగుణంగా మెరుగైన సేవలను తపాల శాఖ అధికారులకు అందించడమే పోస్టల్ శాఖ ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు. పోస్టర్ శాఖలో అనేకమైన అభివృద్ధి కార్యక్రమాలు ఉన్నాయి కేంద్ర ప్రభుత్వ స్కీములు చాలా ఉన్నాయి కాబట్టి ఇలాంటివి ప్రజలందరూ విశ్వాసంతో ఉండి తపాల కార్యాలయాన్ని ఖాతాదారులుగా ఉండి పోస్టల్ శాఖ అధికారులను కలిసి సేవలను వినియోగించుకోవాలని ఆయన సూచించారు. చిన్నపిల్లలకు ఉన్నటువంటి స్కీముల్లో ప్రధానమైనది పథకాలను ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం వాటికి అనుగ ుణంగా చాలామంది స్పందించారని ఆయన తెలిపారు. వాటికి అనుగుణంగా నూతన టెక్నాలజీ ప్రకారంమెరుగైనసేవలనఅందించాలని తపాల శాఖ అధికారులు ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.

## ముఖ్యమంత్రి ని కలిసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**గంగాధర జులై 22 (తెలంగాణ పత్రిక) :**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మంగళవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చొప్పదండి నియోజకవర్గం లోని పెండింగ్ లో ఉన్న పలు అభివృద్ధి పనులకు సంబంధించిన విషయాలను గురించి ముఖ్యమంత్రితో ఎమ్మెల్యే చర్చించారు. ఉత్తర తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామి దేవాలయం అభివృద్ధికి నిధులు కేటాయించాలని అలాగే నారాయణపూర్ ప్రాజెక్టును పూర్తి చేయడానికి నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. చొప్పదండి నియోజకవర్గం లోని పెండింగ్ లో ఉన్న పలు అభివృద్ధి పనులకు సైతం నిధులు కేటాయించి సహకరించాలని ముఖ్యమంత్రి నీ కోరారు. చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధికి నిధులు కేటాయించి సహకరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే సత్యంకు హామీ ఇచ్చారు. నియోజకవర్గం అభివృద్ధికి నిధులు కేటాయించడానికి అనుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

## ఉద్యమకారుల అరెస్టు సరికాదు



**జన్నారం భోజనపు సురేందర్ జూలై 22 (తెలంగాణ పత్రిక)** తెలంగాణ ఉద్యమకారుల అరెస్టు సరికాదని జన్నారం మండలానికి చెందిన ఉద్యమకారులు విజయ్ ధర్మ అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పిలుపు మేరకు చలో గన్ పార్కు వెళ్లకుండా మంగళవారం ఆయనను పోలీసులు అరెస్టు చేసి జన్నారం పోలీస్ స్టేషన్ కు తరలించారు. తెలంగాణ ఉద్యమకారుల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రకృతి వైపరీత్యాల పట్ల అప్రమత్తత ఎంతో అవసరం:

**- జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం అధికారి వినీత్ కుమార్:**







**సోన్ మండల రిపోర్టర్ జూలై 22( తెలంగాణ పత్రిక)** వరదలు, భూకంపాలు, అగ్ని ప్రమాదాలు, భారీ వర్షాలు, పిడుగులు వంటి ప్రకృతి వైపరీత్యాలనుండి తమను తాము రక్షించుకోవడం తో పాటు ఇతరులను రక్షించడానికి అప్రమత్తంగా ఉండాలని జాతీయ విపత్తు ప్రతిస్పందన అధికారి వినీత్ కుమార్ అన్నారు. మండలంలోని జాఫర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, యువత, గ్రామస్తులకు నిర్వహించిన అవగాహన మరియు ప్రదర్శన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆకస్మిక వరదలు, అగ్ని ప్రమాదాలు, రహదారి ప్రమాదాల భారి నుండి రక్షించుకునే పద్ధతులను కళ్ళకు కట్టినట్టు ప్రదర్శించారు. నీట మునిగిన వ్యక్తిని రక్షించే విధానం రోడ్డు ప్రమాదంలో దెబ్బలు తగిలి రక్తం కారుతున్నప్పుడు, ఎముకలు విరిగిన సందర్భంలో చేసే ప్రథమ చికిత్సల గురించి చక్కటి ప్రదర్శనలను ఆహుతులను ఆకర్షించాయి. ఇంట్లో జరిగే ప్రమాదాల బారి నుండి రక్షించుకోవడానికి తగిన జాగ్రత్తలను, పద్ధతులను అగ్నిమాపక అధికారి శివాజీ వారి సిబ్బంది పలు ప్రదర్శన ద్వారా చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి తోడిశెట్టి పరమేశ్వర్, డిప్యూటీ తహసిల్దార్ జ్యోతి, ఎం పి ఓ కలీం, రెవెన్యూ ఇన్స్పెక్టర్ జ్ఞానేశ్వర్, యువత నాయకుడు హరీష్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ రేవతి, జాతీయ విపత్తు దళం సభ్యులు, అగ్నిమాపక సిబ్బంది, ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు వీడీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ ను మర్యాదపూర్వకంగా కసిన ముదిరాజ్ కుల సంఘ సభ్యులు



**కథలాపూర్ తెలంగాణ పత్రిక జులై 22:**మంగళవారం రోజున వేములవాడ క్యాంపు కార్యాలయంలో వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నికథలపూర్ మండలం దుంపేట గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘ సభ్యులు మర్యాదపూర్వంగా కలిసి సాలువతో సన్మానించారు దుంపేట పెద్దమ్మతల్లి దేవాలయం దౌలప్మెంట్ కు ఏడోమెంట్ ద్వారా డబ్బులు కేటాయించమని అడుగగా సానుకూలంగా స్పందించారు ముదిరాజ్ సంఘసభ్యులు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు

# జిల్లా గ్రంథాలయ చైర్మన్ని ని ఘనంగా సన్మానించిన జిల్లా ఓబీసీ సెల్ జిల్లా కార్యదర్శి, మెట్టెల సైదుబాబు



**కొత్తగూడెం ఆర్ సి జూలై 22 (తెలంగాణ పత్రిక ):**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా బీసీల ముద్దుబిడ్డ. బి ఆర్ ఎస్,ప్రభుత్వంలో. ఎన్నో ఆటుపోటులు ఎదుర్కొని. ఎన్నో కేసులు భరించి. కేసీఆర్ను ఎదుర్కొనే సత్తా ఏకైక బీసీ నాయకుడికే ఉందని నిరూపించిన ఏకైక వ్యక్తి మన వీరబాబు కు అవకాశం కల్పించిన,ప్రియతమా ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి కి, టీపీసీసీ,చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కి రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుకా చౌదరి కి, ఉప ముఖ్యమంత్రి విక్రమార్క కి, రెవెన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి, వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు కి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిసి ప్రెసిడెంట్ అడవి సంరక్షణ కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య కి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎమ్మెల్యేలు కునంనేని సాంబశివరావు కి, కోరం కనకయ్యగారికి ,తెల్లం వెంకట్రావు కి, జారే ఆదినారాయణ కి, పాయం వెంకటేశ్వర్లు కి, శుభాకాంక్షలు తెలియజేశారు సన్మాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చెవుల శ్రీనివాసరావు, బూరుగు ప్రసాదు, విద్యార్థి నాయకులు మెట్టెల వంశీ, పాల్గొన్నారు.

# తూముల శ్రీనివాస్ 63వ బర్త్ డే సందర్భంగా. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన

**(తెలంగాణ పత్రిక) ఆర్ సి రిపోర్టర్. కొప్పుల రమేష్**



**కొత్తగూడెం ఆర్ సి జూలై 22 (తెలంగాణ పత్రిక ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ మండల కేంద్రంలోని. కలెక్టరేట్ ప్రాంగణం లో. బిసి ఉద్యమ నాయకుడు. నాయి బ్రాహ్మణ సంఘానికి మనోధైర్యంగా నిలిచి. ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన వ్యక్తి. మన తూముల శీనన్న. కి ఆర్థిక బర్తడే శుభాకాంక్షలు తెలియజేసిన. తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎమ్మార్పీఎస్ ని ఒక తాటిపైకి నిలిపిన వ్యక్తి. మన మాదిగ ముద్దుబిడ్డ. కొప్పుల రమేష్ మాదిగ. శుభాకాంక్షలు తెలియజేసి. స్వీట్లు తినిపించి. కేక్ కటింగ్ చేసి. నాయి బ్రాహ్మణ. సంఘానికి వన్నె తెచ్చిన వ్యక్తి. అలాంటి వ్యక్తికి నాయి బ్రాహ్మణ సంఘంలో. అందరితో మమేకమై. నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో. కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంచుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో. బహుజన సమాజ్ వాజ్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు , కురుమేళ్ళ శంకర్. జాతీయ బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి. భూపతి శ్రీనివాస్. తదితర నాయి బ్రాహ్మణ కుల సంఘం నాయకులు పాల్గొన్నారు

# తూముల శ్రీనివాస్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన

**బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, భూపతి శ్రీనివాసరావు**



**కొత్తగూడెం ఆర్ సి జూలై 22 (తెలంగాణ పత్రిక )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు తూముల శ్రీనివాస్ అన్నకు జన్మదినోత్సవాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాతీయ బిసి సంక్షేమ సంఘం సమక్షంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాసరావు కార్యనిర్వహణ అధ్యక్షులు కురుమళ్ళ శంకర్ అభినందిస్తూ, తుముల శ్రీనివాస్ బీసీ సంక్షేమ సంఘాన్ని సమాజాన్ని చైతన్యం చేయటంలో కీలక పాత్ర పోషించారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకే బిసి ముద్దుబిడ్డగా పేరుగాం చారని బీసీ పక్షపాతి గా పాలక ప్రభుత్వాలపై అలుపెరుగని పోరాటాలు చేశారని పేర్కొన్నారు ఈ జన్మ దిన పండగ కార్యక్రమంలో అన్నపురెడ్డిపల్లి బ్రమరాంబ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ మల్లెల నరసింహారావు కార్యక్రమంలో కేటీపీఎస్ బీసీ ఎంప్లాయిస్ యూనియన్ ప్రెసిడెంట్ కొమురవెల్లి రవీందర్ జిల్లా నాయకులు ఉబ్బనపల్లి కాశి తూముల సదానందం కురుమళ్ళ దుర్గయ్య,వెంకటయ్య కడియాల సత్యనారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# బంద్ ను విజయవంతం చేయాలి




**జన్నారం భోజనపు సురేందర్ జూలై 22 (తెలంగాణ పత్రిక):**విద్యా సంస్థల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించే బంద్ ను విజయవంతం చేయాలని పిడిఎస్యు మంచిర్యాల జిల్లా కార్యదర్శి ప్రభంజనం కోరారు. మంగళవారం జన్నారంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో విద్యార్థులతో సమావేశాన్ని నిర్వహించారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులను నియంత్రణ చట్టం తీసుకురావాలని, ఖాళీగా ఉన్న ఎంఈఓ, డిఈఓ పోస్టులను భర్తీ చేయాలని. పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని కోరుతూ బుధవారం విద్యాసంస్థల బంద్ నిర్వహిస్తున్నామని అందులో అందరూ పాల్గొనాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఇల్లందు పాల్వంచ బైపాస్ రోడ్డు గుంటలమయంగా మారింది

**పట్టించుకునే నాధుడే కరువాయెను.**
**చూసి చూస్తున్నట్టు వ్యవహరిస్తున్న సింగరేణి అధికారులు**
**స్థానిక ఎమ్మెల్యే చర్యలు తీసుకొని రోడ్డు పనులు త్వరగా ప్రారంభించాలి**
**శేషగిరి నగర గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.**





**కొత్తగూడెం ఆర్ సి జూలై 22 (తెలంగాణ పత్రిక ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలో. శేషగిరి నగర్ గ్రామపంచాయతీ అనుకుని ఉన్న బైపాస్ రోడ్డు పరిస్థితి చూడండి. ఈ ప్రాంతం గుండా వెళ్లే వాహనాలు. నిత్యం వందల సంఖ్యలో వెళుతూ ఉంటాయి. అధిక లోడుతో. ఎక్కువ టర్న్ ఏజ్ తో బొగ్గులోడులు నిత్యం. ఈ ప్రాంతం వెంబడి. తోలకాలు జరుగుతూ ఉంటాయి కనీసం సింగరేణి అధికారులు చూసీసున్నట్టుగా వ్యవహరిస్తున్నారు. గతంలో ఎన్నో యాక్సిడెంట్లు కూడా జరిగినాయి. కానీ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు. చోద్యం చూస్తున్నారు. గతంలో ఈ ప్రాంత ప్రజలు ధర్నాలు చేసినప్పటికీ గాని. ఏం ఫలితం లేకుండా పోయింది. ఈ విధంగా చూసి సున్నాడు వ్యవహరిస్తే. భారీగా వెళ్తున్న వాహనాల్ని. అడ్డుకునే పరిస్థితి ఏర్పడిందని. ఈ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు. ఈ గుంటల వల్ల. త్రీ వీలర్ టూ వీలర్ వాహనాలు. నిత్యం ప్రమాదాలకు గురవుతున్న తో. చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కాబట్టే. తక్షణమే స్థానిక శాసన సభ్యులు స్పందించి. ఈ రోడ్డుని తొందరగా ప్రారంభించాలని. ఈ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు. ఎన్నోసార్లు ధర్నా చేసినప్పటికీ. హామీలు తుంగలో తొక్కి. హామీలకే పరిమితమై. ప్రజలకు మాయమాటలు చెప్పి. కాలం ఎలా గుచ్చుకుంటున్న నాయకులు. ఒకసారి మా శేషగిరి నగర్ గ్రామపంచాయతీకి రండి మా పరిస్థితి చూడండి. మా ఆవేదన వినండి. మా బాధలు చూస్తే మీకే అర్థమవుతాయి. వెంటనే స్పందించాలని. సాబీర్ ఫాసా అన్న కి మొరపెట్టుకొనుచున్నాము. ఒక రోజు రండి అన్న మీరు. మీ పేరు మెన్షన్ చేసినందుకు మీరు ఏమనుకోవద్దు మా బాధలు చూస్తే మీకు అర్థమవుతుంది కాబట్టి. మా గ్రామ పంచాయతీ దృష్టిలో ఉంచుకొని పనులు త్వరగా ప్రారంభించాలని వేడుకొనుచున్నాము. ఇట్లు శేషగిరి నగర గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

# మందకృష్ణ మాదిగ నాయకత్వంలోనే దివ్యాంగులకు మేలు జరుగుతుంది

**ఈనెల 24న కొత్తగూడెం క్లబ్బులో జరిగే దివ్యాంగుల మహా గర్జన సభను విజయవంతం చేయాలి.**
**వికలాంగుల హక్కుల పోరాట సమితి కొత్తగూడెం ఇంచార్జ్ దాసరి శ్రీనివాస్ పిలుపు**





**కొత్తగూడెం ఆర్ సి జూలై 22 (తెలంగాణ పత్రిక ):**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: అధికారంలోకి రాగానే వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు పెన్షన్ పెంపును అమలు చేస్తామని మాట ఇచ్చి పెంచకపోవడంతో దివ్యాంగులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే పింఛన్ను ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం పెంచాలని కోరుతూ ఈనెల 24న కొత్తగూడెం క్లబ్ నందు ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ వ్యవస్థాపకులు పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరిగే దివ్యాంగుల మహా గర్జన సభకు దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు పెన్షన్ దారులందరూ వేలాది సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాల వీహెచ్పిఎస్ కొత్తగూడెం ఇంచార్జ్ దాసరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం కొత్తగూడెం క్లబ్ నందు నిర్వహించిన వీహెచ్పిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గతంలో వికలాంగుల పింఛన్ను పెంచేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని వచ్చి ఆసరా పింఛన్ల పెంపుకు ఎంతగానో కృషి చేశారని, వారి ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఎన్నో రకాల ప్రభుత్వ ఫలకాలు అందాయని, ఆరోగ్యశ్రీ కి కూడా మందకృష్ణ గారే ముఖ్య కారణం అని, అలాగే పెన్షన్ల పెంపు కూడా మందకృష్ణ నాయకత్వంలో ప్రభుత్వంపై ఒత్తిడితోనే జరుగుతుందని అన్నారు. సభకు విచ్చేసే దివ్యాంగులకు అవసరమైన అన్ని ఏర్పాట్లను తాను దగ్గరుండి వారికి ఏ లోటు లేకుండా అందిస్తానని హామీ ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో వీహెచ్పిఎస్ జాతీయ అధ్యక్షురాలు సామినేని భవాని చౌదరి, అధ్యక్షులు బుట్టి నరేష్, దామెర్ల సర్వేష, బోడ అమ్మి, సునీత, బిల్లా బాబురావు, మేడి ప్రవీణ్ కుమార్, కలబాబు, రమేస్ ఇతరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి సంబురాలు

**మహిళల ఆర్థికాభివృద్ధి తోనే దేశం ప్రగతి**
**మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**




**ఇల్లంతకుంట జూలై 22 తెలంగాణ పత్రిక :**ఇల్లంతకుంట మహిళ సమాఖ్య దేశానికే ఆదర్శంగా నిలిచిందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కొనియాడారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలోని మంగళవారం ఇందిరా మహిళా శక్తి సంబురాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై వడ్డీలేని రుణాలు, బీమా మొత్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నుంచి ఇల్లంతకుంట మండల ఆదర్శ మహిళా సమాఖ్య జాతీయ స్థాయిలో 'ఆత్మ నిర్భర్ సంఘటన్' అవార్డు అందుకోవడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఐకేపీ ద్వారా బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి రుణాలు అందిపుచ్చుకొని వ్యాపార రంగాల్లో రాణిస్తూ తెలంగాణలో ఇతర స్వశక్తి సంఘాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు.మహిళలు ఆర్థికంగా బలోపేతమైనప్పుడే దేశం ప్రగతి సాధిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే సంకల్పంతో ముందుకు పోతున్నారని,అందులో భాగంగా ఇందిరా మహిళా శక్తి పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసి వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి సంకల్పించారని చెప్పారు. ఆనాడు ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు మేలు జరిగితే మళ్లీ రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పేద్దపీట వేయడం జరిగిందన్నారు. మహిళలకు ఆర్థిక స్వావలంబన దిశగా ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళా సంఘాల ఉనికి దెబ్బతీసేలా వ్యవహరిస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళ సంఘాలను మరింత శక్తివంతం చేస్తున్నదన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్, ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు, పెట్రోల్ పంప్, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్ వంటి అనేక వ్యాపారాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం నూతనంగా అందించే రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లను కూడా మహిళల పేరు మీద మంజూరు చేస్తుందని అన్నారు. గత పాలకుల హయాంలో నిర్లక్ష్యం చేసిన వడ్డీ లేని రుణాలను ప్రజా ప్రభుత్వంలో పునరుద్దరించామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేశ్వర్లు, డీఆర్డీవో శేషాద్రి, ఇల్లంతకుంట తహసీల్దార్ ఎంపి ఫారుఖ్, మండల అభివృద్ధి అధికారి వై.శశికళ, ఐకేపీ ఏపీఎం కట్ట వాణిశ్రీ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు ఊట్కూరి వెంకట రమణారెడ్డి, గుడిసె అయిలయ్య యాదవ్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి,పార్టీ నాయకులు ఐరెడ్డి మహేందర్ రెడ్డి, పసుల వెంకటి, పాశం రాజేందర్ రెడ్డి, ఎనగందుల ప్రసాద్, మాతంగి అనిల్, టీ.వీరేశం, ఆకుల సత్యం, సురేందర్ రెడ్డి, సత్యారెడ్డి, కె.నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రస్తుత టెండర్లను రద్దుచేసి ఓపెన్ టెండర్ విధానం తీసుకురావాలి...



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** భారతీయ జనతా పార్టీ నిజాంపేట్ అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ ని బీజేపీ నాయకులు మంగళవారం కలిశారు.ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో కమ్యూనిటీ హాల్స్, క్రీడా ప్రాంగణాల టెండర్ల ప్రక్రియ ఇష్టానుసారంగా రద్దు చేస్తున్నారని, రాజకీయ నాయకుల ప్రోత్బలంతోను ఇతర కారణాల వలన కొంతమందికి మాత్రమే టెండర్లో పాల్గొనే అవకాశం లభిస్తుందన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని టెండర్ల ప్రక్రియ కొంతమందికి మాత్రమే సంబంధిత అధికారుల వలన తెలుస్తుందన్నారు. కొందరికి అయితే టెండర్లు పూర్తి కాకుండా దొడ్డి దారిన పనులను కేటాయిస్తున్నారని బాహాటంగానే ప్రజలు చర్చించుకుంటున్నారని అన్నారు. అలాంటి ఆరోపణలు నిజం కాదని తెలియాలంటే ప్రస్తుతం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో ఉన్న వివిధ టెండర్లను రద్దుచేసి ఓపెన్ టెండర్ విధానం ద్వారా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని కమ్యూనిటీ హాల్స్, క్రీడా ప్రాంగణాల టెండర్ల తో పాటుగా కార్పొరేషన్ పరిధిలో జరిపే వివిధ రకాల పనులను ఓపెన్ టెండర్ విధానం ద్వారా ప్రకటించాలని డిమాండ్ చేశారు. మొన్న కురిసిన కొద్దిపాటి వర్షానికి రోడ్ల పైన వర్షపునీరు, డ్రైనేజీ నీరు నిలవడం ద్వారా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, పెండింగ్ లో ఉన్న డ్రైనేజీ సమస్య మ్యాన్ హెూల్స్, నాలా క్లీనింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. నిజాంపేటలోని పలు కాలనీలలో కుక్కలు బెడద, దోమల సమస్య విపరీతంగా ఉందని మౌలిక వసతుల కల్పనలో చొరవ చూపాలని కమిషనర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దాసి నాగరాజు, బాచుపల్లి అధ్యక్షులు ప్రసాద్ రాజు, నిజాంపేట సెక్రెటరీ కౌశిక్ నాయుడు, ఎక్స్ సర్వీస్ మెన్ సెల్ కన్వీనర్ ఈశ్వరరావు, బీజేవైఎం అధ్యక్షులు భూపాల్, సీనియర్ నాయకులు విజయ్ వేణు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్లెప్రజల రవాణా కోసం కాంగ్రెస్ ప్రభుత్వం బీటీ రోడ్లు సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతుంది ఎమ్మెల్యే జారె





**దమ్మపేట తెలంగాణ పత్రిక, జూలై 22 :** అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా శాసనసభ్యులు జారె ఆదినారాయణ మంగళవారం దమ్మపేట మండలంలో రూ. 8.42 కోట్ల విలువైన బీటీ రోడ్ల అభివృద్ధి ప్రారంభోత్సవ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. గిరిజన గ్రామాల మధ్య కనెక్టివిటీ మెరుగుపరిచే ఈ రోడ్లు ప్రజల రాకపోకలకు చాలా ఉపయోగకరంగా మారనున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సౌకర్యం కోసం వారి అవసరాలను తీర్చడానికి మా ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తూ నియోజకవర్గంలో బీటీ రోడ్లు, సీసీ రోడ్ల నిర్మాణం వేగంగా చేపట్టి, పల్లె ప్రజల ప్రయాణాలను మెరుగు పరుస్తుందిన్నారు. అంతేకాకుండా వ్యవసాయ రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ద తీసుకోని నియోజకవర్గ వ్యాప్తంగా రైతులకు ఉపయోగపడే విధంగా గ్రావెల్ రోడ్లను అభివృద్ధి చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట తహసీల్దార్ భగవాన్ రెడ్డి, ఎంపీడీవో రవీంద్రరెడ్డి, ఎంపీఓ రామారావు, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఏఈ కృష్ణ సాగర్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**సదాశివపేట, జూలై 22, ( తెలంగాణ పత్రిక ):** సదాశివపేట మండల సూరారం గ్రామ శివారులో 19/07/2024 నాడు రాత్రి అందాజ 8: 30 నిమిషాలకు ఎన్ హెచ్ 65 రోడ్డుపై యాక్సిడెంట్ అయింది. 100 ఫోను వచ్చినది మేము ఇద్దరం కలిసి వెంటనే అక్కడికి వెళ్ళచ్చు ఉండగా జైరాబాద్ నుండి హైదరాబాద్ వైపు గల రోడ్డుపై ఒక గుర్తు తెలియని వ్యక్తికి తలకు గాయంతో చనిపోయి ఉన్నాడు. అతని గురించి వెతకగా ఎలాంటి ఆధారాలు దొరకలేదు ఇట్టి వ్యక్తిని ఏదో కూతురు తెలియని వాహనం రేపటి వెళ్లిపోయింది. ఇక్కడ మేము వెతకగా AP28DU 6541 నంబర్ ప్లేట్ దొరికినది 15 నెంబర్ ప్లేట్ గల వాహనం వ్యక్తిని టక్కరించే పారిపోయినట్లు తెలుసుకున్నాను. కావున ఇట్టి ప్రమాదానికి కారణమైన వాహన డ్రైవర్లని పట్టుకొని తగు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మనవి

# కేరళ అభివృద్ధిలో అచ్యుతానంద కీలకపాత్ర




**జన్నారం భోజనపు సురేందర్ జూలై 22 (తెలంగాణ పత్రిక):** కేరళ రాష్ట్ర అభివృద్ధిలో మాజీ సీఎం అచ్యుతానంద కీలకపాత్ర పోషించారని సిపిఎం జన్నారం మండల కార్యదర్శి కనికరపు అశోక్ అన్నారు. మంగళవారం జన్నారంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో మాజీ సీఎం దివంగత అచ్యుతానంద చిత్రపటానికి వారు పూలమాలు వేసి నివాళులర్పించారు. దేశంలో కమ్యూనిజం విస్తరణకు కేరళ రాష్ట్ర అభివృద్ధికి అచ్యుతానంద అత్యుత్తమ సేవలను అందించారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు లింగన్న, అంబటి లక్ష్మణ్,ఆత్రం రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో వీడియో గ్రాఫర్ యూనియన్ ఆధ్వర్యంలో మెదక్ లో నిర్వహించే అవగాహన సదస్సు ను జయప్రదం చేయండి

**సంగారెడ్డి జిల్లా ఫోటోగ్రాఫర్స్ సంఘము అధ్యక్షులు సుప్పాల శ్రీనివాస్**



**సదాశివపేట, జూలై 22, (తెలంగాణ పత్రిక ):** ఈనెల24 న మెదక్ లో నిర్వహించే ఫోటో వీడియో గ్రాఫర్స్ అవగా హన సదస్సును జయప్రదం చేయాలని సంగారెడ్డి జిల్లా సంఘం అధ్యక్షులు సుప్పాల శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. ప్రకటనలో.. మొదటి సారిగా ఫోటో వీడియో గ్రాఫర్స్ సంఘం ఆధ్వర్యంలో గురు వారం నాడు మెదక్ పట్టణంలోని శ్రీ సాయి బాలాజీ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో 10 గంటల నుండి ఫోటోవీడియో గ్రాఫర్ల అవగాహన సదస్సు నిర్వహించు కార్యక్రమంలో రాష్ట్ర వీడియో గ్రాఫర్ సంఘం వ్యవస్థాపకులు సుంకి రెడ్డి గారి వెంకట్ రెడ్డి . రాష్ట్రఅధ్యక్షులు ఎస్.కె హుస్సేన్. ప్రధాన కార్యదర్శి రవి.కోశాధికారి భీమిలి మాధవరెడ్డి. కుటుంబ భరోసా రాష్ట్ర ఇంచార్జ్ నాగరాజు, జగదీష్ గౌడ్ తదితర పెద్దలు హాజరవుతున్నారని. ఉమ్మడి మెదక్ జిల్లాల ఫోటో అండ్ వీడియో సంఘం కార్యవర్గం. పి ఎస్ టి లు సమయపాలన పాటించి పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు ఫోటో రైట్ అప్. సుప్పాల శ్రీనివాస్ ఫోటో వీడియో సంగం జిల్లా అధ్యక్షులు ఫైల్ ఫోటో..

# మామడ మండల బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ గా మస్కూరి రిత్విక్




**మామడ మండల్ రిపోర్టర్ 22 జులై :** మామడ మండల్ బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ గా మస్కూరి రిత్విక్ మంగళవారం నియమితులయ్యారు ఆయనను మండల కన్వీనర్ గా నియమిస్తూ బిజెపి అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది తనకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు నన్ను నమ్మి ఇంత పెద్ద బాధ్యతను ఇచ్చినందుకు నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి గారికి మరియు జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ గారికి మామడ మండలంలోని ప్రతి ఒక్క నాయకులకు రుణపడి ఉంటానని తెలిపాడు.

# కేసు పాక కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య





**కొత్తగూడెం ఆర్ సి జూలై 22 (తెలంగాణ పత్రిక ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం కేంద్రంలోని సుజాతనగర్ గ్రామంలో, సోమవారం రోజు జరిగిన హఠాత్ పరిణామానికి కేసుపాక కుటుంబం కొంత ఆర్థిక నష్టాన్ని కోల్పోయిందని( 13 మేకలు)చనిపోయాయని తెలుసుకొని ఆ కుటుంబాన్ని పరామర్శించిన బత్తుల వీరయ్య ఆత్మ కమిటీ చైర్మన్ జరిగిన నష్టానికి సుజాతనగర్ పశువుల వైద్యాధికారి ని సంప్రదించి జరిగిన నష్టాన్ని జిల్లా ప్రథమ పౌరుడు గౌరవ కలెక్టర్ కి,విన్నవించి ఆ కుటుం బానికి ఆర్థిక నష్టాన్ని ప్రభుత్వం ద్వారా గా సహాయం అందించాలని,కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు,ఆ కుటుంబానికి సరైన నష్టపరి హారం అందించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయ కులు,ప్రముఖ ఆర్ఎంపి వైద్యులు మామిడాల సాంబశివ రావు,జక్కుల పాల్గుణ బీసీ సంఘం నాయకులు గాజుల కృష్ణ టిఆర్ఎస్ పార్టీ యువజన నాయ కులు, కత్తి బాలకృష్ణ, గరికే వెంకటనారాయణ, చిల్లటూరి సుధీర్ కుమార్ మాచిన శ్రీకాంత్, కుక్కమూడి వెంకటేష్, సాత్విక్, కాకాటి, గద్దల దుర్గారావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పైసలిస్తే రైట్ రైట్ అంటున్న చెక్ పోస్ట్ అధికారులు

**అక్రమ రవాణాకు అడ్డాగా మట్టపల్లి చెక్ పోస్ట్....**

**మఠంపల్లి, జూలై 22(తెలంగాణ పత్రిక):** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి వద్ద ఉన్న అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ అక్రమ సరుకు రవాణాకు అడ్డాగా మారుతోంది. ఇక్కడ నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లాకు అలాగే తమి ళనాడు రాష్ట్రానికి రవాణా వాహనాలు వాణిజ్యం కొరకు తెలంగాణ రాష్ట్రానికి రాకపోకలు సాగి స్తుంటాయి.ఇక్కడ అధికారులు కాసులకు కక్కుర్తి పడి చెక్ పోస్ట్ కు వచ్చిన వాహనాన్ని తూతూ మంత్రంగా పరిశీలించి వాహనాలను తెలంగాణ లోకి పంపిం చేస్తుంటారు.ఇదే అదునుగా భావించి ప్రకాశం జిల్లా నల్ల గ్రానైట్ వ్యాపారులు తమ అక్రమ గ్రానైట్ లారీలను పల్నాడు జిల్లా తంగేడ వద్ద ఉన్న చెక్ పోస్ట్ అధికారులను ఎంతో కొంత ముట్ట జెప్పి తెలంగాణ సరిహద్దు మట్టపల్లి చెక్ పోస్ట్ వరకు దాటిస్తారు. ఇక్కడ అధికారులు ఈ వాహనాలను చూసి చూడనట్లుగా వదిలేస్తున్నారు. శనివారం అర్ధరాత్రి తంగేడ చెక్ పోస్ట్ వద్ద ఆంధ్ర రాష్ట్ర సేల్ టాక్స్ అధికారులు తనిఖీలు నిర్వహిస్తు న్నప్పుడు ఈ గ్రానైట్ లారీలను అడ్డుకొని డ్రైవర్లను ప్రశ్నిం చడంతో డ్రైవర్ లకు, అదికారులకు వాగ్వాదం జరగడంతో 14 లారీలను దాచేపల్లి మార్కెట్ యార్డ్ కి తరలించి సీజ్ చేశారు. ఇంకా 3 లారీలు అక్రమంగా తెలంగాణ రాష్ట్ర సరిహద్దు మట్టపల్లి చెక్ పోస్ట్ నుండి దాటాయని భావిస్తున్నారు. ఇక్కడ అధికారుల అలసత్వం, నిర్లక్ష్య వైఖరితోనే ఆ లారీలను పట్టుకొని పరిశీలించకుండా వదిలేశారని భావిస్తున్నారు. గతంలో కూడా ఈ చెక్ పోస్ట్ వద్ద పశువు లను తరలించే కంటైనర్ వాహనాన్ని పట్టుకుని, పైసల కోసం బేరాలు ఆడటంతో ఆలస్యమై 15 పశు వులు కంటైనర్ లో ఊపిరాడక మృత్యువాత పడిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై సీరియస్ తీసుకున్న అప్పటి జిల్లా ఎస్పీ రాహుల హెగ్గే శాఖ పరమైన విచారణ జరిపి చర్యలు తీసుకు న్నారు. అలాగే ఈ ప్రాంతంలో తండాలు ఎక్కువ ఉండటంతో నాటుసారా తయారీ కొరకు ఉపయోగించే పటిక,బెల్లం రవాణా వాహనాలను ఆంధ్ర రాష్ట్రం నుండి అక్రమంగా తరలిస్తున్నా అధికారులు చూసి చూడ నట్లుగా వదిలేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రంగాం పటిష్ట నిఘా ఏర్పాటు చేసి అక్రమ రవాణా చేసే వాహనాల మీద చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు.

# గూడెం ఏర్పడి 20 ఏండ్లు..నేడు ప్రజా పాలనలో సీసీ రోడ్డు నిర్మాణం

**కనీసం రోడ్డు సౌకర్యాలు కల్పించనీ గత బి ఆర్ ఎస్. ప్రభుత్వం**



**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జులై 22. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-** మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం కేంద్రం పరిధిలోని, గాంధీనగర్ గ్రామానికి సంబంధించిన, సముద్రాల గణ్య తండా సొంత గూడెంగా ఏర్పడి 20ఏండ్లు పై మాటే! గత పాలకుల నిర్లక్ష్యం తో ఆ గూడానికి కనీసం రోడ్డు మార్గం కుడా సరిగాలేని పరిస్థితి. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాతనైనా, మా గూడానికి రోడ్డు వస్తుందనీ భావించిన గూడెం ప్రజల ఆశలు ఆడియాసాలు అయ్యాయి. గూడెం ప్రజల ఓట్ల కోసం ప్రచారానికి వచ్చిన గత పాలకులు. గెలిచినా తర్వాత కనీసం మమ్మల్ని పట్టించుకోలేదని సముద్రాల గన్య తండా గూడానికి చెందిన ప్రజలు వాపోయారు. నేడు ఇందిరమ్మ రాజ్యం లో, తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రత్యేక చొరవతో, స్థానిక మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్ కృషి తో మంగళవారం రోజున కొత్తగూడ మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్ ఆధ్వర్యంలో, గ్రామ పెద్దమనుషులు మల్లెల రాంబాబు, సిద్దబోయిన లక్ష్మి నారాయణ, కిషన్, తాటి అనిల్, సిరిగిరి సురేష్, సమక్షంలో, నేడు మా గూడానికి, సీసీ రోడ్డు నిర్మాణం కావడం నిజంగా మాకు సంతోషంగా ఉందని, మా గూడానికి సీసీ రోడ్డు మంజూరు చేసి, నిర్మాణం చేయించిన మంత్రి సీతక్క కు, సహకారం అందించిన మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్ లకు, మా ప్రత్యేక కృతజ్ఞతలు అని తండా పెద్ద మనుషులు... గుగులోత్ గణ్య, రూప్ల, రాజశేఖర్, బేదబుడిగ జంగాల పెద్దమనుషులు పస్తం ఎల్లయ్య, కడెం యాదగిరి, పస్తం బిక్షం, కిన్నారి సమ్మయ్య, పస్తం అబ్బాస్, తదితరులు తెలిపారు.

# టీసీ కావాలా డబ్బులు కట్టండి




**కామారెడ్డి టౌన్, జూలై 22 (తెలంగాణ దినపత్రిక ):** కామారెడ్డి పట్టణంలో కొన్ని ప్రైవేట్ పాఠశాలల తీరు గోరంగా తయార య్యింది. తల్లిదండ్రుల దగ్గర నుండి ముక్కు పిండి డబ్బులు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో సీట్ అలాట్మెంట్లు ఆలస్యం అవుతున్న కారణంగా విద్యార్థులపై అతి తీవ్ర ప్రభావం చూపుతుంది. ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలో చదివిద్దాము అని ఉద్దేశంతో కొందరు తల్లిదండ్రులు వారి పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడానికి ఆసక్తి కనబరు స్తున్నారు.రెసిడెన్షియల్స్ స్కూల్స్ సీట్ అలాట్మెంట్ కోసం ఆత్రుత గా ఎదురు చూస్తున్న తల్లిదండ్రులకు కొన్ని ప్రైవేటు పాఠశాలలు మొదటి ఇన్స్టాల్మెంట్ డబ్బులు కడితేనే టిసి ఇస్తాము అంటూ అజమాయిషీ చెలాయిస్తున్నాయి. డబ్బులు తీసుకుంటూ కూడా టీసి ఇవ్వడానికి నానా రకాలుగా తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి.కామారెడ్డి పట్టణంలోని కొన్ని పాఠశాలలలో ఇలాంటి పరిస్థితులు చాలా మితిమీరిపోయాయి.కనీసం పట్టు మని రెండు నెలలు కాకున్నా వేలల్లో డబ్బులు పిల్లల తల్లిదండ్రు ల దగ్గర డబ్బులు వసూలు చేయడం తల్లిదండ్రులకు కష్టంగా మారింది. ప్రభుత్వ పాఠశాలలో సీటు వచ్చింది అని సంతోష పడాలో లేక ప్రైవేటు పాఠశాలలో తమ పిల్లలు చదువుకున్న డబ్బులు కడుతున్నందుకు బాధపడాలో తెలియని గందరగోళ పరిస్థితులలో తల్లిదండ్రులు ఉన్నారు. జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా విద్యార్థులు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇకనైనా ఉన్నతాధికారులకు నిద్రమత్తు వీడి ఈ విషయంలో ప్రైవేట్ పాఠశాలలకు దిశా నిర్దేశం చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

# మహిళలకు చేయూతనివ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం

**రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల కొత్తగూడెంలో మహిళాశక్తి సంబురాల్లో ఎమ్మెల్యే, కూనంనేనితో కలిసి పాల్గొన్న కొత్వాల**






**కొత్తగూడెం ఆర్ సి జూలై 22 (తెలంగాణ పత్రిక ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.తెలంగాణా రాష్ట్రంలోని మహిళలకు చేయూతనిచ్చి, వారిని లక్షాధికారులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని,రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్, మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, అన్నారు. మంగళవారం కొత్తగూడెం పట్టణంలోని కొత్తగూడెం క్లబ్ లో ఏర్పాటు చేసిన,ఇందిరా మహిళాశక్తి సంబురాల, కార్యక్రమాల్లో,కొత్తగూడెం నియోజకవర్గం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు,తో కలిసి,కొత్వాల, పాల్గొన్నా రు. నియోజకవర్గంలోని 2984 మహిళా సంఘాలకు, 29801 మంది సభ్యులకు, 157 స్వయంసహాయక సంఘాలకు 18.27 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ, 2100 స్వయంసహాయక సంఘాలకు 2.36 కోట్ల రూపాయల రుణాలను ఎమ్మెల్యే, కూనంనేని పంపిణి చేశారు. తెల్ల రేషన్ కార్డులను పంపిణి చేశారు.ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం,మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలతో పాటు ఉచిత రవాణా సౌకర్యం, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పంపిణి చేస్తున్నదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అనీ, మహిళల ప్రభుత్వం అని,కొత్వాల, అన్నారు. ఈ కార్యక్రమాల్లో,కొత్తగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, తోపాటు,కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీరహన్మంతరావు, రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నాగా సీతారాములు, పాల్వంచ మాజీ జడ్పీటీసీ,యర్రంశెట్టి ముత్తయ్య, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, పలువురు అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

# ఉపాధి కోసం భిక్షాటన చేస్తూ.. నిరసన తెలిపిన హిమ్మత్ నగర్ గ్రామస్తులు..

**ఫోన్ ద్వారా మంతనాలు జరిపిన బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్..**







**వీణవంక ప్రతినిధి,జులై 23( తెలంగాణ పత్రిక):** వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామంలో మంగళవారం ఉపాధి కోసమై గ్రామ పంచాయతీ ముందు నిరసన కార్యక్రమం చేపట్టిన గ్రామస్తులు 13వ రోజున ఉదయాన్నే భిక్షాటన చేస్తూ, నిరసన కార్యక్ర మాన్ని చేపట్టారు.ఉదయాన్నే గ్రామస్తులు, అన్ని పార్టీల నాయ కులు, గ్రామ పెద్దలు మూకుమ్మడిగా బ్యాండ్ బాజాల తో ఫ్లెక్సీ ని ఏర్పాటు చేసి ఇంటింటికి వెళ్లి బిక్షాటన కార్యక్రమాన్ని జరిపారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ.. కొండపాక రెవెన్యూ విలేజ్ లో మా గ్రామం మమేకమై ఉందని, మా గ్రామానికి రావలసిన సబ్ రిజిస్టర్ నిధులు, ఎస్టి కోట నిధులు, కొండపాక, పోతిరెడ్డిపల్లి గ్రామ క్వారీలకు ప్రభుత్వం నుండి వచ్చే నిధులు మా గ్రామానికి కేటాయించాలని, గ్రామస్తుల అందరి సహకారంతో మూకుమ్మడిగా ఇంత పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని, మాకు న్యాయం జరిగేంత వరకు ఈ పోరాటాన్ని ఆపమని, నిరాహార దీక్ష పై బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి, మాతో కొన్ని విషయాలు చర్చించడం జరిగిందని, మా గ్రామస్తులకు కొన్ని రోజులలో న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, అన్ని పార్టీల నాయకులు, కుల పెద్దలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చింతకుంట గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు**



**కథలాపూర్ తెలంగాణ పత్రిక జిల్లా 22ం:** కథలాపూర్ మండలం చింతకుంట గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా చెక్కుల పంపిణీ జరిగింది. ప్రభుత్వ వీప్ మరియు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రత్యేక సహకారంతో, సీఎం రేవంత్ రెడ్డి సహాయ నిధి నుండి మంజూరైన నిధులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా చింతకుంట గ్రామానికి చెందిన కొప్పుల దేవయ్యకు రూ.60,000, కోరుట్లకు చెందిన రాజేందర్ కు రూ.17,000 చెక్కులు అందజేయడం జరిగింది.గ్రామస్తులు ఈ చర్యపై హర్షం వ్యక్తం చేస్తూ, పేద ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలు వాస్తవంగా వరంలా పనిచేస్తున్నాయని కొనియాడారు. ఆది శ్రీనివాస్ ఎల్ల వేళలా ప్రజల పక్షాన నిలబడి, ప్రభుత్వ పథకాలను గ్రామస్థుల వరకూ చేర్చేందుకు కృషి చేస్తున్నారని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in

# రైతన్నగా ట్రాక్టర్ తో దమ్ము చేస్తూ మహిళలతో నాట్లు వేస్తున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి







**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూలై 21:**మిర్యాలగూడ మండలం తకెళ్ళపాడు గ్రామంలో రైతులతో కలిసి ట్రాక్టర్ తో దమ్ము చేసి మహిళలతో కలిసి నాట్లు వేసిన మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి రైతులకు అందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులతో కలిసి వ్యవసాయ చేయడం చాలా సంతోషంగా ఉంది రైతన్నల కష్టాన్ని మనం రైతుగా మారినప్పుడే పూర్తిగా అర్థం అవుతుంది అని అన్నారు.మిర్యాలగూడ నియోజకవర్గాన్ని అన్నపూర్ణగా పిలుస్తారు ఆ పేరు రావడానికి రైతన్నల పాత్ర కిలయం అని అన్నారు.మన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన నుంచి రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్నవడ్లకు 500 బోనస్ ఇలా అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ రైతు ప్రభుత్వంగా రైతుల పక్షాన పనిచేస్తుంది అని అన్నారు.గత ప్రభుత్వం రైతులను పట్టించుకోకుండా కేవలం వందల ఎకరాలు ఉన్న భూసాములను ప్రభుత్వం ధనంతో పోషించింది అని అన్నారు.కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన ఏడాదిన్నర లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో మన మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి , క్యాబినెట్ అందరూ ఏకాభిప్రాయంతో రాష్ట్రంలో రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు , బీసీ రిజర్వేషన్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇలా అనేక సంక్షేమాలను పేదలకు అందించింది అన్నారు.ప్రజా పాలన అందిస్తున్న మన ప్రజా ప్రభుత్వానికి మీ అందరి ఆశీర్వాదాలు ఉండాలి.మన చేసిన సంక్షేమాలను ప్రజలకు వివరిస్తూ ప్రతిపక్షాలు చేస్తున్న అబద్ధపు ప్రచారాలను తిప్పి కొట్టాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు , బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న మండల విద్యాశాఖ అధికారి పై చర్యలు తీసుకోవాలి

**భారతీయ విద్యార్థి మోర్చ డిమాండ్**




**కామారెడ్డి ,జూలై 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):**కామారెడ్డి మండల విద్యా శాఖ అధికారి ఎల్లయ్య గారిని వెంటనే సస్పెండ్ చేయాలని భారతీయ విద్యార్థి మోర్చా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆర్బాస్ ఖాన్ ,బుల్లెట్ మాట్లాడుతూ నిబంధనలు విరుద్ధంగా తను మాచారెడ్డి ఇంచార్జ్ గా ఉన్నపుడు రేకుల షెడ్ కి కనీస మౌలిక సదుపాయాల లేకుండానే పాఠశాల ను సందర్శించకుండా ప్రవేటు పాఠశాలకు అనుమతి ఇవ్వడం జరిగింది.దీని పైన జిల్లా విద్యా శాఖ అధికారికి పిర్యాదు చేయడం తో వెంటనే పాఠశాల పై చర్యలు తీసుకోవాలని డీఈవో అన్నారు. కానీ ప్రవేట్ పాఠశాల దగ్గర డబ్బులు తీసుకొని ఇష్టానుసారంగా పర్మిషన్ ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను వారి కోరిన పాఠశాలలో పోస్టింగ్ కావాలంటే వాళ్ళు ఇచ్చే మాములుతో డిప్టేషన్ వేయడం జరిగింది.ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపై ఫిర్యాదు చేస్తే పట్టించుకోకుండా కి వత్తస్సు పలుకుతున్నారు. గర్ల్స్ పాఠశాలలో టీచర్ల కావాలని పిల్లలను మానసికంగా ఒత్తిడి గురిచేస్తూ ఇబ్బందులు పెడుతున్నారు ఈ విషయమై పలుమార్లు ఎంఈఓ కి ఫిర్యాదు చేస్తే ఎలాంటి చర్యలు తీసుకోకుండా డబ్బులు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డీఈఓ ఆదేశాలు జారీ చేసిన విచారణ చేపట్టకుండానే తప్పుడు రిపోర్ట్ రాసి పంపుతున్నారు. ఎంఈఓపై గతంలోనే ఫిర్యాదు చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి చర్యలు తీసుకోలేకపోయారు ఇప్పుడైనా ఇలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఎంఈఓ పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. లేనిపక్షంలో అన్ని ఆధారాలతో కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం తో పాటు విద్యాశాఖ కమిషనర్ కి కూడా ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్, వంశీ,శ్యామ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# అద్భుతమైన పథకాలు సృష్టించడం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యం

**- మిర్యాలగూడ రాష్ట్రానికే దిక్సూచి**
**- అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి పేద కుటుంబానికి సన్న బియ్యం పంపిణీ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**
**చిరకాల ఆకాంక్ష రేషన్ కార్డుల పంపిణీ ,చైతన్యం కలిగిన జిల్లా నల్లగొండ-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**
**99,945 కార్డుల కార్డుల ద్వారా 2, 66,333 మందికి సన్న బియ్యం పంపిణీ- సబ్ కలెక్టర్ నారాయణ అమిత్**







**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూలై 21:**రాష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల పంపిణీ లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేయడం దేశ చరిత్రలో చారిత్రాత్మకమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గత పది సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరి కూడా కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదని కనీసం కుటుంబ సభ్యులను చేర్చడానికి కూడా అవకాశం ఇవ్వలేదని అన్నారు. కాంగ్రెస్ పాలల్లో 18 నెలల్లో అనేక పథకాలతో నిరుపేద కుటుంబాలలో వెలుగులు నింపిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. నాటి నుండి నేటి వరకు అద్భుతమైన పథకాలు సూచించడం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యం... టిఆర్ఎస్ పాలనలో దొడ్డు బియ్యం దొడ్డు దారినే పోయిందని గుర్తు చేశారు... వానికి ప్రజలకు మధ్య దూతలాగా నిరంతరం ప్రజల కోసమే ప్రజల అభివృద్ధి నా లక్ష్యం అని ఎమ్మెల్యే అన్నారు.మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని లబ్ధిదారులకు కొత్త 11,691 రేషన్ కార్డులు పంపిణీ 14,465 రేషన్ కార్డులలో సభ్యుల పేరును చేశారు.డివిజన్ లో 172 రేషన్ షాపులతో సన్న బియ్యం పంపిణీ సన్నబియాని దుర్వినియోగం చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.డివిజన్ లో ప్రతి గ్రామానికి రోడ్లు, అభివృద్ధి పథకాలను అందిస్తూ గ్రామాలను శశశ్యామలంగా చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.అనంతరం కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ రేషన్ కార్డుల పంపిణీ నిరంతరం ప్రక్రియ అపోహలు నమ్మవద్దని అన్నారు. వర్షాకాలం దృశ్య ప్రభుత్వం మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ, చిరకాల ఆకాంక్ష రేషన్ కార్డుల పంపిణీ పింఛన్లు ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వ పథకాల అభివృద్ధిలో చైతన్యం కలిగిన జిల్లా నల్గొండ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డు షాపులలో నల్గొండ జిల్లా ముందంజలో.... రేషన్ డీలర్లు గురుకుల పాఠశాలకు నాణ్యమైన రేషన్ పంపిణీ చేయాలని కోరారు. సబ్ కలెక్టర్ నారాయణ ఆమిత్ మాట్లాడుతూ 99,945 కార్డులతో 2,66,33 మందికి 1741.99 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎంపీడీవో శేషగిరి శర్మ, మిర్యాలగూడ ఎమ్మార్వో సురేష్ కుమార్, డిప్యూటీ ఎమ్మార్వో రజనీకాంత్, సివిల్ సప్లై అధికారి వెంకటేశ్వర్లు,వేములపల్లి ఎంపీపీ సలహాదారుడు పుట్టల కృపయ్య, వివిధ మండలాల ఎంపీడీవోలు ఎమ్మార్వోలు, డివిజన్ పరిధిలోని రేషన్ డీలర్లు, మహిళా లబ్ధిదారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయం నిధి చెక్కుల పంపిణీ చేసిన మండల నాయకులు

**వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక జులై 22 :**ఆత్మకూరు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సీఎం సహాయ నిధి 26 చెక్కులను మండల నాయకులుపంపిణీ చేశారు. మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రతి పేదోడికి ఆర్థికంగా, చేదోడు, వాదోడుగా ఉండాలని, గత ప్రభుత్వం లాగా కాకుండా, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన, అనాదికాలంలో, అత్యధికంగా సీఎం సహాయనిది డబ్బులు మంజూరు చేయడం జరిగింది, ఇది ప్రజల ప్రభుత్వం అని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు పరమేష్, రహమతుల్లా, నల్గొండ శ్రీనివాసులు, తులసిరాజు యాదవ్ , చిన్న నరసింహ, ఖాజన్న అశోక్, కురువ విష్ణు, హరీష్ గౌడ్,మహిపాల్ రెడ్డి, దామోదర్, చాంద్ పాషా, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.?

# స్కై స్కూల్ లో ఫ్లాగ్ డే

**- జెండా ప్రాముఖ్యతను వివరించిన ఉపాధ్యాయులు**
**- దేశం కోసం పాటుపడతామన్న విద్యార్థులు**



**వేములవాడ :**దేశ స్వాతంత్రం సాధన కోసం ప్రాణాలర్పించిన మహనీయులను స్మరించుకుంటూ జాతీయ జెండా దినోత్సవం ఫ్లాగ్ డే వేములవాడ పట్టణంలోని స్కై స్కూల్లో ఘనంగా నిర్వహించారు. త్రివర్ణ పతాక రూపకల్పన అందులోని రంగుల ప్రాముఖ్యతను ఉపాధ్యాయులు వివరిస్తూ దేశంలోని ప్రజలు 1947 కి ముందు బ్రిటిష్ వారి పరిపాలనలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని స్వతంత్రం కోసం అనేకమంది సైనికులు స్వతంత్ర సమరయోధులు ప్రాణాలర్పిస్తే నేడు స్వేచ్ఛగా జీవనం గడుపుతున్నట్లు విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. స్వాతంత్ర దినోత్సవానికి ముందుగానే జూలై 22న జాతీయ జెండాను రూపకల్పన చేసి ఆమోదించిన సందర్భంగా ప్రతి సంవత్సరం జూలై 22ను జాతీయ జెండా పండుగ నిర్వహించుకుంటామని, దేశం కోసం పాటుపడతామని విద్యార్థులు తెలిపారు. అనంతరం చిన్నారులు చేసిన నృత్యాలు అందరిలో దేశభక్తిని నింపడంతో పాటు మన జెండా ప్రాధాన్యత తెలిపే క్రమంలో ఉపన్యాసాలు కొనసాగాయి.

# వీలైనంత త్వరగా పూర్తి స్థాయిలో భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ సదుపాయం కల్పిస్తాం

**–కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి**

**హయత్ నగర్ జులై 22 (తెలంగాణ పత్రిక ):** –హయత్ నగర్ డివిజన్లోని దుర్గా నగర్ కాలనీవాసుల విజ్ఞప్తి మెరకు స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ మంగళవారం కాలనీలో పర్యటించారు.ఈ సందర్భంగా కాలనీవాసులు కాలనీలో పూర్తి స్థాయి లో భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ నిర్మాణానికి



కార్పొరేటర్ కి విజ్ఞప్తి చైయడంతో వారు మాట్లాడుతూ దుర్గా నగర్ లో పూర్తి స్థాయిలో భూగర్భ డ్రైనేజ్ నిర్మాణానికి ఎస్టిమేషన్స్ రూపొందించినప్పటికీ నిధుల కొరత వల్ల దశలవారీగా భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని,వీలైనంత త్వరగా పూర్తి స్థాయిలో డ్రైనేజ్ సదుపాయం ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇవ్వడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందూరులో రోడ్డెక్కి బౌద్ధుల నిరసన

**- ధర్మ రక్షణ, హక్కుల సాధన కోసం పోరాటం**
**- దేశవ్యాప్తంగా బౌద్ధులు శాంతియుత ఉద్యమం చేయాలని బిక్షు భంతె బుద్ధ గోశ్ పిలుపు**
**- 10 రోజుల పాటు శ్రామణేర్ శిబిరం**




**తెలంగాణ పత్రిక - నిజామాబాద్ బ్యూరో :** బుద్ధుడు జ్ఞానోదయం పొందిన పవిత్ర ధర్మభూమి బోద్ గయా.. కానీ అదే భూమిలో బౌద్ధులు పరాయివారిలా ఉండాల్సి వస్తోందని ఇది సనాతన ధర్మానికి, భారత రాజ్యాంగానికి, బౌద్ధ ధర్మానికి పూర్తి విరుద్ధమని పూజ్య భిక్షు భంతే బుద్ధ గోష్ అన్నారు. బోధ్ గయాలో బుద్ధుని జ్ఞానోదయ స్థలమైన మహాబోధి మహావిహార్ పూర్తిగా బౌద్ధుల నియంత్రణలోకి తీసుకురావాలనే లక్ష్యంతో, దేశవ్యాప్తంగా బౌద్ధులు ఒక గొప్ప చారిత్రాత్మక ఉద్యమం చేస్తున్నారు.. ఈ ఉద్యమంలో భాగంగా నిజామాబాద్ లో పూజ్య భిక్షు భంతే బుద్ధగోష్ ఆధ్వర్యంలో 10 రోజుల శ్రామణేర్ శిబిరం శాంతియుత ధర్నా ప్రదర్శన నిర్వహిస్తున్నారు.. బీటి ఆక్ట్ 1949 అనేది బీహార్ ప్రభుత్వం రూపొందించిన చట్టమని బుద్ధ గోశ్ ఈ సందర్భంగాగుర్తు చేశారు. ఈ చట్టం ప్రకారం మహాబోధి మందిరాన్ని నిర్వహించేందుకు ఏర్పాటు చేసిన ట్రస్టు బోర్డులో బౌద్ధులు మెజారిటీలో ఉండకూడదు అన్న నిబంధన ఉందనీ చెప్పారు. దీంతో ప్రపంచ బౌద్ధ సంస్కృతి కేంద్రమైన ఈ స్థలంపై బౌద్ధులకు పూర్తి హక్కు ఉండకపోవడం వల్ల, ఇది ఒక విధమైన ధార్మిక అన్యాయంగా నిలుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేయడమంటే బౌద్ధుల ఆత్మగౌరవాన్ని, హక్కులను తిరిగి తీసుకునే యుద్ధమని వ్యాఖ్యానించారు.. బుద్ధుడు సమానత్వాన్ని బోధించాడు. కానీ బోధ్ గయాలో బౌద్ధులే అన్యాయంగా అణచి వేయబడ్డారని ఆవేదన చెందుతున్నారు.. వేలాది సంవత్సరాల నుంచి బౌద్ధ ధర్మానికి జీవం లాంటి స్థలాన్ని, బౌద్ధులు నడిపించలేకపోవడం, ఒక జాతిగా హక్కుల కోసం పోరాడాల్సిన పరిస్థితి ఎంత బాధాకరమని పేర్కొన్నారు. ఇది కేవలం శిబిరం కాదు, ధర్మ రక్షణ యాత్ర అని అన్నారు. ఈ కార్యక్రమంలో ది బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కంబ్లె దేవిదాస్ ప్రధాన కార్యదర్శి దయానంద సోలంకి కోశాధికారి సంజయ్ గంగానే ఉపాధ్యక్షులు వాగ్మా రే అంతేశ్వర్, అశోక్ భగ్యవాన్. గౌతమ్ కంబ్లె తో పాటు బౌద్ధ మతస్తుల పెద్దలు పాల్గొన్నారు...

Editor, Printer, Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1, Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar-500001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdi and Dist: Karimnagar-505001, Telangana State. Editor: B.VENKATESHAM, Cell: 8341110 143

# బీసీల రిజర్వేషన్ పై బీజేపీ కుట్ర..!

**42 శాతం బిసి రిజర్వేషన్ సాధ్యమే.!!**
**బీసీలపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి నిజస్వరూపం బయటపడింది.**
**పొన్నం ప్రభాకర్, రాష్ట్ర రవాణా మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రి**



బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు పై మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం తీవ్రస్థాయిలో మండిపడ్డారు.తెలంగాణ బిజెపి అధ్యక్షుడు మరోసారి తన అసలు నిజ స్వరూపాన్ని బయటపెట్టాడనిబీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ 9 వ షెడ్యూల్ లో చేర్చడం అసాధ్యం అంటున్నారని,బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధ్యమే..!గతంలో పక్క రాష్ట్రం తమిళనాడు లో జరిగిందని మంత్రి గుర్తు చేశారు.తెలంగాణ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బిజెపి ఎంపీలు రాజీనామా చేయాలని,ఎందుకు రిజర్వేషన్లు అమలు కావో చూస్తామని,లేదా దీనిని సాధించి పెట్టండని,సుప్రీంకోర్టు లో ఇందిరా సహానీ కేసులో స్పష్టంగా చెప్పారని,రాష్ట్రాల దగ్గర ప్రామాణికమైన సమాచారం ఉంటే ఎంపెరికల్ డేటా ఉంటే ఆ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవచ్చని చెప్పారు.అందుకే రాష్ట్ర ప్రభుత్వం సర్వే చేసి కేబినెట్ ఆమోదం శాసన సభ ఆమోదం , గవర్నర్ ఆమోదంతో ఢిల్లీలో ఉందని, దీనిపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలనితప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉంది బరబర్ రిజర్వేషన్లు అధికారికంగా అమలు చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.మళ్ళీ మీ యొక్క వక్ర బుద్ధిని బీసీ ల పట్ల కుట్రను బయటపెట్టారని, తెలంగాణ లోని అన్ని బీసీ వర్గాలు, కుల సంఘాలు బీజేపీ నిజస్వరూపాన్ని గమనించి రినర్వేషన్లు ప్రక్రియను కాపాడుకునే దానిలో ముందుండాలని కోరుతున్నానని,బీజేపీ కేంద్ర ప్రభుత్వం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు తప్పకుండా 9 వ షెడ్యూల్ లో చేర్చాల్సిందే అని తేల్చి చెప్పారు.మా వర్గాలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోం అని మంత్రి హెచ్చరించారు.

# ఇల్లంతకుంట లో 50 పడకల ఆస్పత్రి నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

**నూతన రేషన్ కార్డుల పంపిణీ....**
**పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం కింద వంట గ్యాస్ సిలిండర్ల పంపిణీ.**





**ఇల్లంతకుంట జూలై 22 తెలంగాణ పత్రిక:**ప్రజలకు అందుబాటులో సర్కార్ వైద్యాన్ని ఉండాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ విధానమని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలో 12 కోట్లతో చేపట్టిన 50 పడకల ఆస్పత్రి నిర్మాణానికి మంగళవారం భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ . కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు వైద్యపరంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని 50 పడకల ఆస్పత్రి కోసం గట్టి కృషి చేశామన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రానికి ఇల్లంతకుంట మండలంలో దూరంగా ఉండటంతో మెరుగైన వైద్యం పొందడంలో ఈ మండల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, 50 పడకలతో ఆస్పత్రిని నిర్మిస్తే ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందనే ఉద్దేశంతో రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకు వెళ్లినప్పుడు సానుకూలంగా స్పందించారన్నారు. ఆస్పత్రి నిర్మాణానికి 12 కోట్ల రూపాయలు, ఆస్పత్రిలో వైద్య పరికరాలు, ఇతర సౌకర్యాల కల్పనకు 5.50 లక్షలు వెరసి 17.50 కోట్ల రూపాయలు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. త్వరలోనే ఆర్థికపరమైన అనుమతులు పొంది నిర్మాణ పనులు వేగవంతం చేస్తామని,వచ్చే సంవత్సరం జూలై మాసంలో నూతన వైద్యశాలను ప్రజల కోసం అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన స్పష్టం చేశారు.రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రితోనే ఈ వైద్యశాలకు ప్రారంభోత్సవం చేయిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి చెప్పారు.50 పడకల ఆస్పత్రి నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహకరించిన మంత్రి దామోదర్ రాజనర్సింహకు, ఆశాఖ ఉన్నతాధికారులకు నియోజవర్గ ప్రజల పక్షాన ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.ఇల్లంతకుంట మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇల్లంతకుంట మండలానికి తొలి దశలో 235 కార్డులు, రెండో దశలో 652 కార్డులు వెరసి 887 కొత్త రేషన్ కార్డులు మంజూరైనట్టు వివరించారు. అంతేకాకుండా 2593 మంది పేర్లను కొత్త రేషన్ కార్డులో చేర్చడం జరిగిందన్నారు. కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ నిరంతరం జరుగుతున్నందున కార్డు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వకుండా ప్రజలను పరేషాన్ చేశారన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాకనే కొత్త రేషన్ కార్డులను ఇస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వివరించారు.సిలిండర్ల పంపిణీ ఇల్లంతకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం కింద వంట గ్యాస్ సిలిండర్లను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేశ్వర్లు, డీఆర్డీవో శేషాద్రి, ఇల్లంతకుంట తహసీల్దార్ ఎంఏ ఫారుఖ్, మండల అభివృద్ధి అధికారి వై.శశికళ, ఐకేపీ ఏపీఎం కట్ట వాణిశ్రీ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె అయిలయ్య యాదవ్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి, పార్టీ నాయకులు ఐరెడ్డి మహేందర్ రెడ్డి, పసుల వెంకటి, పాశం రాజేందర్ రెడ్డి, ఎనగందుల ప్రసాద్, చిట్టి ఆనంద్ రెడ్డి, మాతంగి అనిల్, ఆకుల సత్యం, టీ.వీరేశం, యాదవ రెడ్డి, పల్లె రాజశేఖర్, తీగల పుష్పలత, కె. మల్లేశం, బొల్లవేణి రామేశ్వర్లు, వంచ మల్లారెడ్డి ,ఎండీ సలీం, పల్లె కమలాకర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, సత్యారెడ్డి, కె.నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు సరస్వతి నిలయాలు.నిరుద్యోగ యువత అన్ని రకాల పుస్తకాలు చదివి ఉద్యోగ అవకాశాలు.మంత్రి సీతక్క.







**ఏటూరునాగారం(ములుగు)జులై22 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**నిరుద్యోగ యువతీ యువకులు జ్ఞానాన్ని పెంపొందించుకొని ఉద్యోగ అవకాశాలు పొందేందుకు గ్రంథాలయాలు ఎంతగానో దోహద పడతాయని, గ్రంథాలయాలు సరస్వతి నిలయాలని రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.మంగళవారం రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్, ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, అదనపు కలెక్టర్ మహేందర్ జీల తో కలిసి జిల్లా కేంద్రంలో 25 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన జిల్లా గ్రంథాలయ భవనం ను, లైబ్రరీ బిల్డింగ్ లోపల 16.50 లక్షలతో గ్రౌండ్ లెవెలింగ్, కొత్తగా నిర్మించిన టాయిలెట్ బ్లాక్, కాంపౌండ్ వాల్ ను మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి కూడు, గూడు, గుడ్డ ఎంత ముఖ్యమో జ్ఞానం పెంపొందించుకోవడం అంతే ముఖ్యని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయానికి చేరుకొని పుస్తక పఠన చేసుకునే అలవాటు అలవర్చుకోవాలని సూచించారు. ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు పొందేందుకు విద్యాలయాలు, లైబ్రరీలు ఎంతగానో దోహదపడతాయని, జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో ఆరుబయట పుస్తక పఠనం చేయడానికి 10 లక్షల రూపాయలతో పలు రకాల చెట్లను పెంచడం, సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టుట జరుగుతుందని తెలిపారు. ములుగు జిల్లాలు అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగిందని, జిల్లా కేంద్రంలోని రోడ్లను విస్తరణ పరచడానికి చర్యలు తీసుకోవడం తో పాటు కోటి రూపాయలతో కూరగాయల మార్కెట్ ఆధునికరణ పనులను త్వరతగతిన పూర్తి చేస్తామని తెలిపారు. గ్రంథాలయాలలో పుస్తక పఠన చేసి ఉద్యోగాలు పొందిన ప్రతి ఒక్కరు ఏదైనా ఒక రూపంలో సహకరించి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చెయ్యాలని, పోటీ పరీక్షల సమయంలో మధ్యాహ్న భోజనం అందించడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నిరుద్యోగులు నైపుణ్యంపెంపొందించుకోవడానికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమం కొనసాగుతున్నదని, ఇప్పటికే ఒక ఐటీ రంగం ములుగులో ఏర్పాటు కాగా మరో రెండు ఐటి రంగాలను ఏర్పాటు చేయడానికి నాలుగు కోట్ల రూపాయలతో భవన నిర్మాణాలను పూర్తి చేస్తామని అన్నారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాల వివరాలు పర్యాటకులు తెలిసే విధంగా జిల్లా కేంద్రానికి సమీపంలోని గట్టమ్మ వద్ద జంక్షన్ ఏర్పాటు చేసి పొందుపరిస్తామని, ములుగును ప్రేమిస్తున్నా అనే నినాదాన్ని వెలుగులోకి తేవడం జరుగుతుందని అన్నారు. జిల్లా కేంద్రంలో నూతన హంగులతో ఏర్పాటు చేయనున్న నూతన బస్టాండ్ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని, పలు రకాల అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కోరారు.ఈ సమావేశం లో పాల్గొన్న రియాజ్ మాట్లాడుతూ పుస్తక పఠన ద్వారానే ప్రతి ఒక్కరికి అన్నివిషయాలుతెలుస్తాయని, ములుగు జిల్లా అటవీ ప్రాంతం, పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందడానికి మంత్రి సీతక్క తీసుకున్న చర్యలు ఎంతో గొప్పవని అన్నారు. ఎంతో చరిత్ర కలిగిన ములుగు జిల్లా నేడు ఇంత అభివృద్ధి చెందడానికి విద్యనే కారణమని అన్నారు.అనంతరం జిల్లా కేంద్రం లో డి సి సి బ్యాంకు ములుగు బ్రాంచి నూతన ప్రాంగణ ప్రవేశం ను తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు(టెస్కాబ్) చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి యం.అలివేలు, మున్సిపల్ కమిషనర్ సంపత్, డి సి ఓ సర్దార్ సింగ్, డీసీసీబ్యాంక్ మేనేజర్ ఇంజపెల్లి తిరుపతి, తహసిల్దార్ విజయ భాస్కర్, డీసీసీబ్యాంక్ పాలక వర్గ సభ్యులు మాదుగుల రమేష్, పోలేపాక శ్రీనివాస్, కక్కిరాల హరిప్రసాద్, దొంగల రమేష్,కొండ నరేందర్, లోకల్ పాక్స్ చైర్మన్స్బొక్క సత్తి రెడ్డి,కాసర్ల కుమార స్వామి,పన్నాల ఎల్లారెడ్డి, డీసీసీబ్యాంక్ ఆఫీసర్స్బ్యాంక్ సీఈఓ ఎండి వజీర్ సుల్తాన్,డిజిఎం జంపాల అశోక్, గంప స్రవంతి, బ్రాంచ్ సిబ్బంది అసిస్టెంట్ మేనేజర్ బాలకృష్ణ,వివిధ శాఖల అధికారులు, గ్రంథాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ ఎస్ నిఖిల్ , గ్రంథ పాలకులు బి సమ్మక్క, ప్రజా ప్రతినిధులు, యువత, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు మండల కేంద్రంలో జూనియర్ సివిల్ కోర్టును ఏర్పాటు చేయండి

**కేంద్ర ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ కు వినతిపత్రం అందజేత**



**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జులై 22. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-** మహబూబాబాద్ జిల్లా, ఏజెన్సీ ప్రాంతాల మండలాలైన గంగారం, కొత్తగూడా, గూడూరు మండలాలకు, గూడూరు మండల కేంద్రంగా, జూనియర్ సివిల్ కోర్టును ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, జాతీయ ఎస్టి కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ కు, గూడూరు మాజీ ఎంపీపీ చెల్పూరి వెంకన్న, గూడూరు మాజీ సర్పంచ్ వాంకుడోత్ మోతిలాల్, హెల్త్ అసిస్టెంట్ భూక్య వెంకన్న, న్యాయవాది భూక్య సురేష్ నాయక్, నవతెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బానోతు రామన్న నాయక్ లు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా న్యాయవాది భూక్య సురేష్ నాయక్ మాట్లాడుతూ... ఏజెన్సీ మండలాలైన గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాలకు చెందిన, వివిధ కేసులు మహబూబాబాద్ జిల్లా కోర్టులో దాదాపుగా 2000 పైగా కేసులు నడుస్తున్నాయని, గంగారం,కొత్తగూడా మండలాల ప్రజలు మహబూబాబాద్ జిల్లా కోర్టుకు రావాలంటే 100 కిలోమీటర్ లు రావాల్సి ఉంటుందని, ఏజెన్సీ మండలాలైన గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాలను కలుపుకొని, గూడూరు మండల కేంద్రంలో జూనియర్ సివిల్ కోర్టును ఏర్పాటు చేయాలని, కేంద్ర న్యాయశాఖ, రాష్ట్ర హైకోర్టు రిజిస్ట్రీ ద్వారా, మండల కేంద్రంలో జూనియర్ సివిల్ కోర్టును ఏర్పాటు చేసే దిశగా కృషి చేయాలని, కేంద్ర ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ను కోరారు.

# మొహమ్మద్ తాజుద్దీన్ ని సన్మానించిన టీజీఐడీసీ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్



**జహీరాబాద్ ప్రతినిధి జులై 22(తెలంగాణ పత్రిక):**జహీరాబాద్ మండల్ గోవింద్ పూర్ గ్రామానికి చెందిన మొహమ్మద్ తాజుద్దీన్ వారి కుటుంబ సభ్యులతో మక్కా కు వెళు న్న సందర్భంగా వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వారికి ఘనంగా సన్మానించిన టీజీఐడీసీ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ముస్లిం జీవితంలో ఒక్కసారైనా ఉమ్రా యాత్ర చేయడం ప్రతి ముస్లిం ఆచరించాల్సిన పవిత్ర విధుల్లో ఒకటని అన్నారు ఈ కార్యక్రమంలో వారితో పాటు కుతుబుద్దిన్ జాంగిర్ మోతిరామ్ రాములు నేత శ్రీకాంత్ రెడ్డి అరుణ్ కుమార్ బాసిత్ బిజీ సందీప్ బాల్ రెడ్డి తదితరులు ఉన్నారుద

# యూరియా కోసం రైతులు ఆందోళన చెందవద్దు

**జిల్లా వ్యవసాయ ఇంచార్జి అధికారి అజ్మీర శ్రీనివాస్**



**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జులై 22. తెలంగాణ పత్రిక ప్రతినిధి):-** మహబూబాబాద్ జిల్లా, మంగళవారం రోజున గూడూరు మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గూడూరుకు 40 టన్నుల యూరియా, అదేవిధంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అప్పరాజు పల్లికి 20టన్నుల యూరియా, మొత్తం కలిపి మన మండలానికి 60 టన్నుల యూరియా మంగళవారం రోజున సరఫరా చేశారు. రోజువారీగా సెంటర్లకు యూరియా వస్తుందని, రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని, కృత్రిమ కొరత సృష్టించవద్దని అందరికీ యూరియా బస్తాలు అందుబాటులో ఉంటాయని జిల్లా వ్యవసాయ ఇంచార్జి అధికారి అజ్మీరా శ్రీనివాస్ తెలిపారు . రైతులు మోతాదుకు మించి యూరియా వాడకూడదని, అలాగే యూరియా బస్తాలు నిలువ ఉంచుకోకూడదని ఇంచార్జ్ జిల్లా వ్యవసాయ అధికారి అజ్మీరా శ్రీనివాస్, గూడూరు మండల వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ మాలిక్ ఒక ప్రకటనలో తెలిపారు.

# నేతాజీ నగర్ లో ఘనంగా శీత్ల భవాని వేడుకలు..!

**సాంప్రదాయ పద్ధతిలో దేవతను పూజించిన గిరిజనులు.**



**హుస్నాబాద్, జూలై 22 (తెలంగాణ పత్రిక):**హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలోని నేతాజీ నగర్ కాలనీ లో నివాసముంటున్న గిరిజనులు శీతల భవాని వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో గిరిజనులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించే సిత్లా భవాని దేవతను సాంప్రదాయ పద్ధతిలో నైవేద్యం బోనం సమర్పించి మొక్కులు చెల్లించు కున్నారు. ఈ సందర్భంగా స్థానిక మాజీ కౌన్సిలర్ కొంకటి నళిని దేవి మాట్లాడుతూ గిరిజనుల సాంప్రదాయ పద్ధతులు చాలా బాగున్నాయని, వారు చేసుకునే పండుగలలో సీత్లా భవాని ఒకటని పాడిపంటలు సమృద్ధిగా పండి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఉద్దేశంతోటి ఈ పండుగను జరుపుకోవడం సంతోషంగా ఉందని ఆమె తెలిపారు.ఈ వేడుకలలో ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్ కొంకటి నళిని రవీందర్, కాంగ్రెస్ నాయకులు చిన్నవేని విద్యాసాగర్, కాలనీ గిరిజనుల నాయకులు తిరుపతి నాయక్, రాజు నాయక్, శ్రీనివాస్ నాయక్, బాలు నాయక్, గిరిజన మహిళలు, కుటుంబ సభ్యులు,చిన్న పిల్లలు పెద్దలు అందరూ పాల్గొన్నారు.

# ప్రవేశాలకు అవకాశం



**గుండాల తెలంగాణ పత్రిక:** గుండాల మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల నందు2025–26 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం లో 15,ఆరవ తరగతి నందు12 ప్రవేశాలకు అవకా శం కలదని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్.విజయలక్ష్మి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని ఆసక్తిగల విద్యార్థులు, మండలంలోని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రవేశాలకు కస్తూర్బా గాంధీ పాఠశాల నందు సంప్రదించాలని అన్నారు.

# అర్షద్ జమాను పరామర్శించిన టీజీఐడీసీ మాజీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్



**జహీరాబాద్ ప్రతినిధి జులై 22(తెలంగాణ పత్రిక)జహీరాబాద్ నియోజకవర్గం:**మొగుడంపల్లి మండల్ మాడిగి గ్రామానికి చెందిన హర్షద్ జమ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలే ఆసుపత్రిలో చికిత్స పొంది కోలుకున్న సందర్భంగా టీజీఐడీసీ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ ఈరోజు జహీరాబాద్ పట్టణంలోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ కుతుబుద్దీన్ మాజీ కౌన్సిలర్లు జాంగిర్ మోతిరామ్ రాములు నేత రంగ అరుణ్ కుమార్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి బాసిత్ బిజీ సందీప్ తదితరులు ఉన్నారు

# ప్రవాసి ప్రజావాణిలో ఫిర్యాదు దుబాయిలో అక్రమంగా కేసులు పెట్టారని కుటుంబ సభ్యుల ఆవేదన




**గొల్లపల్లి జూన్ 22తెలంగాణ పత్రిక :**దుబాయ్ లో బ్యాంకు ఖాతా లో ఇల్లీగల్ మనీ ట్రాన్సాక్షన్ కేసులో చిక్కుక్కున్న గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన నా భర్త కడ మల్లేష్ ను ఇంటికి రప్పించాలని కోరుతూ మహాత్మా జ్యోతిబాపులే ప్రజాభవన్ ప్రజావాణి హైదరాబాద్ లో నిర్వహిస్తున్న ప్రజావాణి లో మంగళవారం ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డికి మల్లేష్ బార్య సరిత,తల్లి భూమక్క పిర్యాదు చేశారు.ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ నా భర్త మల్లేష్ ఎలాంటి నేరం చేయకున్నా దుబాయ్ లో అక్రమంగా కేసు నమోదు చేశారని 9900 దరమ్స్ డబ్బులు చెల్లించటంతో పాటు కోర్టు జైలు శిక్ష ఖరారు చేసిందని కూలీ పని చేసుకునే తమ వద్ద అంత డబ్బు లేదని ఐదు నెలలుగా పని లేకపోవడంతో తినటానికి తిండి లేక ఆరోగ్యం బాగాలేక బాధపడుతున్నాడని ఇంటి వద్ద పిల్లలు నాన్నా అని ఏడుస్తున్నారని ప్రభుత్వం ఆదుకుని తన భర్తను ఇంటికి రప్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# కన్నాయిగూడెం ఆశ్రమ పాఠశాలలలో వైద్య శిబిరం డాక్టర్ అభినవ్




**ఏటూరునాగారం(ములుగు) జులై22 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**జిల్లా కలెక్టర్,ఐటిడిఎ పిఓ ఆదేశాల మేరకు మరియు తెలియజేసిన షెడ్యూల్ ప్రకారం, కన్నాయిగూడెం మండల పరిధిలోని రెండు ఆశ్రమ పాఠశాలల్లో వైద్యాధికారి డాక్టర్ అభినవ్ ఆధ్వర్యంలో,ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరిగినది. 1.ఆశ్రమ పాఠశాల కన్నాయిగూడెం 2.ఏయూపీఎస్ తుపాకులగూడెం. జ్వర పీడితులపై ఆరా తీసి జ్వరంతో బాధపడుతున్న విద్యార్థులకు ఆర్డీటీ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసి,ఇతర చిన్న చిన్న జబ్బులకుచికిత్సఅందించాం. విద్యార్థులు వంట చేసే ప్రాంతాలు మరియు హాస్టళ్లను కూడా పరిశీలించడం అయినది మరియు వంట చేసే ప్రదేశాలలో సురక్షితమైన మరియు పరిశుభ్రత విధానాలను నిర్వహించాలని ఆదేశించి మరియు వ్యాధి కారకం ద్వారా సంక్రమించే వ్యాధి జాగ్రత్తలు మరియు భద్రతా చర్యల గురించి మరియు సరైన చేతులు కడుక్కోవడానికి విద్యార్థులకు అవగాహన కల్పించారు. హెల్త్ ఎడ్యుకేటర్ సుజాత, ఏహెచ్ఎస్ ప్రిన్సిపాల్ కృష్ణప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఎంసీహెచ్ స్టాఫ్ నర్సు మంజుల, ఏఎన్ఎంలు కవిత, సబిత, ఆశావర్కర్లు, ఇతర పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించాలి



**నర్సంపేట జులై 22 తెలంగాణ పత్రిక:** దుగ్గొండి మండల అధ్యక్షులు చింత కుమారస్వామి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రతినిత్యం కల్పించాలని తాహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. సాధన కమిటీ ప్రతినిధులు. వికలాంగులు కూడా సమాజంలో సమాన పరులే దేశ నిర్మాణంలో కీలక భాగస్వాములు అయినప్పటికీ స్థానిక సంస్థలలో ప్రాతినిధ్యం లేకపోవడం బాధాకరం వికలాంగుల హక్కుల చట్టం 2016 ఐక్యరాజ్యసమితి వికలాంగుల హక్కుల చట్టం లోని మార్గదర్శకాల ప్రకారం గ్రామపంచాయతీలు మండల పరిషత్తులు జిల్లా పరిషత్తులు పురపాలక సంస్థలు మున్సిపల్ కార్పొరేషన్ల వంటి స్థానిక సంస్థల నామినేటెడ్ పదవుల్లో అర్హులైన వికలాంగులను నియమించాలి.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో సుమారు 20 లక్షల వికలాంగులు ఉన్నారు వీరితో పాటు వారి కుటుంబాలను కలుపుకొని 20 లక్షల పైగా జనాభా ఉంటుంది కానీ రాజకీయంగా స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం లేకపోవడం వలన చట్టాల అమలు సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందే అవకాశాలు తక్కువగా ఉన్నాయి కావున తమరు ప్రస్తుతం జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగానే వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించే విధంగా తగిన మార్గదర్శకాలను రూపొందించేలా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసి వికలాంగులకు తోడ్పాటు అందించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము ఈ కార్యక్రమంలో బి దిలీప్ ప్రధాన కార్యదర్శి జి రామారావు మండల నాయకులు చింత కుమారస్వామి వికలాంగుల హక్కుల జాతీయ వేదిక దుగ్గొండి మండల అధ్యక్షులు చంద్రయ్య రవి పాల్గొన్నారు

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డుల పంపిణీ: తహసిల్దార్ సత్యనారాయణ



**ఎల్లారెడ్డి, జులై22(తెలంగాణ పత్రిక ):**అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సదాశివ నగర్ మండల తహసిల్దార్ సత్యనారాయణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం విధివిధానాలపై ఎంపీడీఓ సంతోష్ కుమార్ తో కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ...అర్హులైన పేదవారికి ఆహార భద్రత కల్పించి,ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ప్రతి లబ్ధిదారుడు రేషన్ కార్డును భద్రపర చుకోవాలని,ప్రతి సంక్షేమ పథకానికి ఇది ఉపయోగంగా ఉంటుందని తెలిపారు.మండలానికి సుమారుగా 2772 కార్డు మంజూరు కావడం జరిగిందని అన్నారు.కార్యక్రమంలో నాయబ్ తహసిల్దార్ తిరుపతి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డుల పంపిణీ!

### కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు:దేవిసింగ్



**ఎల్లారెడ్డి, జులై22(తెలంగాణ పత్రిక ):**రాష్ట్రం లోని ప్రతి పేదవాడికి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని గాంధారి మండలం వెంకటాపూర్ తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు దేవిసింగ్ తెలిపారు. మంగళ వారం గ్రామంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా దేవిసింగ్ మాట్లాడుతూ.. కొత్త రేషన్ కార్డుల కోసం సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న పేదలకు మేం ఆశ చూపించాం.ప్రతి అర్హునికి కార్డు మంజూరు చేసి,సన్న బియ్యం ద్వారా వారి కడుపు నింపాలన్నదే మా లక్ష్యం,అని చెప్పారు.గతంలో రేషన్ ద్వారా వచ్చిన నాణ్యతలేని బియ్యం దళారుల చేతిలో పోయేదని,ఇప్పుడు ప్రతి పైసా నిజమైన లబ్ధిదారులకే ఉపయోగపడేలా ప్రభుత్వం వ్యవస్థను మెరుగుపరిస్తోందన్నారు.

# జిల్లా కలెక్టర్ వి జితీస్ పటేల్ ని మర్యాదగా పూర్వకంగా కలిసిన

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు



**కొత్తగూడెం ఆర్ సి జూలై 22 (తెలంగాణ పత్రిక ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కలెక్టరేట్ లో. జిల్లా కలెక్టర్ జితేస్ వి పటేల్ ను మర్యాదపూర్వకంగా కలిసి. జిల్లాలో గంధాలయ లయాలను అనుసంధా నం చేసే విధంగా. చర్యలు తీసుకోవాలని. ఎక్కడైతే జిల్లాలో గ్రంథాలయాలు. సొంత భవనం లేక. ఉన్నాయో వాటిని పరిశీలించి. గ్రంథాలను పక్క భవనాలు నిర్మించాలని. కలెక్టర్ గారితో చర్చించడం జరిగింది. జిల్లా గ్రంథాలయాలను నా వంతు సాయి శక్తుల. పనిచేసి అభివృద్ధి చేస్తానని. జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఫస్ట్ డే వీరబాబు అన్నారు.

# అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలి

### రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.




**ఏటూరునాగారం(ములుగు)జులై22 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**మంగళవారం ఉదయం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావు, వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు ,విభాగాధిపతులతో అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ములుగు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూభారతి, వివిధ రెసిడెన్షియల్ స్కూళ్లలో భోజన, మౌలిక వసతుల ఏర్పాటు, వనమహోత్సవంలో మొక్కలు నాటడడం, మహాలక్ష్మి పథకం తదితర అంశాలపై సమీక్ష చేశారు. రాష్ట్ర మంత్రులు వివిధ అంశాల వారీగా జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు కలెక్టర్లు, అధికారులు నిర్విరామంగా కృషి చేయాలని తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఈ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని, క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్లు, అధికారులు ముఖ్య పాత్ర పోషించాలని, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఎన్నో పథకాల ఫలితాలను వారికి అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, దానికగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని మంత్రులు స్పష్టం చేశారు. సంక్షేమ హాస్టళ్లలో నాణ్యమైన భోజనం సరఫర, రాష్ట్ర ముఖ్యమంత్రిఆదేశాలకనుగుణం సాంఘిక, బిసి, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, హాస్టళ్లలో నిర్వాహణపై ఎప్పుటికప్పుడు తనిఖీలు నిర్వహించి వారంలో ఒక్కరోజు అధికారులందరూ ఆ హాస్టళ్లలో బస చేయాలని కలెక్టర్లను మంత్రులు ఆదేశించారు. ఈ సందర్భం గా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లకు వీటి నిర్వాహణపై పలు సూచనలు చేశారు. పెంచిన డ్మైట్ ఛార్జీలకు అనుగుణంగా నాణ్యమైన భోజన వసతి కల్పించాలని ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని, వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రావొద్దని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమారులు జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. హాస్టళ్ల ప్రాంగణాల్లో పచ్చదనం పరిశుభ్రతల్లో భాగంగా శానిటేషన్‌ను చేపట్టాలని, అన్ని జిల్లాల్లో ఎగ్ టెండర్స్ ప్రక్రియను త్వరలో పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో నెలకోసారి పేరెంట్స్ కమిటీ మీటింగ్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఇప్పటి వరకు 200 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని, ఈ సందర్భంగా 97 బస్సు డిపోలు, 321 బస్‌స్టేషన్లలో వేడుకలను నిర్వహించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ప్రగతి సాధించాలి. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ లక్ష్యాల మేరకు అర్హుల్కెన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార,పౌరసంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణంలో ఇసుక కొరత లేకుండా కలెక్టర్లు తగు చర్యలు తీసుకోవాలని, ఇసుకరవాణాలోలబ్ధిదారుడినికి ఉచితంగా అందజేయాలని, ఇసుక రవాణా విషయంలో లబ్ధిదారునికి ఎలాంటి భారం కలుగకుండా చూడాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. ప్రతి వారం దీనిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రగతిని సమీక్షిస్తానని మంత్రి తెలిపారు. భూభారతిలో నమోద్కెన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్లను ఆదేశించారు. నిబంధనలకు అనుగుణంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో విరివి గా మొక్కలు నాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్య కార్యదర్శులు నదీమ్, ఎన్, శ్రీధర్, దానకిషోర్, నవీన్‌మిట్టల్, యోగితారాణా, క్రిస్టినా చొంగ్తూ, కార్యదర్శులు లోకేశ్‌కుమార్, జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్, విపి గౌతమ్, పిసిసిఎఫ్ సువర్ణ, ఇ.శ్రీధర్, సృజన, ఇతర అధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సమీక్ష సమావేశం నిర్వహించారు. భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. రెండు రోజులకు ఒకసారి మండలాల వారీగా ఈ అంశంపై సమీక్షిస్తానని తెలిపారు. ప్రభుత్వ వసతి గృహాల అన్ని హాస్టళ్లను తప్పక సందర్శించాలని ఆదేశించారు. అక్కడ భోజనం, వసతులు, పారిశుద్ధ్యం, హెల్త్ చెకప్ వంటి అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు. కచ్చితంగా నెలకు ఒకసారి ప్రతి హాస్టల్లో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మున్సిపల్, అన్ని శాఖల అధికారులు వన మహోత్సవం కార్యక్రమం పై దృష్టి పెట్టాలని, క్షేత్రస్థాయిలో విరివిగా మొక్కలు నాటాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్ , డి ఎం అండ్ హెచ్ ఓ గోపాల్ రావు, ఎస్సీ కార్పొరేషన్ ఈ డి తుల రవి, విద్య శాఖ అధికారి చంద్ర కళ, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మణ్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏడాదిన్నర కాలంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేశాము

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు



**ఏటూరునాగారం(ములుగు) జులై22 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**మంగళవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ సిహెచ్. ప్రియాంక, ముఖ్యమంత్రి ప్రజాసంబంధాల అధికారి జి.మల్సూర్ లతో కలిసి అన్ని జిల్లాల జిల్లా పౌర సంబంధాల అధికారు లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం కొండంత అభివృద్ధి చేసింది,కానీ గోరంత కూడా చెప్పుకోలేకపోతున్నామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏడాదిన్నర కాలంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తూ ముందుకు సాగుతున్న ప్పటికీ సరిగ్గా ప్రచారం రావడంలేదని, క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లలేక పోతున్నామని తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో చెయ్యనివాటిని చేసినట్లుగా గ్లోబెల్ ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టిందని, నేడు ప్రతిపక్షంలో ఉండి కూడా ప్రజల కళ్లకు గంతలు కడుతూ గ్లోబల్ ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వం చేసినదాన్ని కూడా పూర్తిగాచెప్పుకోలేక పోతున్నామని అన్నారు. క్షేత్రస్థాయిలో డిపిఆర్వోలు ప్రభుత్వ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన సూచించారు. మంచిగా పని చేసిన అధికారులను అభినందిస్తామని, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ప్రభుత్వం చేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత సమాచార శాఖల అధికారులపై ఉందని తెలిపారు. ప్రధాన కార్యాలయ అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో డిపిఆర్వోలకు ఆదేశాలు ఇస్తూ సమన్వయం చేయాలని ఆదేశించారు. ఈ వీడియో సమావేశంలో రాష్ట్ర స్థాయి అధికారులు ఆర్జేడీ జగన్, అన్ని జిల్లాల డిపిఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాలలో క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు




**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూలై 22 :**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల,లింగన్నపేట గ్రామాలలోని పీహెచ్ సీ ఆరోగ్య కేంద్రాలలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో క్షయ వ్యాధి పై అవగాహన టి.బి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు టి.బి సూపర్వైజర్ ( ఎస్ టి ఎస్)మహిపాల్ ,మాట్లాడుతూ ఇందులో షుగర్,క్యాన్సర్,బీపీ,దీర్ఘకాలిక వ్యాధులు, పొగాకు తీసుకునే వారిలో క్షయ వ్యాధికి గురయ్యే అవకాశం ఎక్కువ గా ఉన్నాయని, క్షయ లక్షణాలు రెండు వారాలు మించి దగ్గు,జ్వరం, ఆకలి లేకపోవడం, రాత్రిపూట చెమటలు పట్టడం, బరువు తగ్గడం వున్న వారు తేమడ పరీక్షలు చేయించుకోవాల్సిందిగా సూచించారు, టి.బి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం లో 144 మంది పైగా టిబి స్క్రీనింగ్ చేశామని 22 మంది అనుమానితుల నుండి తేమడ నమూనాలను సేకరించి ల్యాబ్ కి పంపించమన్నారు. 24 మంది సింటమేటిక్ వాళ్ళని ఎక్సరే కొరకు సిరిసిల్ల మెడికల్ కాలేజ్ రేడియాలజీ ల్యాబ్ కి పంపించామని అందులో క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికి 6 నెలల పాటు పూర్తి ఉచితంగా పరీక్షలు, మందులు ఇస్తామన్నారు అలాగే నిక్ష్యయ్ పోషన్ ద్వారా వ్యాధిగ్రస్తులకు నెలకి 1000 రూపాయలు పౌష్టికాహారం కోసం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లో డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి సి హెచ్ ఓ రమేష్,టి.బి సూపర్వైజర్ ( ఎస్ టి ఎస్) మహిపాల్, టిబి నోడల్ అమరావతి,హెచ్ ఎస్ సీతామహాలక్ష్మి, ఎం ఎల్ హెచ్ పి శిల్ప, భారతి, ఏన్ఎం రాజేశ్వరి, విజయ తోపాటు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# యూరియా సరిపడా ఉంది.. రైతులు ఆందోళన చెంద వద్దు: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




**నల్లబెల్లి జులై 22 తెలంగాణ పత్రిక :**జిల్లాలో సాగుచేస్తున్న పంటలకు సరిపోను యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. మంగళవారం నల్లబెల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘ సొసైటీను కలెక్టర్ సత్య శారద తనిఖీ చేసి యూరియా నిల్వలు, అమ్మకాలు, ధరలు, ఇతర ఎరువుల నిల్వలను పరిశీలించారు. నల్లబెల్లి మండలంలో రైతులు యూరియా కొరకు ఇబ్బందులు పడుతున్నారని పత్రికల్లో వచ్చిన కథనాల మేరకు కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా లక్ష 71 వేల 595 ఎకరాల్లో రైతులు పత్తి, మొక్కజొన్న ఇతర పంటలు వేశారని తెలిపారు. ఎకరానికి ఒక బస్తా (45 కిలో గ్రాముల) యూరియా వేయాలని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారని కలెక్టర్ అన్నారు. జిల్లా రైతులకు కావాల్సిన యూరియాను అందుబాటులో ఉంచామన్నారు. రైతులు ముందస్తుగా యూరియా ను కొనుగోలు చేసి పంటపొలాల్లలో నిల్వ చేసుకుంటున్నారని, దానికోసం అందరు రైతులు ఒకేసారి రావడంతో కొంత ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. జిల్లా రైతులకు సరిపడా యూరియా ఆయా కేంద్రాలకు విడుతల వారీగా అందజేస్తున్నామని తెలిపారు. ప్రతీ నెల రైతులకు అవసరమున్నా యూరియా హకా, మార్క్ ఫేడ్ ద్వారా అందజేస్తున్నట్లు చెప్పారు. ప్రైవేట్ డీలర్ల వద్ద సైతం యూరియా ఉందని చెప్పారు. ఇప్పటి వరకు జిల్లాకు 16 వేల 865 మెట్రిక్ టన్నులు యూరియా రాగా,11వేల 171 మెట్రిక్ టన్నులు రైతులకు అందిచామని పేర్కొన్నారు. అవసరాన్ని బట్టి యూరియా తెప్పిస్తామని అన్నారు. యూరియా ను బ్లాక్ చేసినా, అధిక ధరలకు అమ్మినా చట్ట పరంగాకఠిన చర్యలు తీసుకుంటామన్నారు.కలెక్టర్ వెంట డిఏఓ అనురాధ, డిసి ఓ నీరజ, ఆర్డీఓ ఉమారాణి ఏ వో రాజిత తదితరులు ఉన్నారు

# పేదలకు రేషన్ కార్డు ఎంతో కీలకం

**అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు మంజూరు.**
**రేషన్ కార్డు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది.**
**మంత్రి సీతక్క**







**ఏటూరునాగారం(ములుగు) జులై22 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**రాష్ట్రంలోని ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి తెల్ల రేషన్ కార్డు అందించాలన్న ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం నూతనంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని, రేషన్ కార్డు పేద కుటుంబాలకు ఎంతో కీలకమని రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం ప్రజా పాలన ప్రగతి పథంలో భాగంగా ఎస్ఎస్ తాడ్వాయి, ఏటూర్ నాగారం, కన్నాయి గూడెం, మంగపేట మండల కేంద్రాల్లో జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జీ, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలిసి మంత్రి సీతక్క నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంలలో మంత్రి సీతక్క మాట్లాడుతూ తాడ్వాయి మండలంలో 6 వందల నూతన రేషన్ కార్డులను అందించడమే కాకుండా మరో పదకొండు వందల కార్డులను మార్పిడి చేసి పంపిణీ సిద్ధంగా ఉంచామని తెలిపారు. 2013 సంవత్సరంలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రతి ఒక్కరికి కడుపునిండా తిండి పెట్టాలనే ఉద్దేశంతో ఆహార భద్రత చట్టం తీసుకురావడం జరిగిందని, గతంలో దొడ్డు బియ్యం పంపిణీ చేయడం వల్ల నిరుపేదలు కడుపునిండా తిండి తినలేక పోవడానికి గ్రహించి నేటి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టారని అన్నారు. మన రాష్ట్రంలో పండించిన సన్న వడ్లకు 5 వందల రూపాయల బోనస్ ఇవ్వడమే కాకుండా ఇక్కడ పండించిన సన్నబియ్యాన్ని ధనవంతుడు తింటున్న విధంగానే పేదలు తినాలన్న ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని వివరించారు. ఇందిరమ్మ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అన్ని పథకాలను మహిళల పేరున్నే అందిస్తున్నామని, వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థికంగా ఎంతగానో అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. గతంలో ప్రైవేటు రంగాలలో రుణాలు పొందిన మహిళలు వడ్డీల పై వడ్డీలు కట్టి ఆర్థికంగా నష్టపోయారని, అలాంటి ఇబ్బందులు కలగకుండా ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి మహిళలకు రుణాలు ఇవ్వడానికి ముందస్తు చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. మండలంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కానీ నిరుపేదల ఆందోళన చెందవద్దని, దశలవారీగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. మహిళల ఆర్థిక స్వలంబం కోసం ఇప్పటికే ఆర్టీసీ బస్సులను అందజేయడంతో పాటు లోన్ బీమా పథకం, ప్రమాద బీమా పథకం ఏర్పాట్లు, కొత్త సంఘాల ప్రారంభం, స్త్రీ నిధి రుణాలు అందజేయడం, మైక్రో ఎంటర్ప్రైజెస్, పాడి గేదెల పెంపకం, పెరటి కోళ్ల పెంపకం, పౌల్ట్రీ మదర్ యూనిట్, సంచార చేపల విక్రయ కేంద్రం, వ్యవసాయ అనుబంధ జీవనోపాధి కల్పన కోసం, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ లో ఏర్పాటు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాట్లు తదితర కార్యక్రమాలను మహిళా సంఘాల చే నిర్వహించడం జరుగుతుందని వివరించారు. గతంలో ఎన్నడు లేని విధంగా మహిళలు అన్ని రంగాలలో ఆర్థిక అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిక్షత తో ఉందని మంత్రి తెలిపారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ వంటి వివిధ వ్యాపారాలు చేయడం వల్ల నెలకు మహిళలకు అదనపు ఆదాయం లభిస్తుందని అన్నారు. బ్యాంకులు నేడు మహిళా సంఘాలకు క్యూ కట్టి రుణాలు అందిస్తున్నారని మంత్రి తెలిపారు. మహిళా సంఘాల్లో ఉన్న సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయల అందిస్తున్నామని అన్నారు. మహిళ సభ్యులు సాధారణంగా మరణిస్తే 2 లక్షల రూపాయల వరకు లోన్ బీమా అమలు అవుతుందని అన్నారు. 60 సంవత్సరాల నిండిన వారిని కూడా మహిళా సంఘాలలో చేర్చాలని, 15 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళ సంఘంలో ఉండేలా చూడాలని అన్నారు. మహిళా సంఘం సామాజిక భరోసాగా పని చేయాలని అన్నారు. మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. మహిళల చేతిలో డబ్బులు ఉండాలని లక్ష్యంతో ఇందిరమ్మ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. ఆర్థికంగా అనేక కష్టాలు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే ఆ కుటుంబం ఎదగడానికి దోరపడుతుందని ప్రతి మహిళ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి షా ఫైజల్ హుస్సేనీ, డి ఎం డి సి ఎస్ ఓ రాంపతి, డి సి ఓ సర్దార్ సింగ్, మండల ప్రత్యేక అధికారులు, మండల అధికారులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుడిని పరామర్శించిన మోకుదెబ్బ రమేష్ గౌడ్



**వరంగల్ జిల్లా జులై 22 తెలంగాణ పత్రిక :**హన్మకొండ జిల్లా ఐనవోలు మండలం లింగమోరి గూడెం గ్రామానికి చెందిన గర్వాందుల కృష్ణ మూర్తి గౌడ్ వృత్తి రీత్యా తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా ప్రమాదవషాత్తుఈ నెల 13 న కింద పడటం జరిగింది. ఈ ప్రమాదంలో కృష్ణమూర్తి గౌడ్ నడుము విరగడంతో పాటు వెన్నె ముఖభాగం గాయం కావడం జరిగింది. కృష్ణమూర్తి గౌడ్ తాటి చెట్టు పై నుంచి పడగానే చూసిన తోటి గీత కార్మికులు, కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం వరంగల్ కు తరలించడం జరిగింది. విషయం తెలిసిన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ మంగళవారం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కృష్ణమూర్తి గౌడ్ ను పరామర్శించడం జరిగింది. ప్రభుత్వం నిరుపేద కుటుంబానికి చెందిన కృష్ణమూర్తి గౌడ్ కు హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం 25 వేలు, ఐదు లక్షలు ఎక్స్ గ్రేషియా వెంటనే మంజూరు చేయాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. తెలంగాణాలో ఎదో ఒక ప్రాంతంలో ప్రతిరోజు తాటి చెట్ల పై నుంచి పడి చనిపోవడం, తీవ్ర గాయాలు పాలు కావడం జరుగుతుందన్నారు. గత రెండేళ్ళుగా గీత కార్మికులకు గాయపడిన వారికిచ్చే హాస్పిటల్ ఖర్చులు, చనిపోయిన వారికి చెల్లించే ఎక్స్ గ్రేషియా చెల్లించడం లేదని రమేష్ గౌడ్ ఆరోపించారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన ప్రమాదానికి గురైన 710 మందికి ఇవ్వాల్సిన 12 కోట్ల 96 లక్షలు వెంటనే చెల్లించాలని, నందనంలో తాటి, ఈత, నీరా ఉత్పత్తుల కేంద్రాన్ని ప్రారంభించాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. కృష్ణమూర్తి గౌడ్ ను పరామర్శించిన వారిలో మడిపెల్లి రమేష్ గౌడ్, నాద్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# ప్రజా పాలనలో పేదలకు ఇంటి పట్టాలు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వరా?

**పేదలకు ఎన్నికల హామీలు అమలు చేయకపోతే ఉధృత పోరాటాలు తప్పవు**
**ఎంసిపిఐ(యు) కలెక్టరేట్ ముట్టడిలో రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి**






**వరంగల్ జిల్లా జులై 22 తెలంగాణ పత్రిక :**ప్రజా పాలనలో పేదలకు నిలువ నీడ ఇంటి స్థలాలు పట్టాలు కనీస సదుపాయాలు కల్పించరా అని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి ప్రశ్నించారు. పేదలకు ఎన్నికల హామీలను వర్తింపజేసి అమలు చేయకపోతే ఉధృతమైన ప్రజా పోరాటం తప్పవని హెచ్చరించారు. మంగళవారం రోజు భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య)-ఎం సి పి ఐ (యు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వందలాదిమంది పేదలు తమ సమస్యలు పరిష్కరించాలని స్థానిక ఏకశిలా పార్కు నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ ప్రధాన గేటు వద్ద ధర్నా నిర్వహించి పెద్ద ఎత్తున నినాదాలు ఆటపాటలతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న గాదగోని రవి మాట్లాడుతూ అట్టడుగు వర్గాన ఉన్న ప్రజల సమస్యలను పరిష్కరించకుండా కేవలం కొద్ది మంది ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని గత ప్రభుత్వ వైఫల్యాలను సాకుగా చూపించి ఇచ్చిన హామీలను విస్మరిస్తూ పబ్బం గడుపుకుంటున్నదని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడిచిన నేటికీ ఏ ఒక్క పేదవాడికి ఇంటి స్థలం పట్టాలు ఇవ్వకపోవడమే ఎందుకు నిదర్శనం అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ప్రచార ఆర్భాటం చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఇస్తున్నారు తప్ప అసలైన పేదవారికి మంజూరి ఇవ్వటం లేదన్నారు. పేదల స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను రక్షించి పట్టాలు ఇవ్వాల్సింది పోయి కబ్జాదారులకు వంత పడుతూ పేదలను ఖాళీ చేయించి కుట్ర పనుకుని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తక్షణమే పేదల స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ ఇంటి స్థలాలకు పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు రోడ్లు డ్రైనేజీ కరెంటు ఇంటి నెంబర్లు కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాలోతు సాగర్, ముక్కెర రామస్వామి, మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి వంగల రాగసుధ లు మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో పదివేల మంది పేదలు అనేక సంవత్సరాల క్రితం నుండి ప్రభుత్వ భూములను రక్షించి గుడిసెలు వేసుకుని తలదాచు కుంటున్నారని అలాంటి వారికి ఇంటి పట్టాలు ఇండ్లు కనీస సౌకర్యాలు కల్పించకుండా గత ప్రభుత్వములే ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదని వరంగల్ నగర పరిధిలోని జక్కలొద్దీ లెనిన్ నగర్ బెస్తం చెరువు నానిమియా తోట రాజీవ్ గృహకల్ప మైసయ్య నగర్ పిఏ నగర్ ఓంకార్ నగర్ ఆర్ఎస్ నగర్ ఓఎస్ నగర్ సుందరయ్య నగర్ ఎమ్ఎచ్ నగర్, నర్సంపేట పట్టణంలోని జ్యోతి బస్ నగర్ కారల్ మార్క్స్ కాలనీ తదితర కాలనీలను తక్షణమే అధికార యంత్రాంగం సందర్శించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపించాలని లేకపోతే పేదలందరిని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాల్సి వస్తుందని తెలిపారు. ప్రభుత్వం కేటాయించే ఇందిరమ్మ ఇండ్లలో గుడిసె వాసులకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని కోరారు. అనంతరం ప్రతినిధి బృందం కలెక్టర్ కార్యాలయ ప్రతినిధికి సమస్యలతో కూడిన మెమొరాండాన్ని ఇచ్చి వారి హామీ తో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు గోనె కుమారస్వామి నర్ర ప్రతాప్ మంద రవి నాగెల్లి కొమురయ్య యూపీఎస్ఎం రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ మహిళ సంఘం జిల్లా కార్యదర్శులు కనకం సంధ్య జిల్లా నాయకులు మాలోతు ప్రత్యూష ఎగ్గని మల్లికార్జున్ మహమ్మద్ అక్బరుద్దీన్ మహమ్మద్ ఇస్మాయిల్ తాటికాయల రత్నం గణిపాక ఓదేలు నరసయ్య నలివెల రవి మాలి ప్రభాకర్ పరిమెల గోవర్ధన్ రాజు బజ్జం కోటేశ్వరరావు మైదం వేణు వీరస్వామి శేఖర్ కళా ఆశా బేగం సుభాష్ మాధవి పెద్ద లావణ్య దాసారపు అనిల్ పూలమ్మ సునీత నరసయ్య కైసర్ బేగం జెట్టిరాజు రేణుక భరత్ మల్లయ్య లావణ్య సునీత ప్రమీల బిందు విమల ప్రమీల పద్మ అశోక్ జయమ్మ రఘుపతి ఉసిల్ల శ్రీనివాస్ వినయ్ లక్ష్మణ్ యాదయ్య యమున వెంకన్న స్వప్న సల్మా విజయ తదితరులతో పాటు వందలాది మంది పేదలు పాల్గొన్నారు.

# ఘనంగా మల్లికార్జున్ ఖర్గే జన్మదిన వేడుకలు

**జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఆధ్వర్యంలో.....**



**కోటగిరి తెలంగాణ పత్రిక జులై 22.:**కోటగిరి మండల కేంద్రంలో ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖార్గే పార్టీ కార్యాలయంలో 83 వ. జన్మదిన వేడుకలు జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేయడంలో మల్లికార్జున ఖర్గే చేసిన సేవలు అద్భుతం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మాజీ ఎంపీపీ, గంగాధర్ దేశయ్, గ్రామ కమిటీ అధ్యక్షులు ఆనంద్, నాయకులు బర్ల భూమన్న, అయ్యుబ్ సాబ్, ఫెరోస్ ఖాన్, సోయబ్ హుస్సేన్, జుబేర్ ఖాన్, సాయిబాబా, సుల్తాన్, లాయక్ పటేల్క్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.....

# ముత్యాలమ్మ గుడి పునర్నిర్మాణానికి ఐదువేల ఒక్క రూపాయల విరాళం అందజేత

**మత్స్యగిరి గుట్ట మాజీ డైరెక్టర్, ఆరూరు యాదవ సంఘం మాజీ అధ్యక్షులు, కసిరబోయిన లింగయ్య.**



**తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జులై 22:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు కసిరబోయిన లింగయ్య యాదవ్, ఆయన సొంత నిధులు అప్పిరెడ్డిపల్లి గ్రామంలో ఉన్న ముత్యాలమ్మ గుడి పునర్నిర్మాణానికి 5001 విరాళం అందజేసినారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు జినుకల దానయ్య పోలేపాక చెమ్మయ్య మండలం ఓబిసి సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి మాజీ ఎంపీటీసీ పోలె పాక చంద్రయ్య ఆవుల అంజయ్య కసిర బోయిన నరసింహ కసిర బోయిన మహేష్ ఎర్ర స్వామి నిమ్మల బిక్షపతి జక్కుల ఐలయ్య మహేష్ కసిరబోయిన బుజ్జమ్మ పిన్నింటి శేఖర్ రెడ్డి సుక్క రామచంద్రం లింగయ్య రామచంద్రయ్య గడ్డల కొమురయ్య బత్తిని గోపి తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని డిపిఓ ను కలిసిన ఈ పంచాయతీ ఆపరేటర్లు



**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జులై 22:**జిల్లాలో పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న ఈ పంచాయతీ ఆపరేటర్లు గత ఐదారు నెలలుగా వేతనాలు చెల్లించక పోవడం మూలాన తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ పనిచేస్తున్నా మని తీవ్ర ఒత్తిడిలో పనిచేస్తున్నామని కావున తమకు రావాల్సిన 3 నుండి 4 నెలల వేతనాలు వెంటనే విడుదల చేయాలని జిల్లాలో పని చేస్తున్న 61 మంది ఆపరేటర్లు జిల్లా పంచాయతీ అధికారికి వినతి పత్రం సమర్పించారు. తమకు బకాయి ఉన్న జీతాలు విడుదల చేయాలని, ఉద్యోగ భద్రత కలిగించాలని విన్నవించారు.

# ఓపెన్ స్కూల్ అడ్మిషన్లకు ముగుస్తున్న గడువు



**తుర్కపల్లి ,జులై 22 (తెలంగాణ పత్రిక):**ఓపెన్ స్కూల్ అడ్మిషన్లకు ఈనెల 31 వరకు ముగుస్తుందని తుర్కపల్లి ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ ఆర్ శ్రీనివాస్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ పి బిక్షమయ్య లు తెలిపారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వారు మాట్లాడుతూ మండలంలోని యువతీ, యువకులు చదువును మధ్యలో ఆపేసిన వారు ఓపెన్ స్కూల్ ద్వారా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పదవ తరగతిలో ప్రవేశాలను పొంది ఉత్తీర్ణులయ్యే సువర్ణ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. పదవ తరగతిలో ప్రవేశాన్ని పొందగోరు వారు జనన ధ్రువీకరణ పత్రము, ఆధార్ కార్డు తో పాటు రెండు ఫోటోలతో సంప్రదించాలని కోరారు. ఈ నెల 31 తో గడువు ముగుస్తుందని అన్నారు.

# కామ్రేడ్ అచ్యుతానందన్ ఆశయ సాధన కృషి చేయాలి



**తుర్కపల్లి, జులై 22 (తెలంగాణ పత్రిక):**కామ్రేడ్ అచ్యుతానందన్ ఆశయ సాధనకు కృషి చేయాలని సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ కార్యాలయంలో కామ్రేడ్ అచ్యుతానందన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేరళ మాజీ ముఖ్యమంత్రి కమ్యూనిస్ట్ అచ్యుతానందన్ కమ్యూనిస్టు ఉద్యమంలో అత్యుత్తమ నాయకుడని, ఆయన్ను కోల్పోవడం బాధాకరమని అన్నారు. కేరళ అసెంబ్లీకి 7 పర్యాయాలు ఎన్నికయ్యారని, రెండు పర్యాయాలు ప్రతిపక్ష నాయకునిగా పని చేశారని, 2006 నుండి2011 వరకు ముఖ్యమంత్రిగా పని చేశారని అన్నారు. ఆయన పదవీకాలం అంతా శ్రామికులు, పేదలకు సంక్షేమం కోసమే పని చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొక్కొండ లింగయ్య, సిఐటియు మండల కన్వీనర్ వెంకటేశం, నాయకులు బరిగే రాములు, సోమొల్ల గణేష్, జ్వాలా నాయక్ పాల్గొన్నారు.

# అర్హులైన వారి ఇండ్లను రద్దు చేయడం తగదు



**నంగునూరు, జులై 22 (తెలంగాణ పత్రిక):**అర్హులైన వారికి మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్ళను బీజేపీ కార్యకర్తలనే కారణంతో కాంగ్రెస్ నాయకులు రద్దు చేయించారని బీజేపీ నాయకులు విమర్శించారు. బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు చౌడుచర్ల వెంకటరాంరెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యకుడు పరకాల తిరుపతి రెడ్డి, బీజేపీ నాయకులు వల్లపురెడ్డి రజనీకర్ రెడ్డి, జీడిపల్లి రజనీకర్ రెడ్డి, తుపాకుల నరేశ్, రాంరెడ్డి, కోల సతీశ్ మంగళవారం సిద్దిపేట జిల్లా నంగునూ రు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ బీజేపీ కార్యకర్తలు కమీషన్లు ఇవ్వరనే కారణంతో మంజూరు ఆయన ఇందిరమ్మ ఇండ్లను కాంగ్రెస్ నాయకులు రద్దు చేయించారని విమర్శించారు. నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల్లో బిజెపి కార్యకర్తలకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను రద్దు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన నిరుపేదలు అందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాటలు క్షేత్ర స్థాయిలో అమలు కావడం లేదన్నారు. వెంటనే అర్హులైన బీజేపీ కార్యకర్త లకు మంజూరైన ఇండ్లను రద్దు చేయడాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

# క్రైస్తవ సమస్యలు పరిష్కరించండి

**రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ ఎనోష్ కుమార్**
**మంత్రులను కలిసిన ఎఐసిసి నాయకులు**



**కల్లూరు జులై 22 (తెలంగాణ పత్రిక):**క్రైస్తవ సమస్యల పరిష్కారం కొరకై తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ ,సంక్షేమ దివ్యాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఎఐసిసి రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ ఎనోష్ కుమార్ తన బృందంతో మెమొరాండం అందజేశారు. క్రైస్తవులకు బరియల్ గ్రౌండ్,కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని, బీసీసీ సర్టిఫికెట్ ఇవ్వాలని, నూతనంగా నిర్మించే చర్చలకు పర్మిషన్ ఇవ్వాలని, చర్చిలు నిర్మించుకొనుటకు ఆర్థిక సహాయం కొరకు ఫండ్ ఇవ్వాలని ఏఐసిసి నాయకులు వినతి పత్రంలో కోరారు. ఈ సందర్భంగా వారు సానుకూలంగా స్పందించి క్రైస్తవ సమస్యల పరిష్కారం కొరకు తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టియుపిసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోనె సాల్మన్ రాజు, ఎఐసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్నాసి బాలరాజు,మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, మండల అధ్యక్షుడు రెవరెండ్ ఎబినేజర్, ఎఐసిసి నాయకులు ఎం కేనడి రాజు,కే మేశక్ , కె రవి,జి జాన్, ఎం ఒనేసీము,యన్ సుందర్ రాజు పలువురు పాల్గొన్నారు.

# దాతృత్వం చాటుకున్న ఇమ్మడి చిన్న వీరభద్ర రావు




**కల్లూరు, జులై 22 (తెలంగాణ పత్రిక):**స్థానిక వాసవి జ్యూయలరీ షాపు ప్రొప్రైటర్ ఇమ్మడి చిన్న వీరభద్ర రావు స్ఫూర్తి ఫౌండేషన్ వారు పేద విద్యార్థుల కొరకు తలపెట్టిన ఒక పలక..... ఒక బలపం..... ఒక పుస్తకం.. కార్యక్రమానికి తమవంతు సహాయంగా 90 నోట్ బుక్స్, కలర్ పెన్సిల్స్ 60 బాక్స్ లు స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావు మంగళవారం అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు ఫౌండేషన్ వారు చేస్తున్న ఈ కార్యక్రమం నిజంగా ఒక విద్యార్థి మెదటి దశ చదువుకు కావాల్సిన పలక, బలపం, పుస్తకం ఎంతో విలువైన ఈ సామాగ్రి కొనలేక మేము చదువుకొనే రోజుల్లో పడ్డ అలాంటి ఇబ్బంది ఈ రోజుల్లో పేదరికంతో కొనలేక ఎవరు ఇబ్బంది పడకూడదు అనే ఉద్దేశ్యంతో సుమారు 2000 రూపాయల విలువ చేసే బుక్స్ అందించారు. ఫౌండేషన్ వారి కార్యక్రమాలకు స్పందించి నోటుబుక్స్ అందించిన దాతలు ఇమ్మడి చిన్న వీరభద్ర రావు దాతృత్వానికి, వారి కుటుంబ సభ్యుల ఫౌండేషన్ చైర్మన్ శ్రీవ్యాల్, ప్రతినిధి వరకా రామారావు, వాలంటీర్లు కృతజ్ఞతలు తెలియచేసారు.

# ఓపెన్ స్కూల్ అడ్మిషన్ కి చివరి గడువు జులై 30

**కల్లూరు జులై22(తెలంగాణ పత్రిక):** తెలంగాణ రాష్ట్ర ఓపెన్ స్కూల్ ఆద్వర్యంలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి 10 మరియు ఇంటర్ అగ్మిషన్లు పొందుటకు గడువు ఈ నెల 30 వ తేది వరకు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా చెల్లించ వచ్చునని విజ్ఞాన్ విద్యానికేతన్ ఏఐ కోఆర్డినేటర్ ఎస్.కె ఇస్మాయిల్ ఒక ప్రకటనలో తెలిపారు. చదువు మధ్యలో ఆపేసి, రెగ్యులర్ గా పాఠశాలకు వెళ్లాలేని వారు, అదేవిధముగా ఇంటర్ ఒకే సంవత్సరములో పూర్తి చేసుకొనవచ్చునని తెలిపారు. పూర్తి వివరాలకు కల్లూరు లో గల విజ్ఞాన్ విద్యానికేతన్ హైస్కూల్ నందు 998583515, 7093554882 ఈ నెంబర్లలో సంప్రదించగలరు

# పుట్టినరోజు సందర్భంగా బుక్స్ పంపిణీ...



**రాయికల్ జూలై 22(తెలంగాణ ప్రతిక):**జగిత్యాల జిల్లా రాయికల్ ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు విక్రమ్ పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని ఇంద్రనగర్ కాలనీ లోని ప్రాథమిక పాఠశాలలో సుమారు 40 మంది విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయు లు గంగాధర్ ,సతీష్ ,ట్రస్టు సభ్యులు మల్లేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# బనకచర్ల జల దోపిడీని అడ్డుకోవాలి

**బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి సత్యమూర్తి**




**మంగపేట,జూలై 22(తెలంగాణ పత్రిక) :** మండలంలో బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ నాయకుడు మాజీ పార్లమెంట్ సభ్యుడు బాల్క సుమన్ బిఅర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ పిలుపు మేరకు 5 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో కలిసి కల పత్రాన్ని ఆవిష్కరించి సదస్సు నిర్వహించిన బీఆర్ఎస్వి ములుగు జిల్లా ఇన్చార్జ్ కోగిల మహేష్ కాళ్ల రామకృష్ణ రాష్ట్రకార్యదర్శి సత్యమూర్తిమంగపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అక్రమంగా గోదావరి జలాలను బనకచర్ల కు తరలించుకుపోతున్న విషయాన్ని విద్యార్థులకు బీఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి సత్యమూర్తి కరపత్రాలు పంపిణి చేసి విద్యార్థులకు అవగాహన పరిచారు. ఈ సందర్భంగా సత్యమూర్తి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాదించుకున్నదే నీళ్ళు,నిధులు,నియామకాలు అనే ట్యాగ్ లైన్ మీదనే తెలంగాణ ఉద్యమం జరిగిందని సాదించుకున్న రాష్ట్రాన్ని తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు ను నిర్మించి లక్షల ఎకరాలకు సాగునీరు అందించి సస్యశ్యామలం చేస్తే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత మళ్ళీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్నప్పటి పరిస్థితులను తీసుకోచ్చారని చంద్రబాబు, రేవంత్ రెడ్డి చీకటి ఒప్పందాలకు చరమగీతం పాడే విధంగా గోదావరిలో తెలంగాణ నీటి హక్కులను కాపాడుకోవాలంటే విద్యార్థులు అందరూ చైతన్యం అయి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో మరో మహత్తర పోరాటానికి సిద్ధం కావాలని విద్యార్థులకు పిలుపుని ఇచ్చారు.

# మహా లక్ష్మి పథకం తో మహిళా సాధికారత

**మరో మైలురాయి దాటిన తెలంగాణ ఆర్టీసీ**
**రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపోలలో, బస్టాండ్లలో**
**సంబరాలకు రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపు**

**హుస్నాబాద్, జులై 22 (తెలంగాణ పత్రిక):**200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం పురస్కరించుకొని నేడు బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా 97 ఆర్టీసీ డిపో లు ,341 బస్ స్టేషన్ లలో సంబరాలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజా పాలన ప్రభుత్వం లో అమలు చేసిన మొట్టమొదటి మహా లక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 9 డిసెంబర్ 2023 నుండి విజయవంతంగా అమలవుతుంది. ఆర్టీసీ లో ఇప్పటి వరకు 200 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు. 6700 కోట్ల రూపాయల విలువైన ప్రయాణాన్ని మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు.తెలంగాణ ఆర్టీసీకి మహిళా ప్రయాణికుల రియంబర్స్మెంట్ ప్రభుత్వం ఎప్పటికప్పుడు చెల్లిస్తుంది. ఆర్టీసీ లో ఎలాంటి ఆటంకాలు లేకుండా నూతన బస్సుల కొనుగోలు చేస్తూ మహా లక్ష్మి పథకం విజయవంతం కోసం కృషి చేస్తున్న ఆర్టీసీ డ్రైవర్లు ,కండక్టర్ లు , శ్రామిక్ లు ,ఇతర సిబ్బంది అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు. ఆర్టీసీ సంస్థ పరిరక్షణ,ప్రయాణికుల భద్రత ,ఉద్యోగుల సంక్షేమం ప్రథమ కర్తవ్యంగా ముందుకు పోతున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఉచిత ప్రయాణం ద్వారా ద్వారా మహిళా సాధికారత దిశగా అడుగులు పడుతున్నాయని దూరపు ప్రాంత ప్రజలు కూడా నిత్యం నగరానికి వచ్చి ఉద్యోగాలు చేస్తూ ఆర్టీసీ వృద్ధి సాధించడం అభినందనీయం అని మంత్రి పేర్కొన్నారు.



# బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీ లోకి వంద కుటుంబాలు

**- కాంగ్రెస్ కండువ కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,**

**సత్తుపల్లి, జులై 22 (తెలంగాణ పత్రిక):**సత్తుపల్లి మండలం, సిద్దారం గ్రామంలో సిద్దారం గ్రామ కాంగ్రెస్ నాయకులు గోళ్లమూడి మధు బాబు, మట్టా చెన్నారావు, గోళ్లమూడి కృష్ణయ్య, కిన్నెర రాంబాబు ఆధ్వర్యంలో మంగళవారం బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి బట్టి, తుమ్మల, పొంగులేటి, ఇతర క్యాబినెట్ మంత్రి ఆధ్వర్యంలో ఈ రాష్ట్రం లో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు నిజమైన పేద ప్రజలకు అందుతున్న తరుణంలో, సత్తుపల్లి నియోజకవర్గం మరి ఎన్నడూ లేని విదంగా జరుగుతున్న అభివృద్ధి కి మెచ్చి కాంగ్రెస్ పార్టీ లోకి ఈ సత్తుపల్లి నియోజకవర్గం నుండి భారీగా చేరికలు జరుగుతున్నాయి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు,సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుల్ల నరసింహా రావు, కమల్ పాషా, సిద్దారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో కొండా వినయ్, గద్దెల రామకృష్ణ, తడికమల్ల ప్రసాద్, గద్దెల బాలకృష్ణ, గోళ్లమూడి నరసింహా రావు, సిద్దారం గ్రామం నుండి మొత్తం 100 మంది వున్నారు.

# అర్హత గల ప్రజలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు, రేషన్ కార్డ్స్ అందాలి

**సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,**

**సత్తుపల్లి, జులై 22 (తెలంగాణ పత్రిక):**అర్హత గల ప్రజలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు, రేషన్ కార్డ్స్ అందాలని సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. మంగళవారం సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఆర్డీవో ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో నూతన రేషన్ కార్డ్స్, భూ భారతి చట్టం కింద గ్రామ సభలు నిర్వహించి ప్రజలు నుండి అందిన పిర్యాదులు గురించి ఆర్డీవో ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గ రెవిన్యూ అధికారులు లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 25 నుండి అందించనున్న నూతన రేషన్ కార్డ్స్ గురించి అధికారులు ద్వారా వివరాలు సేకరించటం జరిగింది. భూ భారతి చట్టం అమలు లో భాగంగా గ్రామ సభలు నిర్వహించి ప్రజలు నుండి తీసుకున్న దరఖాస్తుల వివరాలు,ఆ దరఖాస్తుల్లో ఎన్ని సమస్యలు పరిస్కారం జరిగాయి అని పెండింగ్లో వున్న రికార్డ్స్, దరఖాస్తు లు గురించి రెవిన్యూ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిం చారు. అర్హులు గల ప్రజలు అందరికి కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు, రేషన్ కార్డ్స్ అందాలి అని, రేషన్ కార్డ్స్ విషయం లో ఎటువంటి అవకతవకలు జరిగితే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్డీఓ, సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ మండలం తహసీల్దార్లు, డి టి ఓ లు, ఆర్ఐ , ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.



# ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ పథకాలు

**పెనుబల్లి, జులై 22 (తెలంగాణ పత్రిక):**కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయంతో పాటు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆదేశానుసారం పెనుబల్లి మండలం వి.యం. బంజరు గ్రామపంచాయతీ పరిధిలో 2 వ రోజు మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ పథకాలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇల్ల కు సంబంధించి లబ్ధిదారులను కలుసుకొని వారికి ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన బిల్లులు వస్తున్నాయా లేదా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా లేవా అని అడిగి తెలుసుకోవడం జరిగింది. అలాగే ప్రతి గడపకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు వివరించటం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన పథకాలు ఫ్రీ బస్సు, రైతు



బోనస్,రుణమాఫీ, ఆత్మీయ భరోసా, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, 500 గ్యాస్ సిలిండర్, కళ్యాణ లక్ష్మీ తదితర పథకాల గురించి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించడం జరిగింది. అలాగే పంటలు ఎండిపోకుండా గోదావరి జలాలను తీసుకురావడం జరిగిందని దీనివలన పంటలు ఎండిపోకుండా కాపాడుకోగలిగామని ఇది కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన ఘనతగా వివరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో వి యం బంజరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోగినేని రమేష్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు మేకతోట్టి కాంతయ్య,మిట్టపల్లి కిరణ్ కుమార్,వంగా నిరంజన్ గౌడ్, భూక్య పుల్లయ్య,ఆచంటి శ్రీనివాసరావు,వంగా వెంకటేశ్వరావు, భూక్య ప్రసాద్, ముత్తుమ్ సత్యం, గ్యాస్ చౌదరి, మాజీ సర్పంచ్ భూక్య పంతులి, మాజీ ఎంపీటీసీ వంగా ఝాన్సీనిరంజన్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ వంగా విజయ కుమారి,చదరాశిపల్లి అంకమరావు, తేజావత్ బాజి నాయక్ , భూక్య హము, గంధం దుర్గయ్య, తురపాటి సింహాద్రి, పర్వతం గంగరాజు, చదరాశిపల్లి రామారావు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో కలెక్టర్లు కీలకం కలెక్టర్లతో వీ.సీలో మంత్రులు స్పష్టీకరణ

**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో జిల్లా కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలని**

**తెలంగాణపత్రిక ప్రతినిధి బాబురావు జూలై 22** సంగారెడ్డి జిల్లా అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలులో కలెక్టర్లు కీలకం కలెక్టర్ల తో వీ.సీలో మంత్రులు స్పష్టీకరణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో జిల్లా కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలని, ఆయా సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు చేరే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు మంగళవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, విభాగాధిపతులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో మంత్రులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివిధ పథకాల అమలు పురోగతిని సమీక్షించారు . సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి కలెక్టర్ పి ప్రావీణ్య వీ.సీలో పాల్గొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూభారతి,రెసిడెన్షియల్ విద్యా సంస్థలు,వసతి గృహాలలో భోజన, మౌలిక వసతుల ఏర్పాటు, వనమహోత్సవంలో మొక్కలు నాటడం,మహాలక్ష్మి పథకం తదితర అంశాలపై మంత్రులు సమీక్షిస్తూ, కలెక్టర్లకు సూచనలు చేశారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు కలెక్టర్లు, అధికారులు నిర్విరామంగా కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని, క్షేత్రస్థాయిలో వాటి అమలులో జిల్లా కలెక్టర్లు, అధికారులు ముఖ్య పాత్ర పోషించాలని, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఎన్నో పథకాల




ఫలితాలను వారికి అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, దానికగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని మంత్రులు స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణం గా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమ రెసిడెన్షియల్ స్కూళ్లు, హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, హాస్టళ్ల నిర్వాహణపై ఎప్పుటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ, వారంలో ఒకరోజు అధికారులు హాస్టళ్లలో బస చేయాలని ఆదేశించారు. పెంచిన డైట్ ఛార్జీలకు అనుగుణంగా నాణ్యమైన భోజన వసతి కల్పించేలా చూడాలన్నారు. హాస్టళ్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని అన్నారు.హాస్టళ్ల ప్రాంగణాల్లో పచ్చదనం పరిశుభ్రతలో భాగంగా శానిటేషన్‌ను చేపట్టాలని, అన్ని జిల్లాల్లో ఎగ్ టెండర్స్ ప్రక్రియను త్వరలో పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో నెలకోసారి పేరెంట్స్ కమిటీ మీటింగ్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు.మహాలక్ష్మి పథకంలో భాగంగా రేపటికి 200 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని,ఈ సందర్భంగా 97 బస్సు డిపోలు, 321 బస్‌స్టేషన్లలో వేడుకలను నిర్వహించాలని సూచించారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావు జిల్లా కలెక్టర్ల కు నిర్వాహణ తీరును పర్యవేక్షించడంపై పలు సూచనలు చేశారు.



కాగా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రగతిని మంత్రులు సమీక్షిస్తూ, ప్రభుత్వ లక్ష్యాల మేరకు అర్హులై న ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కలెక్టర్లకు సూచించారు. ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణంలో ఇసుక కొరత లేకుండా కలెక్టర్లు తగు చర్యలు తీసుకోవాలని, ఇసుక రవాణాలో లబ్ధిదారునికి ఉచితంగా అందజేయాలని, ఇసుక రవాణా విషయంలో లబ్ధిదారునికి ఎలాంటి భారం కలుగకుండా చూడాలని అన్నారు. ప్రతి వారం దీనిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రగతిని సమీక్షిస్తానని మంత్రి తెలిపారు. భూభారతిలో నమోద్కైన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్లను ఆదేశించారు. నిబంధనలకు అనుగుణంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో విరివిగా మొక్కలు నాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , డీఆర్డీఓ జ్యోతి , గృహనిర్మాణ శాఖ పి డి చలపతిరావు ,జిల్లా వైద్యాధికారిణి గాయత్రీ దేవి ,పౌర సరఫరాల శాఖా జిల్లా మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్ , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పేలుడు పదార్థాలపై జిల్లా టాస్కోఫోర్స్,ముస్తాబాద్ పోలీసులు ఆకస్మిక దాడులు

**ఐడియల్ పవర్- జెలాటిన్ స్టిక్స్ 2600, ఐడియల్ బూస్టర్ జెలాటిన్ స్టిక్స్ 405,ఆరువేల మీటర్ల కార్డెక్స్ వైర్,డెటోనేటర్స్ -175 స్వాధీనం.**
**నిబంధనలకు విరుద్ధంగా లైసెన్స్ లేకుండా పేలుడు పదార్థాలు నిల్వ ఉంచిన,రవాణా చేసిన కఠిన చర్యలు తప్పవు**
**ముగ్గురిపై కేసు నమోదు**
**ముస్తాబాద్ మండల ఎస్.ఐ గణేష్**




**ముస్తాబాద్ జూలై 22(తెలంగాణ పత్రిక):**ముస్తాబాద్ మండల కేంద్రంలోని నామాపూర్ గ్రామంలో నమ్మదగిన సమాచారం మేరకు జిల్లా టాస్కోఫోర్స్ సి ఐ నటేష్,ముస్తాబాద్ ఎస్సై గణేష్ ఆధ్వర్యంలో పేలుడు పదార్థాలపై దాడులు నిర్వహించి స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్.ఐ గణేష్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా నందిపేట గ్రామానికి చెందిన గడిపర్తి శ్రీనివాసరావు తండ్రి వెంకటయ్య వయస్సు 56 సం.లు అనే వ్యక్తి తన యజమాని ఓర్సు సాయి మల్లు ఆదేశాల మేరకు తేదీ 21/07/2025 రోజున రాత్రి తన టాటా వాహనంలో ఎలాంటి అనుమతులు లేకుండా పేలుడు పదార్థాలను తీసుకవచ్చి నామపూర్ గ్రామంలోని శివరాత్రి రాజు తండ్రి వెంకటయ్య అనే వ్యక్తికి బండ పనుల నిమిత్తం అమ్ముతుండగా నమ్మదగిన సమాచారం మేరకు జిల్లా టాస్కోఫోర్స్ సి.ఐ నటేష్,ముస్తాబాద్ ఎస్.ఐ గణేష్ ఆధ్వర్యంలో దాడులు చేసి వారి వద్దనుండి పేలుడు పదార్థాలు 1. ఐడియల్ పవర్ జెలాటిన్ స్టిక్స్ 2600 ,ఐడియల్ బూస్టర్ జెలాటిన్ స్టిక్స్ 405,6000 మీటర్ల ఐడియల్ కార్డెక్స్ వైర్ , డెటోనేటర్స్ 175 మరియు టాటా యోధా వాహనం నెం. %ూ-16-ఖజ%-2772 స్వాధీనం చేసుకొని1. శ్రీనివాసరావు 2. శివరాత్రి రాజు మరియు 3.ఓర్సు సాయి మల్లు అనే ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని ఎస్.ఐ గణేష్ తెలిపారు.ఎవరు కూడా ప్రజా నివాస ప్రాంతాల్లో ఎలాంటి లైసెన్స్ లేకుండా జెలాటిన్ స్టిక్స్ కానీ పేలుడు పదార్థాలు నిల్వ ఉంచుతే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.జెలాటిన్ స్టిక్స్ కానీ పేలుడు పదార్థాలు ఎవరైనా వినియోగించాలనుకుంటే దానికి సబంధించిన అనుమతి లైసెన్స్ తప్పని సరిగా తీసుకోవాలన్నారు.

# సంగారెడ్డి డివిజనల్ పోస్టల్ సూపర్డెంట్ శ్రీహరి రిబ్బెన కట్ చేసి ప్రారంభించారు

**మార్కెట్లో అతి తక్కువ ధరకు సేవలను అందించే ఏకైక డిపార్ట్మెంట్ పోస్టల్ డిపార్ట్మెంట్ అని కొనియాడారు**





**తెలంగాణ పత్రిక ప్రతినిధి బాబు రావు జూలై 22** సంగారెడ్డి జిల్లా కేంద్రమైన సంగారెడ్డి ప్రధాన తపాలా కార్యాలయం లో అధునాతనమైన నూతన సేవలను సంగారెడ్డి డివిజనల్ పోస్టల్ సూపర్డెంట్ శ్రీహరి మంగళవారం ఉదయం రిబ్బెన కట్ చేసి ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వానాలతో నూతన సేవలకు శ్రీకారం చుట్టారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీకి అనుగుణంగా మెరుగైన సేవలను తపాలా శాఖ ఖాతాదారులకు అందించడమే పోస్టల్ శాఖ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు .డిజిటల్ సేవలను అందిపుచ్చుకొని వాటిని ఖాతాదారుల ముంగిట్లోకి చేరవేయడమే తమ లక్ష్యం అని పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణం గా తపాలా శాఖ ఎప్పటికప్పుడు మారుతూ సులభతరమైన సేవలను ఖాతాదాలకు అందిస్తుందని, ఈ సందర్భంగా పేర్కొన్నారు. మార్కెట్లో అతి తక్కువ ధరకు సేవలను అందించే ఏకైక డిపార్ట్మెంట్ పోస్టల్ డిపార్ట్మెంట్ అని కొనియాడారు. అనంతరం స్వయంగా తనే ఒక మనీ ఆర్డర్ బుక్ చేసి క్యూఆర్ ద్వారా నగదును చెల్లించి కౌంటర్లో రసీదును తీసుకున్నారు. పోస్ట్ ఆఫీస్ ను అందంగా అలంకరించిన తపాల సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పీ సావిత్రి, హెడ్ క్వార్టర్ ఏఎస్పి రఘువీర్, పోస్టుమాస్టర్ సాయిలు, తపాల సిబ్బంది నాగరాజు ,శ్రీనివాస్ గౌడ్, పరమేశ్వర్ ,రమేష్ ,మొయినుద్దీన్ ,నిషిత ,స్వీటీ ,కీర్తి ,ప్రవీణ్ కుమార్, ప్రణయ సిద్ధార్థ ,వనజా ,ప్రశాంత్, శ్రీనివాస్ ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు పాఠశాలలు, జూనియర్ కళాశాలలు బంద్.!

**- విద్యా సంస్థల ప్రతినిధులకు అందించిన బంద్ నోటీసులు**
**- వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు.!!**





**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూలై 22 (తెలంగాణ పత్రిక):** రేపు జూలై 23న జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, జూనియర్ కళాశాలలు బంద్ నిర్వహిస్తున్నట్లు వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం సిద్దిపేట ప్రైవేటు పాఠశాలల, జూనియర్ కళాశాలల యాజమాన్య సంఘాల నాయకులకు కలిసి బంద్ నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా పీ.డీ.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వి.శ్రీకాంత్, ఏఐపీఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నె కుమార్,ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షుడు బత్తుల అభిషేక్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వేల్పుల ప్రసన్న కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయివేటు, కార్పొరేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకు వస్తామని చెప్పి తీవ్రంగా నిర్లక్ష్యం చేసిందనీ మండిపడ్డారు. రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రి దిక్కులేదని ,ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈవో,డీఈవో పోస్టులను భర్తీ చెయ్యాలనీ డిమాండ్ చేశారు. పెండింగ్ స్కాలర్ షిప్ లను విడుదల చేయాలనీ అన్నారు.ప్రభుత్వ విద్యాసంస్థలలో మౌలిక సదుపాయాలు కల్పించి,నిధులు కేటాయించాలనీ కోరారు. అలాగే బెస్ట్ అవైల బుల్ స్కీమ్ బకాయిలు విడుదల చెయ్యాలనీ,విద్యార్థులందరికీ ఉచిత బస్ పాసులు ఇవ్వాలనీ, నూతన జాతీయ విద్యా విధానాన్నీ తెలంగాణలో అమలు చెయ్యకుండా అసెంబ్లీలో తీర్మానం చెయ్యాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నిర్వహించే బంద్ లో సిద్దిపేట జిల్లాలో ఉన్న ప్రైవేటు పాఠశాలల, జూనియర్ కళాశాలల యాజమాన్యాలు, విద్యార్థులు స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలనీ పిలుపునిచ్చారు.

# అత్యవసర వైద్యంలో అగ్రగామి యశోద హాస్పిటల్ మలక్పేట్

**- అంతర్జాతీయ హాస్పిటల్ లకు దీటుగా యశోద హాస్పిటల్ లో వైద్య సేవలు**
**- సమస్యను గుర్తించిన తర్వాతే ట్రీట్మెంట్ ప్రారంభం- యశోద వైద్యశాల హాస్పిటల్ బృందం**
**- తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం ప్రజల సద్వినియోగం చేసుకోవాలి**
**యశోద హాస్పిటల్ డైరెక్టర్ గోరుకంటి.పవన్**




**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూలై 21:**ప్రపంచ స్థాయి హాస్పిటల్ ధీటుగా వెన్నునొప్పి సమస్యను పరిష్కరించిన మలక్పేట యశోద వైద్యశాల నిపుణులు.ఇటీవల కాలంలో నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన 35 సంవత్సరాల సరిత ఆరు నెలలుగా వెన్ను నొప్పితో బాధపడుతూ అనేక రకాల హాస్పిటల్ వైద్యులను సంప్రదించిన చివరికి మంచం పట్టే పరిస్థితి ఏర్పడింది చివరి క్షణాల్లో హైదరాబాద్ మలక్పేట హాస్పిటల్ సంప్రదించగా డాక్టర్ శ్రీ శ్రీనివాస్ బొట్ల ఆధ్వర్యంలో యశోద హాస్పిటల్ ప్రత్యేక బృందం రోగి సమస్యను గుర్తించి తర్వాత ట్రీట్మెంట్ ప్రారంభించి అత్యధిక పరికరాలతో 5 గంటలు శ్రమించి వెన్నుముకలో ఉన్న కంతిని తొలగించిన మహిళా ప్రాణాలను కాపాడిన ఘనత కేవలం మలక్పేట యశోద వైద్య బృందానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కింది. తక్కువ సమయంలో మెరుగైన వైద్య సేవలు అందించి నడవలేని స్థితిలో ఉన్న మహిళకు ఆధునాతన మైక్రోస్కోప్ ద్వారా చికిత్స అందించి తెలంగాణ మహిళల ఆరోగ్య చరిత్రలో ఒక ఆదర్శంగా విజయగాధగా యశోద హాస్పిటల్ నిలిచింది. తెలంగాణ రాష్ట్రంలో గ్రామం నుంచి పట్టణ వరకు రోగులకు అది తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సేవలు హైదరాబాద్ మలక్పేట యశోద హాస్పిటల్ లో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని యశోద హాస్పిటల్ డైరెక్టర్ గోరుకంటి పవన్ యూనిట్ హెడ్ కే శ్రీనివాస్ మిర్యాలగూడ పత్రికా ప్రకటనలో తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



**మంగపేట,జూలై 22(తెలంగాణ పత్రిక):**రాష్ట్రంలో బిజెపి బలంగా ఉందని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం జిల్లా కన్వీనర్ భూక్యా రాజునాయక్ పిలుపునిచ్చారు మంగపేట మండల కేంద్రంలో బిజెపి కార్యాలయంలో మండల అధ్యక్షులు రావుల జానకి రావు అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల కార్యాశాల సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ఎలాంటి వ్యూహాలను అమలు చేయాలో చర్చించడమే ప్రధాన ఎజెండాగా కార్యాశాల నిర్వహించారు, స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ ఎంపీటీసీ జడ్పిటిసి సర్పంచ్ సీట్లను కైవసం చేసుకునే విధంగా నాయకులు కార్యకర్తలు పని చేయాలని అన్నారు, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల అమలులో వైఫల్యాలు అమలు చేయకపోవడంపై ఇంటింటి ప్రచారం చేయాలని పార్టీ నేతలకు సూచించారు, గ్రామ గ్రామాన కాంగ్రెస్ బిఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ద్వారా తెలంగాణ గ్రామీణ అభివృద్ధి సహకారమైందని ప్రజలకు తెలియజేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ గిరిజన మోర్చా అధికార ప్రతినిధి గుగులోతు స్వరూప జిల్లా ప్రధాన కార్యదర్శి భర్తపురం నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు జినుకుల కృష్ణాకర్,జిల్లా కార్యదర్శి మండల ఎన్నికల కన్వీనర్ లింగం పల్లి శ్రీనివాసరావు, జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ చల్ల రాంకీ మండల ప్రధాన కార్యదర్శి బొల్లికొండ,సాంబయ్య, నిదవోలు శ్రీనివాస్ మాజీ మండల అధ్యక్షులు పల్నాటి సతీష్ యర్రంగాని వీరన్ కుమార్ బీజేవైఎం మండల అధ్యక్షులు మూతి రవి జిల్లా నాయకులు కట్టుకోజు ప్రశాంత్ కర్రీశ్రీనివాస్ బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**నంగునూరు, జులై 22(తెలంగాణ పత్రిక):**జిల్లా ఇంచార్జ్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని ముండ్రాయి, ఖానాపూర్, ఘనపురం, ఖాత, సిద్ధన్నపేట గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ నాయకులు కల్లాటి సంజీవులు, గూడెపు రజినీకాంత్, కొంకటి యాదయ్య, సిరిగిరి శేఖర్, ఎంఆర్పీఎస్ నాయకుడు కందికట్ల రాజు తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి మంత్రి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ, నాయకులు దేవులపల్లి యాదగిరి, తప్పెట శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్పీ మహేష్ కుటుంబానికి వెలిచాల రాజేందర్ రావు పరామర్శ



**కరీంనగర్ తెలంగాణ పత్రిక జూలై 22:**కరీంనగర్ పీటీసీలో డీఎస్పీగా విధులు నిర్వహిస్తూ ఇటీవల గుండెపోటుతో మరణించిన మహేశ్ బాబు కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు మంగళవారం సాయంత్రం పరామర్శించారు. కరీంనగర్ లోని కట్టరాంపూర్ లో ఉన్న వారి నివాసానికి వెళ్లిన వెలిచాల రాజేందర్ రావు హుజురాబాద్ ఏసిపి మాధవి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. డీఎస్పీ మహేష్ చిత్రపటానికి రాజేందర్ రావు పూలమాల వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా మహేష్ మృతికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహేష్ ఆకస్మిక మృతి పట్ల తాను తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని, మంచి పోలీస్ ఆఫీసర్గా ప్రజల్లో గుర్తింపు తెచ్చుకు న్నారని రాజేంద్రరావు పేర్కొన్నారు. మహేష్ తన తండ్రి జగపతిరావు, తమ కుటుంబంతో ఆత్మీయంగా మెలిగేవారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు ఆర్ష మల్లేశం, ఆకుల నరసన్న, పిట్టల లింగయ్య, కట్ల సతీష్, కోదూరి రవీందర్ గౌడ్, అనంతుల రమేష్, పడిశెట్టి భూమయ్య, జక్కని ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలు పరిశుభ్రతలు పాటించాలి

**ప్రజలశ్రేయస్సు కోరుకునే ప్రజా సేవకుడు.**
**యాదవ సంఘం అధ్యక్షుడు బక్కతట్ల శ్రీనివాస్ యాదవ్.**



**హుజురాబాద్ జూలై 22 (తెలంగాణ పత్రిక):**జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామ ప్రజలు వర్షాకాలంలో అంటువ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తలు వహించాలివర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని మన ఇండ్ల చుట్టుపక్కల ఏ లాంటి చెత్త చెదారాలు ఉండకుండా కోరపల్లి గ్రామ ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని యాదవ సంఘం అధ్యక్షుడు బక్కతట్ల శ్రీనివాస్ యాదవ్ గ్రామ ప్రజలకు తెలియజేస్తూ ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ వర్షాకాలం సందర్భంగా ముందు జాగ్రత్తగా గ్రామ ప్రజలు తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా చూసుకోవాలని సూచించారు పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే అంటు వ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని చిత్తాచెదారాలు గ్రామపంచాయతీ నుండి ఇచ్చిన చెత్త డబ్బాలలో వేసి గ్రామపంచాయతీ కార్మికులకు అందజేయవలసిందిగా తెలిపారు. పరిసరాలు శుభ్రంగా లేకపోతే జ్వరం మలేరియా డెంగు వంటి విషయ జ్వరాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు ముఖ్యంగా ఇంటి దగ్గర ఉండే కుండలలో పాత టైర్లలో నీళ్లు నిలువ చేసే కుండలలో ఉంచకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# భవిత కేంద్రం ద్వారా పిల్లలకు కావలసిన ఫిజియోథెరపీ, ప్రత్యేక విద్య అందిస్తున్నట్లు

**వెల్దుర్తి మండల విద్యాధికారి యాదగిరి తెలిపారు**





**వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై,22 (తెలంగాణ పత్రిక):**భవిత కేంద్రం ద్వారా పిల్లలకు కావలసిన ఫిజియోథెరపీ, ప్రత్యేక విద్య అందిస్తున్నట్లు వెల్దుర్తి మండల విద్యాధికారి యాదగిరి తెలిపారు. వెల్దుర్తి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం భవిత కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. మానసిక సమస్య, వినికిడి సమస్య, భాషా సంబంధమైన సమస్యలు, తక్కువ దృష్టిలోపం ఉన్న దివ్యాంగులకు ప్రత్యేక విద్య అందించడం కోసం ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. భవిత కేంద్రంలో విద్యార్థులకు ప్రత్యేక విద్యా అందించడం కోసం సిబ్బంది కృషి చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సృజన, ప్రత్యేక ఉపాధ్యాయుడు వరుణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రెడ్డిపల్లి లో చెక్ పోస్ట్ ఉన్నట్లా..?? లేనట్లా..??

**ఇష్టారాజ్యంగా అక్రమ ఇసుక ట్రాక్టర్ల హవా..**
**లారీల కోసమే చెక్ పోస్టా ..??, ట్రాక్టర్లకు కాదా..???**
**అధికారులను ప్రశ్నిస్తున్న మండల ప్రజలు..**





**వీణవంక ప్రతినిధి, జులై 22( తెలంగాణ పత్రిక):** వీణవంక మండలంలో అక్రమ ఇసుక రవాణా అరికట్టేందుకు, మైనింగ్, రవాణా, పోలీస్, రెవెన్యూ అధికారులు కలిసి ఇటీవల రెడ్డిపల్లి ఎల్లమ్మ గుడి వద్ద చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేయడం జరిగింది. కానీ, చెక్ పోస్ట్ ఏర్పాటు వల్ల అక్రమ ఇసుక రవాణాను అధికారులు అరికట్టలేకపోతున్నారు. సమయానికి రాని అధికారు లు, కనీసం వచ్చిన ఇద్దరు అధికారులు చెక్ పోస్ట్ వద్ద ఉండకపోవడం, ఖాళీ కుర్చీలతో చెక్ పోస్ట్ దర్శనం ఇవ్వడం అధికారుల పనితీరుకు నిదర్శనంగా కనబడుతుంది. ఎల్లమ్మ గుడి వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు నిష్ప్రయోజనం గా మారింది అంటూ, అక్రమ ఇసుక రవాణా చేస్తున్న అక్రమదారులు రెడ్డిపల్లి గ్రామం నుండి పోతిరెడ్డిపల్లికి గ్రామం వైపు వెళ్లే మార్గం గుండా, రామకృష్ణాపూర్ గ్రామం నుండి వీణవంక, నర్సింగాపూర్, వల్బపూర్, కనపర్తి, బేతిగల్, హుజురాబాద్ లాంటి పట్టణాలకు రవాణా చేస్తూ అక్రమ సంపాదనకు ఎగబడుతున్నారని,ఈ చెక్ పోస్ట్ ను రెడ్డిపల్లి గ్రామ కూడలి వద్ద ఏర్పాటు చేస్తే, అక్రమ రవాణా ను అరికట్టడం సులభంగా మారుతుందని, జిల్లా, మండల అధికారులు ఇప్పటికైనా మేల్కొని, చెక్ పోస్ట్ లో విధులు నిర్వహించే అధికారులపై నిఘా ఉంచాలని, చెక్ పోస్ట్ ను వెంటనే రెడ్డి పల్లి గ్రామ కూడలికి తరలించి, ప్రకృతి విధ్వంసాన్ని అరికట్టాలని, మండల ప్రజలు, సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in

# కామారెడ్డి జిల్లాలో 20 లక్షల విలువ చేస్తే సెల్ఫోన్ల రికవరీ

**జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**



**కామారెడ్డి ,జులై 22, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి)** సెల్ ఫోన్లు పోగొట్టుకుంటే వెంటనే ఫిర్యాదు చేయాలని కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్? చంద్ర పేర్కొన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో రికవరీ చేసిన ఫోన్లను పలువురు బాధితులకు తిరిగి అప్పగించారు. స్పెషల్ డ్రైవ్ ద్వారా రూ. 25 లక్షల విలువ చేసే 150 మొబైల్ ఫోన్లను రికవరీ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు .ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. మొబైల్ ఫోన్ చోరీకి గురైనా, పొరపాటున పోగొట్టుకున్నా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసి సంబంధిత ఫోన్ వివరాలు స్థానిక పోలీస్?స్టేషన్?లో అందజేయాలని సూచించారు. గడిచిన వారం రోజుల్లోనే 150 ఫోన్లను రికవరీ చేశామన్నారు ప్రత్యేక టీం మొబైల్ రికవరీ ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటి వరకు ఈ టీం సభ్యులు 627 ఫోన్లను రికవరీ చేయడం జరిగిందని తెలిపారు.సీఈఐఆర్ పోర్టల్ నుండి ఇప్పటి వరకు జిల్లాలో 3,551 ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేయడం జరిగిందన్నారు. ఫోన్ల రికవరీలో ప్రతిభ కనబరిచిన టీం సభ్యులను ఎస్పీ అభినందించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ నర్సింహారెడ్డి, కామారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పీ చైతన్య రెడ్డి, డీఎస్పీలు, సిబ్బంది

# బ్లడ్ క్యాన్సర్ బాధితురాలికి సకాలంలో ఓ పాజిటివ్ రక్తం అందజేత



**కామారెడ్డి , జులై 22,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**హైదరాబాదులోని నిజాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ లో కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన రేఖ బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతూ ఉండడంతో వారికి ఓ పాజిటివ్ రక్తం అవసరం కావాలని డాక్టర్లు సూచించడంతో రక్తదాత మురికి వంశీకృష్ణ సహకారంతో రక్తాన్ని అందజేయడం జరిగిందని, మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి పదవసారి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచిన వంశీకృష్ణ కు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సకాలంలో రక్తం దొరకక ఇబ్బందులు పడుతున్నారని, ప్రతిరోజు 10 నుండి 20 మంది వివిధ రకాల రక్త గ్రూపులకు సంబంధించిన రక్తం అవసరమని సంప్రదించడం జరుగుతుందని వారికి కావలసిన రక్తాన్ని అందజేయడం కోసం నిరంతరంగా ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. కుటుంబ సభ్యులు రక్తదానానికి ముందుకు రావాలని రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాడి తోటి వారి ప్రాణాలను కాపాడడానికి ముందుకు రావాలని అన్నారు.

# రాజంపేట మాజీ సర్పంచ్ భర్త పై ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

**వెల్లడించిన కామారెడ్డి టౌన్ సిఐ నరహరి**

**కామారెడ్డి , జులై 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**కామారెడ్డి జిల్లా రాజంపేట మాజీ సర్పంచ్ భర్త ఆమోద నాగరాజు, మరో వ్యక్తిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు కామారెడ్డి టౌన్ సిఐ బి నరహరి తెలిపారు. మాజీ సర్పంచ్ భర్త నాగరాజు తో పాటు మరొక వ్యక్తి మదనకంటి శ్రావన్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. సర్పంచ్ భర్త నాగరాజు సమీప బంధువు మదనకంటి శ్రావన్ కు కామారెడ్డికి చెందిన కొండ తేజశ్రీ కి ఐదేళ్ల క్రితం పెళ్లయింది. పిల్లలు కాలేదు. వరకట్నం కోసం వేధింపులకు పాల్పడ్డారని కులం పేరుతో బూతులు మాటలు తిట్టి గాయపరిచినందుకు నాగరాజు శ్రావణ లపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. బాధితురాలు భర్త శ్రావణ్ రెండో పెళ్లి చేసుకున్నారని వరకట్నం కోసం వేధింపులకు పాల్పడుతున్నారని బూతు మాటలు తిడుతూ దాడి చేసినట్లు బాధితురాలు కొండ తేజశ్రీ భర్త శ్రావణ్ నాగరాజు ఇతరులపై ఫిర్యాదు చేసింది.
బాధితురాలు తేజశ్రీ ఫిర్యాదు మేరకు వరకట్న వేధింపులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు తో పాటు ఇతర సెక్షన్లపై కేసు నమోదు చేశారు. గతంలో కూడా రాజంపేట మాజీ సర్పంచ్ సౌమ్య పై తనపై వేధింపులకు కేసు నమోదు అయినట్లు బాధితురాలు కొండ తేజశ్రీ తెలిపారు.

# మెరుగు జానయ్య మృతదేహానికి నివాళులర్పించిన ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి - బంటు చొక్కయ్య గౌడ్





**తెలంగాణ పత్రిక,వేములపల్లి జూలై 22:**వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెరుగు జానయ్య సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు.మృతుని స్వగృహమునందు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి బంటు. చొక్కయ్య గౌడ్ అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి టివిటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5000 రూ...ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజా సర్పంచ్ వల్లంపట్ల.ప్రవీణ్, మాజీ ఉపసర్పంచ్ కోల సైదులు,మాజీ వార్డ్ నెంబర్లు మెరుగు జానీ, పెరుమాళ్ళ రమేష్, ముండ్ల కళ్యాణ్,మత్స్యశాఖ డైరెక్టర్ చింతకాయల వీరేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేక మాణిక్యం, మాజీ ఎంపీటీసీ వల్లంపట్ల. అబ్రహం, ఎస్సీ సెల్ అధ్యక్షులు మెరుగు అనిల్ కుమార్, ముండ్ల గురువయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని మృతదేహానికి నివాళులర్పించారు.

# గురుకుల పాఠశాలలు వసతి గృహాలలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి

**రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**





**కామారెడ్డి, జూలై 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్లకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది ఈ వీడియో కాన్ఫరెన్స్లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్ష నిర్వహించడం జరిగింది..వాటి సివరాలు గురుకులాలు ఇతర సంక్షేమ హాస్టల్లో రెసిడెన్షియల్ స్కూళ్లలో పరిసరాల పరిశుభ్రత మరియు శుభ్రమైన నీటి సరఫరా శుద్ధి తాగునీటి వసతి కల్పించడం ఆహార పరిశుభ్రత స్వచ్ఛమైన ఆహారం అందించడానికి కావలసినటువంటి ఏర్పాట్లను పర్యవేక్షించవలెను అలాగే గురుకులాలు సంక్షేమ హాస్టల్లో పరిసర ప్రాంతాలలో పిచ్చి మొక్కలు గడ్డి వంటివి పెరగకుండా చూసి పాముకాటు వంటి ప్రమాదాల నివారణకు తగిన చర్యలు చేపట్టవలెను లి గురుకులాలు సంక్షేమ హాస్టల్లో ఎస్సీ ఎస్టీ మైనారిటీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల లో స్వచ్ఛమైన ఆహారం అందించడానికి ఆరోగ్య శిబిరాలు నిర్వహించడానికి పరిసరాల పరిశుభ్రత పాటించడానికి చర్యలు చేపట్టాలి గ్రామీణ నీటి సరఫరా శాఖ ద్వారా శుద్ధమైన త్రాగునీరు సరఫరా చేయడానికి తగిన ఏర్పాట్లు చేయాలి ఇట్టి విషయాలను పర్యవేక్షించడానికి జిల్లా స్థాయి కమిటీ మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేయవలెనని మంత్రిగారు ఆదేశించినారుఅలాగే శుభ్రమైన ఆహార పదార్థాలను అందించడానికి వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించడానికి కలుషిత ఆహారం ద్వారా వ్యాధులు సోకకుండా ఫుడ్ పాయిజన్ సమస్యను నివారించడానికి శానిటేషన్ సిబ్బందికి మరియు వంటగదిలో పని చేసే సిబ్బందికి తగిన శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలని సూచించార అడిషనల్ కలెక్టర్ మరియు జిల్లా కలెక్టర్ ఇట్టి కమిటీల ఏర్పాటు పట్ల ప్రత్యేక వహించి తరచుగా ఆకస్మిక తనిఖీలు చేయవలెనని సూచించడం జరిగింది జిల్లా కలెక్టర్ మండల స్థాయి కమిటీలకు ఒక అధికారిని నామినేట్ చేయవలెనని తెలిపినారు రాష్ట్రస్థాయి జిల్లాస్థాయి మరియు మండల స్థాయిలో శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి అధికారులకు సిబ్బందికి పరిశుభ్రత స్వచ్ఛమైన ఆహారం పరిశుద్ధమైన మంచినీటి సరఫరా గురించి అవగాహన కల్పించవలెనని తెలియజేయడం జరిగింది.ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ గారు మాట్లాడుతూ రెసిడెన్షియల్ స్కూల్స్ సంక్షేమ హాస్టల్లో మైనార్టీ హాస్టల్లో డైట్ పట్ల మరియు కోడిగుడ్ల కొనుగోలు వంటి విషయాల పట్ల జిల్లా అధికారులు తరచుగా తనిఖీలు చేయాలని సూచించారు వంట పాత్రలు స్టెయిన్ లెస్ స్టీల్ వి వాడాలని సూచించారు ప్రతి హాస్టల్లో రెసిడెన్షియల్ స్కూల్ లలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు వైద్య సిబ్బంది ద్వారా తరచుగా ఆరోగ్య శిబిరాలు ఆరోగ్యపరీక్షలు ఏర్పాటు చేయవలెను అని సూచించారు...

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు .. భూభారతి గురించి ధరణి పోర్టల్ సమస్యల గురించి భూ సమస్యల గురించి సమీక్ష నిర్వహించారు భూ సమస్యల పట్ల 8 లక్షల పైచిలుకు దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు .ఇట్టి విషయంలో కోర్టు కేసు పరిధిలో ఉన్న వదిలిపెట్టి మిగతావి త్వరగా పూర్తిచేయాలి ... అసైన్మెంట్ ల్యాండ్స్ పంపిణీలో ప్రత్యేక శ్రద్ధ వహించి కేవలం వ్యవసాయ అవసరాలకు మాత్రమే అసైన్మెంట్ భూముల పంపిణీ ప్రక్రియ చేయాలని సూచించారు లి ఇతర వ్యాపార అవసరాల కోసం అసైన్మెంట్ ల్యాండ్ పంపిణీ చేయకూడదని తెలిపినారు ఈ నెలాఖరులోపు అన్ని జిల్లాల్లో గల అసైన్మెంట్ ల్యాండ్ యొక్క వివరాలను నివేదిక రూపంలో సమర్పించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు రైతుల యొక్క సాధారణ ప్రజల యొక్క భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు భూ సమస్యల విషయంలో ఎవరైనా మండలాధికారులు గాని ఇతర అధికారులు రైతులను గాని ప్రజలను గాని ఇబ్బంది పెట్టినట్లు తమ దృష్టికి వస్తే వారిని వెంటనే సస్పెండ్ చేయాలని కలెక్టర్లను ఆదేశించారు.. ఇందిరమ్మ ఇండ్ల ప్రగతి గురించి సమీక్ష లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి గాను కావలసినటువంటి ఇసుక సేకరణ విషయంలో వివిధ జిల్లాల్లో కొన్ని సమస్యలు తలెత్తిన విషయం తమ దృష్టికి వచ్చిందని తెలుపుతూ ఇలాంటి సమస్యలు అధిగమించడానికి సమీప జిల్లా కలెక్టర్లతో సమన్వయంతో పనిచేసి లబ్ధిదారులకు దగ్గర ప్రదేశంలో ఉన్నటువంటి ప్రాంతాల నుండి ఇసుక సేకరణ ప్రక్రియ చేపట్టాలని సూచించారు ఇసుక సేకరణ గురించి సమస్యలు రాకుండా కలెక్టర్ గారు కలెక్టర్లు ఎప్పటికప్పుడు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు పట్టణ ప్రాంతాల్లో 57 వేల ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినాయని తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో పాత డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పట్టణ ప్రాంతాల్లో 60000 గ్రామీణ ప్రాంతాల్లో 40, 000 ఉన్నాయి వీటిని పరిశీలించి లబ్ధిదారులకు మంజూరు చేయాలని సూచించారు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు డబ్బులు మంజూరు బదిలీచేసే విషయంలో బ్యాంక్ సమస్యలు ఇతర ట్రాన్సాక్షన్ సమస్యలు ఉంటే వాటిని వెంటనే పరిష్కరించాలని కలెక్టర్లను ఆదేశించినారు. వన మహోత్సవం గురించి అటవీ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ గారు సమీక్ష నిర్వహించారు మొక్కలు నాటడం, వనమహోత్సవంలో పాల్గొనడం అందరి సామాజిక బాధ్యత అని తెలియజేసినారు. వనమహోత్సవం కార్యక్రమంలో విద్యాశాఖ పాఠశాలలు కళాశాలలు ఇతర అన్ని డిపార్ట్మెంట్లకు సంబంధించినటువంటి అధికారులు ఉద్యోగులు వివిధ సిబ్బంది పాల్గొనాలని సూచించారు గౌడ సంఘాలతో చర్చించి ఈత చెట్లు నాటడానికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు వన మహోత్సవంలో గత సంవత్సరంలో 85% ప్రగతి సాధించినాము అట్టి ప్రగతి ఈ సంవత్సరం 100% పూర్తి చేయాలని సూచించారు.. ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్ గారు ఐ.టి.ఐ. లను ఏ.టి.సి లను అప్ గ్రేడ్ చేయడం గురించి మరియు ఐ.టి.ఐ.లలో ఏటిసి సంస్థల్లో ప్రవేశాలు పెంచడానికి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. దివ్యాంగుల కోసం 50 కోట్ల రూపాయల పరికరాలు సరఫరా చేయడానికి ప్రణాళిక సిద్ధం చేసినట్లు.. మంత్రివర్యులు తెలిపినారు ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ పూర్తయిన తర్వాత జిల్లా కలెక్టర్ ఆశిష్ సంఘ్వాన్ గారు జిల్లా అధికారులతో.. సమీక్ష నిర్వహించారు మరియు జిల్లా అధికారులు తమ క్షేత్రస్థాయి పర్యటనలో మండల స్థాయిలో సంక్షేమ హాస్టల్ రెసిడెన్షియల్ స్కూల్స్ పాఠశాలలో తప్పకుండా సందర్శించి వాటిలో ఆహార భద్రత పరిసరాల పరిశుభ్రత నాణ్యమైన ఆహారం పరిశు వసతి గురించి పర్యవేక్షణ చేయాలని తెలిపినారు అలాగే విద్యార్థులు పాముకాటు ప్రమాదాలకు గురికాకుండా హాస్టల్లో రెసిడెన్షియల్ స్కూల్స్ గురుకులాల సమీపంలో ఉన్నటువంటి గడ్డి మరియు పిచ్చి మొక్కలను తొలగించడానికి వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు వన మహోత్సవం కార్యక్రమంలో ప్రగతి సాధించినప్పటికీ ఇట్టి నివేదికలు ఆన్లైన్లో ఎంట్రీ కావడానికి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ రెవెన్యూ సదస్సులు భూ సమస్యల పరిష్కారం వంటి అంశాల పట్ల సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి వెంటనే తమ కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్ అడిషనల్ కలెక్టర్ చందర్ డి ఎఫ్ ఓ నికిత ఆర్డీవోలు తదితర అధికారులు పాల్గొన్నారు

# బాలలు బడులకు వెళ్లే విధంగా ప్రోత్సహించాలి

**బాలల బాల్యం కార్మికులుగా కర్షకులుగా ఉండరాదని సూచన.**
**ఆపరేషన్ ముస్కాన్ లో 20 రోజుల వ్యవధిలో 84మంది బాలల సంరక్షణ**
**జిల్లా వ్యాప్తంగా 50 కేసుల నమోదు.**
**అన్ని శాఖల సమన్వయంతో సమిష్టి కృషితో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దామని పిలుపు.**
**ఆపరేషన్ ముస్కాన్ కార్యచరణ లో అన్ని శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు.**
**ఓపెన్ స్కూల్ సొసైటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాల్ పోస్టర్ ఆవిష్కరణ**
**జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు ఐపీఎస్**








**వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై,22 (తెలంగాణ పత్రిక):**రాష్ట్రవ్యాప్తంగా జూలై 1 నుండి ఆపరేషన్ ముస్కాన్ ప్రారంభమైన సందర్భంగా 20 రోజుల వ్యవధిలో మెదక్ జిల్లాలో అన్ని శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ దిగ్విజయంగా కొనసాగుతుందని, అన్ని శాఖల సమిష్టి కృషితో బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలిద్దామని జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు ఐపీఎస్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఈరోజు పోలీసు కార్యాలయం నందు ఏర్పాటు చేసిన వివిధ శాఖల సమన్వయంతో సమావేశం లో జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొని సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లాలో ముఖ్యంగా హొటల్లు నందు, ఇటుక బట్టీల నందు, నిర్మాణ పనుల నందు, వ్యాపార సముదాయాల నందు పనిచేస్తున్న బాల కార్మికులను గుర్తించి వారిని తల్లిదండ్రులకు గాని సంరక్షణ గృహాలకు కానీ చేర్చి యజమానులపై తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా పిల్లల బాల్యంబడులకు అంకితం కావాలని, కార్మికులుగా కర్షకులుగా కొనసాగరాదని సూచించారు. ఇప్పటి వరకు జిల్లాలో 84 మంది బాలలను రక్షించి తల్లిదండ్రులకు మరియు సంరక్షణ స్థలాలకు చేర్చడం జరిగిందని. జిల్లా వ్యాప్తంగా మొత్తం 50 కేసులను నమోదు చేసినట్లు, బాల కార్మికులను పనిలో ఉంచుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమం నెల రోజుల పాటు నిర్వహించనున్నట్లు అన్ని శాఖల సమిష్టి కృషితో కొనసాగాలని ప్రతిరోజు జిల్లాలోని అన్ని మండల కేంద్రాలను గ్రామాలను సందర్శిస్తూ బాల కార్మికులను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. తరవాత ఓపెన్ స్కూల్ సొసైటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాల్ పోస్టర్ను జిల్లా ఎస్పీ ఆవిష్కరించారు. చదువును మధ్యలో మానేసిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవలన్నారు.ఓపెన్ స్కూల్లో చదివిన ఎంతో మంది విద్యార్థులు ఉన్నతమైన ఉద్యోగాలు సాధించారాని అన్నారు. రెగ్యులర్ కోర్సుస్ కు సమానమైన అవకాశాలన్ని కూడా ఓపన్ స్కూల్ లో చదువుకున్న విద్యార్థులకు ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్ మహేందర్, డి సి పి ఓ కరుణ శ్రీ, చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ చైర్మన్ ఉప్పలయ్య, లేబర్ డిపార్ట్మెంట్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ నుండి రాజు, డి సి ఆర్.బి ఇన్స్పెక్టర్ మధు సుధన్ గౌడ్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కోటగిరిలో ఎరువుల దుకాణాలు తనిఖీ



**ఎరువులు అధిక రేటుకు విక్రయించినచో లైసెన్స్ లను రద్దు చేస్తాం.**
**జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్.**





**కోటగిరి తెలంగాణ పత్రిక జులై 22.**కోటగిరి మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ తనిఖీ చేశారు. దుకాణంలోని స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించి ఎరువుల గోదాములను తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ...... జిల్లాలో యూరియా కొరత ఎక్కడ లేదని రైతులకు సూచించారు.రైతులు వరి నాటిన రోజు నుండి మూడు దఫాలుగా యూరియాను వాడుకోవాలని సూచించారు. 20 రోజులకు, 40 రోజులకు,60 రోజులకు ఒకసారిగా వాడాలన్నారు. రైతులు అవసరం మేరకే కాంప్లెక్స్ ఎరువులను యూరియా వాడుకోవాలని రైతులకు తెలిపారు. రైతులు ఎరువుల దుకాణాలకు రైతులు వచ్చినచో పోటీ పెట్టి రైతుకు ఎరువులను విక్రయించారని సమాచారం అందినచో దుకాణ యాజ మాన్యా లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాంప్లెక్స్ ఎరువులు అధిక రేటుకు రైతుకు విక్రయించిన లైసెన్సును రద్దు చేస్తామని దుకాణ యజమానులకు హెచ్చరించారు. ఆయన వెంట కోటగిరి ఉమ్మడి మండలాల ఏవోలు రాజు నిషిత ఏఈవోలు సందీప్ గౌస్ రైతులు తదితరులు ఉన్నారు.

# మైనర్ బాలిక పై అత్యాచారం కేసులలో నిందితునికి 20 సంవత్సరాల జైలు శిక్ష

**కీలక తీర్పును వెలువరించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి సి. రత్న పద్మావతి నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరు:జిల్లా ఎస్పి అశోక్ కుమార్**



మల్లాపూర్ జూలై 22 (తెలంగాణ పత్రిక):మల్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిదిలోనికి చెందిన మైనర్ బాలికను నిందితుడు మ(గి)పెల్లి సాయినాథ్ వయస్సు 24 సంవత్సరాలు అనే వ్యక్తి అత్యాచార%శీ% చేసిన ఘటనలో నిందితుడిపై ఫోక్సో చట్టం కింద తేదీ 07-04-2021 రోజున మల్లాపూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది. ఈ యొక్క కేసును దర్యాప్తు చేసిన ఇన్స్పెక్టర్ శ్రీను, ఎస్.ఐ రవీందర్ లు కోర్టు కి ఆధారాలు సమర్పించగా పిపి గారు కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్షలను ప్రవేశపెట్టగా సాక్షులను విచారించిన గౌరవ న్యాయమూర్తి శ్రీమతి రత్న పద్మావతి, నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, 2000 రూపాయల జరిమాన విధించారు.మరియు బాధిత మైనర్ బాలికలకు 2 లక్షల రూపాయలు పరిహారం ప్రకటిస్తూ తీర్పునిచ్చారు.ఈ సందర్భం గా ఎస్పి మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించు కోలేరని పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. పై కేస్ లో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన స్పెషల్ పీ.పీ రామకృష్ణ రావు ఇన్స్పెక్టర్ శ్రీను,ఎస్.ఐ రవీందర్ , సి ఎం ఎస్ ఎస్.ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ రంజిత్ మరియు సి ఎం ఎస్ కానిస్టేబుల్స్ రాజు, శ్రీధర్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

# సారంగాపూర్ మండలంలో పత్రికా సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి



సారంగాపూర్ మండలం (తెలంగాణ పత్రిక) జూలై 22:ఈ సందర్భం గా జీవన్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థలకు సంబంధించి 42 శాతం బీసీ రిజర్వేషన్ కల్పించాలని భావనతోని తెలంగాణ రాష్ట్రం శాసనసభలో బిల్లు రాజకీయాలకు అతీతంగా అందరి మద్దతు కూడగట్టుకొని ఆమోదం తెలపడం జరిగింది.ఆనాడు బిల్లు ఆమోదం పొందడంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ బిఆర్ఎస్ కానీ బిజెపి కానీ అందరూ కూడా మద్దతు తెలిపారు.ఈ బిల్లు అమలుకు వచ్చేవరకు రెండు మార్గాలు ఒకటి కేంద్ర ప్రభుత్వం 9 వ షెడ్యూల్ చేర్చడం లేదా ప్రత్యామ్నాయంగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ ద్వారా ఈ 42 శాతం రిజర్వేషన్ అమలుకు ముందుకుపోవడం భారతీయ జనతా పార్టీ శాసనసభలో బిల్లుకు మద్దతు తెలిపి శాసనసభలో బిల్లుకు మద్దతు తెలపడం జరిగిందో అప్పుడే బిజెపి విధానపరం రిజర్వేషన్ కల్పన పట్ల వారి అభిప్రాయం తెలియజేస్తుంది.ఎప్పుడైతే బిల్లుకు మద్దతు తెలిపారో కేంద్రంలో 9 వ షెడ్యూల్లో చేర్చడం మీ బాధ్యతగా భావించాలి.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిల్లు ఆమోదింపబడిన తదుపరి కేంద్రానికి 9 వ షెడ్యూల్లో చేర్చడానికి నివేదించడం జరిగింది.భారత రాష్ట్రపతి కూడా నివేదించడం జరిగింది. రాష్ట్రంలో బిల్లుకు మద్దతు తెలిపి కేంద్రంలో 9 వ షెడ్యూల్ చేర్చడం పట్ల విముఖత ప్రదర్శించడం బిజెపి రెండు నాలుకల ధోరణి తెలియజేస్తుంది.బిజెపి అధ్యక్షుడు రామచంద్ర రావు ఒక స్టేట్మెంట్ చూశాను 9 వ షెడ్యూల్లో చేర్చడం ఎలా సాధ్యమ వుతుంది.గతంలో తమిళనాడుకు సంబంధించి జయలలిత ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పీవీ నరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు మేము 9 వ షెడ్యూల్లో చేర్చాం అక్కడ ఇప్పటికీ అమలవుతున్నది. న్యాయ స్థానంలో ఈ అంశం ప్రశ్నించబడ్డ న్యాయస్థానం కూడా ఏ విధమైన జోక్యం చేసుకోదు 9 వ షెడ్యూల్లో చేర్చడమే న్యాయ స్థానం జోక్యం లేకుండా రక్షణ పొందడానికి ఉమ్మడి రాష్ట్రంలో 34 శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగింది. రాష్ట్రం ఏర్పడిన తదుపరి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 23 శాతం కల్పించడం జరిగింది.తన రాష్ట్రం ఏర్పడిన తదుపరి బిఆర్ఎస్ ప్రభుత్వం 10 శాతం కుదింపు చేయడం జరిగిందో బీసీ జనాభాను పరిగణలోకి తీసుకొని వారు రిజర్వేషన్ శాతం నిర్ణయించేయడానికి టిఆర్ఎస్ తన బాధ్యతను నిర్వహించలేదు బిజెపి తన బాధ్యతను నిర్వహించ చేయకపోవడమే కాకుండా రెండు నాలుకల ధోరణి ప్రదర్శిస్తుంది.కాంగ్రెస్ పార్టీ కమిట్మెంట్ ఏ విధంగా బలహీన వర్గాల హక్కు వారి హక్కులను పరిరక్షించాలి అనే భావనతోని డెడికేటెడ్ కమిషన్ ద్వారా బలహీన వర్గాల జనాభాను గుర్తించి 56 శాతం వచ్చింది. దాని దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లు ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రపతికి నివేదించడం కానీ మనం అక్కడ సానుకూలమైన ప్రతిస్పందన పొందలేకపోవడంతోని ఆర్డినెన్స్ కొరకు కూడా గవర్నర్ కి నివేదించడం జరిగింది.గవర్నర్ గతంలో శాసనసభ లో బిల్లు ఆమోదింప చేయబడ్డప్పుడు పూర్తిస్థాయిలో లీగల్ స్క్రూటింగ్ చేయించి బిల్లుకు ఆమోదం ముద్ర వేసింది.భారత ప్రభుత్వం నుండి ఉమను ఆశించిన స్పందన లభించక పోవడంతోనే విధి లేని పరిస్థితులలో ఆర్డినెన్స్ ప్రత్యామ్నాయంగా జారికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది.గవర్నర్ కూడా గతంలో ఆమోదించి చేసినటువంటి బిల్లు దానికి వారం రోజులు గడిచిపోయింది.గవర్నర్ కూడా దీనిని ఆర్డినెన్స్ ఆమోదానికి జాప్యం చేయాల్సిన అవసరం లేదు.గవర్నర్ ఆర్డినెన్స్ జాప్యం చేయడంతోని ఎన్నికల ప్రక్రియ జాప్యం అవుతుంది.హైకోర్టు సెప్టెంబర్ చివరిలోగా స్థానిక సంస్థల ఎన్నిక పూర్తిగా ముగించాలని పేర్కొన్నది.ఎన్నికలు నిర్వహించాలంటే రెండు మాసాల సమయం పడుతుంది గవర్నర్ గారు తక్షణమే ఆర్డినెన్స్ ఆమోద ముద్ర వేయగలిగినట్లయితే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ చేపట్టే అవకాశం లభిస్తుంది.ఆర్టికల్ వెనుకబడిన వారికి రాజ్యాంగం సవరించి ఈ డబ్ల్యూ ఎస్ ద్వారా 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తుంది.బలహీన వర్గాలకు కూడా జనాభాను పరిగణనలోకి తీసుకున్నప్పుడు 56 శాతం ఉంటే 42 శాతం కల్పన అనేది సమంజసమే కదా దానికి ఎందుకు సహ కరించడం లేదు.ఎందుకు ఈ ద్వంద్వ నీతి ముఖ్యంగాను కల పడంతోనే 56 శాతం వచ్చింది కేవలం ఎస్సీ ఎస్టీ మాత్రమే వారి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించాలని రాజ్యాంగం నిర్దేశించింది బలహీన వర్గాలకు ఏదైతే సామాజిక వెనుకబాటు గుర్తించటువంటి వారికి రిజర్వేషన్ సౌకర్యం కల్పించి వారికో విధమైన ప్రత్యేక హక్కులను కల్పించింది.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాంచంద్ర రెడ్డి , రాజన్న ,ఆకుల రాజిరెడ్డి , ఉపేంద్ర , మధు నాయకులు పాల్గొన్నారు...

# మహిళలకు అన్ని రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలి.

**ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యు జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి కిన్నెర మల్లవ్వ, గరిగె శారద.**



కరీంనగర్ తెలంగాణ పత్రిక జూలై 22: మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకు వెళ్లేందుకు వారికి కేటాయించిన రిజర్వేషన్లు అమలు చేయాలని, జిల్లాలో భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యు )బలోపేతమే లక్ష్యంగా మహిళలంతా కలిసి పనిచేయాలని ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యు జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు గరిగె శారద పిలుపునిచ్చారు. మంగళవారం కరీంనగర్ నగరంలోని బద్దం ఎల్లారెడ్డి భవన్లో ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యు కరీంనగర్ నగర ముఖ్య కార్యకర్తల సమావేశం కొట్టే అంజలి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన మల్లవ్వ,శారద మాట్లాడుతూ సమాజంలో మహిళలను చిన్న చూపు చూస్తున్నారని,రానున్న రోజుల్లో మహిళలే కీలకం కానున్నారని,దేశంలో,రాష్ట్రంలో మహిళలకు కేటాయించిన అన్ని స్థాయిల రిజర్వేషన్లు అమలు చేయాలని,రాజకీయ, సామాజిక, ఆర్థిక,సమానత్వం కావాలని ఎన్నో ఏళ్లుగా భారత జాతీయ మహిళా సమాఖ్య ఉద్యమాలు నిర్వహించిందని,ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో పాటు అన్ని విధాలుగా మహిళలను ముందుకు నడిపించేందుకు వారికి కేటాయించిన రిజర్వేషన్లు సక్రమంగా అమలు చేయాలని పాలక ప్రభుత్వాలను వారు కోరారు.మహిళల అభ్యున్నతి కోసం,వారిపై జరుగుతున్న దాడులు,హత్యలు, అత్యాచారాలు,అరాచకాలపై మహిళా సమాఖ్య ఎన్నో ఉద్యమాలు నిర్వహిస్తుందని రానున్న రోజుల్లో మహిళల హక్కుల కోసం పోరాడుతుందని,మహిళా సమాఖ్య బలోపేతం కోసం మహిళలు కృషి చేయాలని మల్లవ్వ,శారద పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఎన్. ఎఫ్. ఐ డబ్ల్యు నాయకురాలులు బీష్మ పద్మ,కొట్టె అంజలి,భారతి, కదారి కావ్య,ఉప్పుల శ్రీగుణ, నెల్ల మల్లీశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# గోపి నగర్, నెహ్రూ నగర్,ప్రశాంతి నగర్ లో కలుషితనీరు నీరు



శేరిలింగంపల్లి నియోజకవర్గ తెలంగాణ పత్రిక జూలై 22:కలుషిత నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు,కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తెలిపారు.శేరిలింగంపల్లి డివిజన్ లోగల గోపినగర్ లోని స్థానికవాసులు కలుషిత నీటి సమస్యపై కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా తక్షణమే శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సంబంధిత అధికారులతో కలిసి పర్యటించి సమస్య పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టి కలుషిత త్రాగునీటి సమస్యను పరిష్కరించారు. అనంతరం నెహ్రూనగర్, ప్రశాంతినగర్ కాలనీవాసులు డ్రైనేజీ లీకేజీతో ఇబ్బందులు పడుతున్నామని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ. రానున్న వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శుద్ధి చేసిన నీటిని మాత్రమే తాగాలని సూచించారు. డ్రైనేజీలో చెత్త పేరుకుపోవడంతో బస్తీల్లో లీకేజీ సమస్య అధికమవుతున్నదన్నారు. దీనివారిగా మురుగునీటి లీకేజీ సమస్యకు పరిష్కారం చూపుతామన్నారు. దీన్ని అధిగమించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కలుషిత నీటి సమస్యలు అధికమవుతున్న నేపథ్యంలో శిథిలమైన మంచినీటి, డ్రైనేజీ పైపులైన్లను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన కొత్త పైపులైన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. డ్రైనేజీ సమస్య తీరిన వెంటనే మిగిలిన సీసీ రోడ్ల నిర్మాణం చేపడతామని అన్నారు. అనంతరం రోడ్డుకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించమని ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారికి ఆదేశించారు. రోడ్డు వెడల్పు కొరకు అడ్డుగా ఉన్న అరుగులను, ర్యాంపులను తొలగించాలని రోడ్డు వెడల్పు కొరకు స్థానికవాసులు సహకరించాల్సిన అవసరం ఉందని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం డబ్ల్యు ఎస్ %డ% ఎస్ బి డిఈ నరేందర్ రెడ్డి, వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ భాస్కర్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, శ్రీకాంత్ దేవులపల్లి, నర్సింహ రెడ్డి, ప్రభాకర్, మహేందర్ సింగ్, రేణు, దస్తగిరి, స్వామి, మహేష్, ప్రభాకర్, మల్లేష్, విజయ్, శ్రీశైలం, కుమార్, అశోక్, వంశీ, సాయి, చంటి మహిళలు స్వర్ణ, కాంత కుమారి, ప్రసన్న, పుష్ప, రాజమణి స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎంఈఓ...





నిర్మల్ జిల్లా లోకేశ్వరం జూలై 22 తెలంగాణ పత్రిక): మండలంలోని వట్టోలి గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మంగళవారం మండల విద్యాధికారి చంద్రకాంత్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయులు అమలు చేస్తున్న వినూత్న విద్యా విధానాన్ని ప్రశంసించారు. ఇందులో భాగంగా వెడ్డింగ్ కార్డ్స్ తో టిఎల్ఎం (టీచింగ్, లర్నింగ్, మెటీరియల్) తయారీ, అదేవిధంగా సేంద్రియ విధానంలో పెంచే కిచెన్ గార్డెన్ ను చూసి ఉపాధ్యాయులను అభినందిస్తూ ప్రతి పాఠశాలలో ఇలాంటి విధానాలను అవలంబిస్తూ ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వి.ప్రభాకర్, ఉపాధ్యాయులు మురలీధర్, మధుసూదన్ రెడ్డి, సీఆర్పీ సునీత తదితరులు పాల్గొన్నారు.

# తాము విద్యనభ్యసించిన పాఠశాలకు తమ వంతుగా...

**- మైకు సెట్ అందజేసిన పూర్వ విద్యార్థులు**



నిర్మల్ జిల్లా లోకేశ్వరం జూలై 22 (తెలంగాణ పత్రిక): తాము విద్యను అభ్యసించిన పాఠశాలకు తమ వంతుగా ఏదైనా చేయాలనే సదుద్దేశంతో మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు(1997-98) మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుందర్ సింగ్ కు తమ జ్ఞాపకంగా మైక్ సెట్ ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సమాజంలో తల్లిదండ్రుల తర్వాత ప్రత్యేక స్థానం ఉన్న గురువులకు ప్రతి ఒక్కరూ రుణపడి ఉండాలని, చదువుకున్న వారికే సమాజంలో గుర్తింపు లభిస్తుందని అందుకే విద్యార్థులకు అక్షరాలు నేర్పే గురువులను ఎల్లప్పుడూ గౌరవించాలని అన్నారు.ఈ పాఠశాల తమకు ఎన్నో తీపి గుర్తులు మిగిల్చిందంటూ అందుకోసమే మా గుర్తుగా మైకు సెట్ ను బహూకరిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేందర్ కుమార్,వివేకానంద,ప్రవీణ్ కుమార్, పూర్వ విద్యార్థులు భోజన్న, మురళి,గంగాధర్, విట్టల్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఖర్గే కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ హుస్సేన్



కరీంనగర్ తెలంగాణ పత్రిక జూలై 22:ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు కరీంనగర్ డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ హుస్సేన్ ఢిల్లీలోని రాజాజీ మార్గ్ లో ఉన్న ఆయన నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియ చేశారు. మల్లికార్జున ఖర్గే ఆయురారోగ్యాలతో ఉండాలని, రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవుల్లో కొనసాగాలని, ఖర్గే ఆధ్వర్యంలో వచ్చే లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలోకి వచ్చి తీరుతుందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని అవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. దళిత నేతను ఏఐసీసీ అధ్యక్షుడిగా నియమించడం అంటే ఎస్సీలకు కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నదని ఆయన తెలిపారు. బడుగు బలహీన వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఖర్గే ప్రజల్లో ఉంటూ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. దీర్ఘాయుష్షుతో, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఖర్గే మంచి విజనరీ లీడర్ అని, దేశ ప్రజలకు మరింత సేవ చేసేందుకు ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ సందర్భంగా సిరాజ్ హుస్సేన్ కోరారు.

# ప్రెస్ క్లబ్ ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్





మేడిపల్లి తెలంగాణ పత్రిక జూలై 22:ఉమ్మడి మేడిపల్లి మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ కార్యాలయంను ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంగళ వారం రోజున మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ కార్యాలయం ప్రారంభించారు నాయకులకు ప్రజలకు మధ్య వారధిగా నిలిచి సమాజ సేవ చేసే వారు, అన్నారు సమాజంలో జరిగే మంచి చెడులను ప్రజలకు చేరవేస్తూ లాభాపేక్ష లేకుండా సమాజం కోసం పనిచేసేవారు పాత్రికేయులని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చింతకింది లక్ష్మీపతి ఉపాధ్యక్షులు రహీం ప్రధాన కార్యదర్శి మహేష్ ట్రెజరర్ మల్లేశం గౌడ్ సీనియర్ పాత్రికేయులు దయాకర్ ఆంజనేయులు దేవయ్య అశోక్, బక్కురి నరేష్, దుంపల ప్రేమ కుమార్, రాంరెడ్డి, గణేష్, ప్రభాకర్, వజ్రలింగం, చిరంజీవి, సీనియర్ పాత్రికేయులు పాల్గొన్నారు

# మందమర్రి లో భారీ వర్షం



మందమర్రి టౌన్ జూలై 22 (తెలంగాణ పత్రిక):మందమర్రి లో కురిసిన అతి భారీ వర్షానికి మందమర్రి పట్టణంలోని 15, వార్డ్ భాగ్యనగర్ కాలనీ ఉన్న ఇండ్లలోకి వర్షం నీరు రావడం జరిగింది అదేవిధంగా కాలువలలో పేరుకుపోయిన చెత్తని సరైన సమయంలో శుభ్రం చేయకపోవటతో భాగ్యనగర్ కాలనీలో ఉన్న ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు కాలనీ.ప్రజలు సమస్యను త్వరగా మున్సిపల్ అధికారులు, తక్షణమే కాలువలు,శుభ్రపరచాలని కోరుకుంటున్నారు

# మంచినీళ్ల కోసం బోరు వేయించిన గ్రామ కాంగ్రెస్ నాయకులు



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జూలై 22.:యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని వేముల కొండ గ్రామంలో గ్రామ ప్రజలకు నీటి ఎద్దడి ఏర్పడకుండా మంచినీళ్ల కోసం పాఠశాల దగ్గర బోరు వేయించినారు, ఎమ్మెల్యే సహకారంతో గ్రామ శాఖ అధ్యక్షులు ఏర్పుల వెంకటేశం సమక్షంలో జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామం పెద్దలు కమిటీ సభ్యులు పాల్గొని బోరు వేయించినారు, ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు,

# 27న వేములవాడ రాజన్న కోడెల పంపిణీ

**వెబ్సైట్ https://rajannasircilla.telangana.gov.in/ లో దరఖాస్తు చేసుకోవాలి**



**వేములవాడ జులై 22 తెలంగాణ దినపత్రిక :**ఈ నెల 27వ తేదీన వేములవాడ తిప్పాపూర్ లోని గోశాలలో కోడెలను పంపిణీ చేయనున్నట్లు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఇన్చార్జి ఈవో రాధాబాయి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వేములవాడ తిప్పాపూర్ గోశాలలోని 200 కోడెలను ఆదివారం ఉదయం 08.30 గంటలకు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు ఆనుకొని ఉన్న జిల్లాల సన్నకారు, చిన్నకారు రైతులు అర్హులని స్పష్టం చేశారు. రైతులు పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డ్ మొదలగు సంబంధిత ధ్రువ పత్రాలతో ఈ వెబ్సైట్ https://rajannasircilla.telangana.gov.in/ లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. కోడెలు పంపిణీ చేసే రోజున రైతులు ఆన్లైన్లో నమోదు చేసిన ఆయా సర్టిఫికెట్లు, పత్రాలు వెంట తీసుకురావాలని తెలిపారు. అర్హులైన రైతులకు మాత్రమే జియో ట్యాగింగ్ కలిగి ఉన్న కోడెలను పంపిణీ చేయనున్నామని స్పష్టం చేశారు. జియో ట్యాగింగ్ ఉన్న కోడెలు, వెబ్సైట్ లో రైతుల వివరాలు నమోదు చేయడంతో జీవాలు పక్కదారి పట్టే అవకాశం ఉండదని, భవిష్యత్తులో వాటి సంరక్షణను పరిశీలించవచ్చునిస్పష్టం చేశారు. కోడెలను తీసుకువెళ్లే రైతులు వాటి సంరక్షణ బాధ్యతను సక్రమంగా పక్కాగా చూసుకోవాలని సూచించారు.

# సినీ నటుడు బ్రహ్మానందం ను కలిసిన కామారెడ్డి మున్సిపల్ మాజీ చైర్ పర్సన్



**కామారెడ్డి, జులై 22,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**తెలుగు చలనచిత్ర ఆస్య నటుడు బ్రహ్మానందం ను కామారెడ్డి మున్సిపల్ మాజీ చైర్పర్స న్ గడ్డం ఇందుప్రియ మంగళవారం ఆయన నివాసంలో కలిశారు ఆమె వెంట మాజీ కౌన్సిలర్లు లతా శ్రీనివాస్ వంశీకృష్ణ మమత సాయిబాబా తదితరులు ఉన్నారు

# విద్యార్థులకు మానసిక ఆరోగ్యం పై అవగాహన సదస్సు



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూలై 22:**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని దమ్మన్నపేట మోడల్ పాఠశాలలో ప్రముఖ వైద్యులు సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పిల్లలకు సామాజిక భావోద్వేగా పరిస్థితులతో పాటు మానసిక ఆరోగ్యం పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్ సిహెచ్ఓ రమేష్, తోపాటు హేమ రాజేశ్వరి, స్కూల్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు

# వాహనాలు తనిఖీలో 90 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్న ఎస్ఐ, కృష్ణ సాగర్ రెడ్డి

**గొల్లపల్లి జూలై 22తెలంగాణ పత్రిక :**గొల్లపల్లి మండలం లొత్తునూరు గ్రామ శివారులో వాహనాల తనిఖీలో భాగంగా అనుమానస్పదంగా వాహనాన్ని తనిఖీ చేయగా అతని వద్ద నిషేధిత 90 గ్రామ్ గంజాయి స్వాధీనం చేసుకోని విచారించగా వెల్గటూర్ మండలం స్తంభంపల్లి గ్రామా వాసిగా నిర్ధారించి, అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ,కృష్ణ సాగర్ రెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలో ఎవరైనా గంజాయి తాగిన అమ్మిన వారి పైన చట్ట రీత్యా తగు చర్యలు ఉంటాయని మరియు నిషేధిత గంజాయిలాంటి ఉన్నచో పోలీసు సమాచారం అందించాలని వారి పేరు గోప్యంగ ఉంచుతామని ఎస్ఐ కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారుద

# ప్రకృతి పరిరక్షణకు జిల్లా పోలీసుల ముందడుగు

**జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**



**కామారెడ్డి , జులై 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**వనమహోత్సవంలో భాగంగా మొక్కల నాటింపు ప్రకృతి పరిరక్షణకు కామారెడ్డి జిల్లా పోలీసుల ముందడుగు చెట్లు ప్రాణవాయువు అందజేస్తాయి పచ్చదనమే భవిష్యత్తు జిల్లాలోని అధికారులు మరియు సిబ్బందితో కలిసి, హెడ్క్వార్టర్స్‌లో మొక్కలు నాటిన జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర వనమహోత్సవం సందర్భంగా “భవిష్యత్ తరాల కోసం పచ్చదాన్ని పెంపొందిద్దాం, ప్రాణవాయువును అందరికీ అందిద్దాం” అనే సంకల్పంతో, కామారెడ్డి జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్ లో మొక్కలు నాటే కార్యక్రమం జిల్లా పోలీసు అధికారి యం.రాజేష్ చంద్ర నేతృత్వంలో నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) కే. నరసింహారెడ్డి కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి,ఎల్లారెడ్డి డీఎస్పీ వై. శ్రీనివాసరావు, బాన్సువాడ డీఎస్పీ విట్టల్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్, సీఐలు, ఎస్ఐలు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొని మొక్కలు నాటారుద

# కోడల శ్రీనివాస్ పై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేస్తాం

**పోలీస్ సబ్ ఇన్ స్పెక్టర్ బి. గిరిధర్ రెడ్డి**



**పెద్ద గూడూరు కొత్తగూడ/ గంగారం:- జులై 22. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-** మహబూబాబాద్ జిల్లా, గూడూరు కేంద్రం చంద్రుగూడెం గ్రామానికి చెందిన, కోడల శ్రీనివాస్, తండ్రి: ఈశ్వర్, 44 సంవత్సరాలు గల వ్యక్తిపై ఇలా దాడి జరగడం రెండవసారని గ్రామ ప్రజలు చర్చించుకుం టున్నారు. ఇలా దాడి చేసిన వారు ఎవరనేది ఇంతవరకు తెలియకపోవడం శోచనీయం. వివరా ల్లోనికి వెళితే దాడి జరిగిన కోడెల శ్రీనివాస్ ప్రస్తుతం మెరుగైన చికిత్స నిమిత్తం మహబూ బాబాద్ ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఉండగా, గూడూరు పోలీసు అధికారులు జిల్లా మేజిస్ట్రేట్ చే వాంగ్మూలం రికార్డ్ చేయించినట్లుగా గూడూరు సబ్ ఇన్ స్పెక్టర్ బి. గిరిధర్ రెడ్డి తెలిపారు. కోడల శ్రీనివాస్ పై దాడికి పాల్పడిన వారిపై, చికిత్స తదానంతరం అతని నుండి దరఖాస్తు తీసుకుని స్వీకరించి, కేసు నమోదు చేసి, వారు ఎంతటి వారలైనా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, సబ్ ఇన్ స్పెక్టర్ బి. గిరిధర్ రెడ్డి తెలిపారు.

# రేషన్ కార్డుల వెరిఫికేషన్ ప్రక్రియ వేగవంతం చేయండి....

## జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి

**పౌరసరఫరాలు,జిహెచ్ఎంసి,రెవెన్యూ శాఖ సిబ్బంది జాయింట్ టీం గా కలిసి పని చేయాలి..**
**ఈనెల 25 నుండి ఆగస్టు 10 వరకు నియోజకవర్గాల వారీగా నూతన రేషన్ కార్డుల అందజేత..**
**రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**





**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 22తెలంగాణ పత్రిక :** హైదరాబాద్ జిల్లా కలెక్టర్ తో కలిసి రేషన్ కార్డుల వెరిఫికేషన్,సీజనల్ వ్యాధుల నివారణపై సమీక్షించినమంత్రి పొన్నం ప్రభాకర్.హైదరాబాద్ జిల్లాలో నూతన రేషన్ కార్డుల వెరిఫికేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నూతన రేషన్ కార్డుల ప్రక్రియ వెరిఫికేషన్, సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి తో కలసి ఆయన సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా 10 సంవత్సరాల తర్వాత రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రమంతటా రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ రేషన్ కార్డులు ఇచ్చే ప్రక్రియ కొనసాగుతుందని అలాగే రేషన్ కార్డులో మిస్ అయిన వారి పేర్లు కూడా యాడ్ చేస్తున్నామని తెలిపారు. రేషన్ కార్డుల అందజేత ప్రక్రియ ఆయన నియోజకవర్గం లోని అనుకూల ప్రాంతాలను గుర్తించి నివేదికలు అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈనెల 25 నుండి ఆగస్టు 10 వరకు నియోజక వర్గాల వారీగా నూతన రేషన్ కార్డుల అందజేత ప్రక్రియ ఉంటుందని మంత్రి వివరించారు. జీహెచ్ఎంసీ తరుపున ఇందిరమ్మ ఇళ్లు ,రేషన్ కార్డుల జాప్యం జరిగిందని అన్నారు. హైదరాబాద్ జిల్లాల్లో ఉన్న 15 నియోజకవర్గాలకు 15 మంది నోడల్ అధికారులను నియమించి నూతన రేషన్ కార్డులు వెరిఫికేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేశామని తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో 43,115 వేల రేషన్ కార్డులు కొత్తగా పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని అన్నారు.జిల్లాలో నూతన రేషన్ కార్డుల కొరకు 219717 మంది దరఖాస్తు చేసుకోగా అందులో 92842 దరఖాస్తులను పరిశీలించడం జరిగిందని ఇంకా 126875 కార్డులు వెరిఫికేషన్ చేయవలసి ఉన్నదని మంత్రి పేర్కొన్నారు. పరిశీలించిన వాటిలో 43,115 రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందజేసేందుకు సిద్ధంగా ఉన్నాయని మంత్రి తెలిపారు.పెండింగ్ అప్లికేషన్ ప్రాసెస్ వెరిఫికేషన్ సర్కిల్ ల వారీగా నోడల్ అధికారుల పర్యవేక్షణలో వేగవంతంగా కొనసాగాలని ఆయన అధికారులను ఆదేశించారు.జిహెచ్ఎంసి నుండి 1100 మంది ఆర్పీలను వెరిఫికేషన్ ప్రక్రియకు వినియోగించుకోవాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం ,పేర్లు యాడ్ చేయడం ,దేశంలో ఎక్కడ లేని విధంగా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని ప్రజలు సంతోషంగా ఉన్నారని మంత్రి స్పష్టం చేశారు.ముఖ్యంగా హైదరాబాద్ లో జరిగే ప్రక్రియ పైనే రాష్ట్రంలో పాజిటివ్ దృక్పథం ఉంటుందని ఇక్కడ జాప్యం చేయకుండా పని చేయాలని అధికారులను ఆదేశించారు సివిల్ సప్లయ్ ,రెవెన్యూ, జీహెచ్ఎంసీ లు సమన్వయం చేసుకొని వెరిఫికేశన్ ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి సూచించారు అర్హులను మాత్రమే గుర్తించి కార్డులు అందించడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి మాట్లాడుతూ రేషన్ కార్డుల పెండింగ్ వెరిఫికేషన్ ప్రక్రియ సెక్టర్స్ వారీగా వేగవంతం చేశామని వివరించారు. నియోజకవర్గాల వారీగా నోడల్ అధికారులను నియమించడం జరిగిందని జిహెచ్ఎంసి,రెవెన్యూ, పౌరసరఫరాల శాఖ అధికారులు జాయింట్ టీం గా సమన్వయంతో కలిసి పని చేస్తారని ఆమె తెలిపారు.ఈ కాన్ఫరెన్స్లోఅదనపు కలెక్టర్లుముకుంద రెడ్డి,కదిరివన్ పలని,డిఎం హెచ్ఓ డాక్టర్ వెంకటి,డీఎస్ఓ శ్రీనివాస్,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు..

# ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై దశలవారీ పోరాటాన్ని విజయవంతం చేయండి



**కామారెడ్డి ,జులై 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో జరిగే మూడు దశల పోరాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యూఎస్పీసీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు చకినాల అనిల్ కుమార్, పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక కర్షక్ బిఈడి కళాశాల ఆవరణలో జరిగిన యూఎస్పిసి స్టీరింగ్ కమిటీ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే దశలవారీ పోరాటం విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఈ నెల 23,24 తేదీలలో మండల తహసీల్దార్ ల ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి వినతి పత్రాలు సమర్పిస్తామని, ఆగస్టు 1న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహిస్తామని, ఆగస్టు 23న హైదరాబాద్ లో రాష్ట్రస్థాయి మహాధర్నా నిర్వహిస్తామన్నారు. ఉపాధ్యాయుల ప్రమోషన్లు బదిలీల షెడ్యూల్‌ను తక్షణమే విడుదల చేసి, ఈనెలాఖరులోగా ప్రక్రియను పూర్తి చేయాలని, అర్హతలేని డీఈఓ లను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు ,నూతన జిల్లాలకు డిఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు యంఈఓ పోస్టులను మంజూరు చేసి, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్‌ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయలని, ఉపాధ్యాయుల పెన్షనర్ల, వివిధ రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ప్రాథమిక పాఠశాలలకు 5571 పియస్ హెచ్‌యం పోస్టులను మంజూరు చేయాలని, పండిట్, పిఈటిల అప్ గ్రేడేషన్ ప్రక్రియ పూర్తి అయినందున జిఒ 2,3,9,10 లను రద్దు చేసి జిఒ 11,12 ల ప్రకారం పదోన్నతులు కల్పించాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు మార్గదర్శకాలను సవరించాలని, వివిధ జిల్లాల్లో జరిగిన పైరవీ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని, గురుకుల టైం టేబుల్ సవరించాలని, కెజిబివి, మోడల్ స్కూల్స్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలని, కే జి బి వి, యూ ఆర్ ఎస్, సమగ్ర శిక్ష, కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని, మోడల్ స్కూల్, గురుకుల సిబ్బందికి 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, గిరిజన సంక్షేమ, ఆశ్రమ పాఠశాలలోని పండిట్, పిఇటి పోస్టులను అప్ గ్రేడ్ చేసి వెంటనే పదోన్నతులు ఇవ్వాలని, ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికారులుగా నియమించాలనే ఉత్తర్వులను ఉపసంహారించాలని, విద్యారంగంలో ఎన్ జి ఓ జోక్యాన్ని నివరించాలని, అన్ని జిల్లాలకు శానిటేషన్ గ్రాంట్స్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో కామారెడ్డి జిల్లా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ స్టీరింగ్ కమిటీ నాయకులు టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతల లింగం, టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుల బాబు, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు దేవుల, శ్యాం కుమార్ సోలేటి నారాయణ వంశీధర్ రాములు నీరడి నారాయణ, సంతోష్ గంగారం డిటిఎఫ్ సీనియర్ నాయకులు విజయరామరాజు మొదలగు వారు పాల్గొన్నారు

# బాలశక్తి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పన






**నిర్మల్ జిల్లా:- ప్రతినిధి జులై 22 తెలంగాణ పత్రిక :**నిర్మల్ గ్రామీణ మండలం రత్నపూర్ కాండ్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజరు రామ్ గోపాల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎల్డిఎం మాట్లాడుతూ, విద్యార్థులంతా పాఠశాల స్థాయి నుంచే ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థను అర్థం చేసుకోవడం, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, పొదుపు, తదితర బ్యాంకింగ్ కార్యకలాపాలు అన్ని ఆర్థిక అక్షరాస్యతకు సంబంధించినవేనని అన్నారు. బ్యాంకింగ్ కార్యకలాపాకు వినియోగించే వివిధ రకాల ఫారములను గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల కుటుంబాల నిత్యజీవితంలో అవసరమగు పంట, విద్య, గృహ, వాహన, తదితర రుణాల వివరాలను అర్థమయ్యేలా విద్యార్థులకు చెప్పారు. విద్యార్థులకు పొదుపుపై అవగాహన కల్పిస్తూ భవిష్యత్తు కోసం ఆర్థికంగా ఇప్పటి నుంచే స్థిరమైన ప్రణాళికతో సన్నద్ధంగా ఉండాలన్నారు. చిన్నచిన్న పొదుపులను అలవాటు చేసుకోవాలని సూచించారు. నేటి సాంకేతిక యుగంలో ఎన్నో ఆర్థిక నేరాలు జరుగుతున్నాయని వాటిపట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. బ్యాంకు రుణాలు పొందుటలో కీలకపాత్ర వహించే సిబిల్ స్కోర్ విధానాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

**-ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**
**- 94 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**
**-49 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ**





**యాచారం జులై 22 (తెలంగాణ పత్రిక):-**కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం వల్లనే గ్రామాల్లో సుస్థిరమైన అభివృద్ధి సాధ్యమని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.మంగళవారం యాచారం మండల పరిధిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మస్కు నరసింహ ఆధ్వర్యంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొని శంకుస్థాపనలు చేశారు.మండల పరిధిలోని చింతుళ్ళ,గున్ గల్,చౌదర్పల్లి,మొండి గౌరెల్లి గ్రామాలలో 94 లక్షల నిధులతో శంకుస్థాపనలు చేశారు.అనంతరం యాచారం మండల తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన కల్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని 49 మంది లబ్దిదారులకు 4905684 రూపాయల విలువగల చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతోందని,ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ఎప్పుడూ ముందుంటుంది అని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను పక్కా అమలు చేస్తుందని వెల్లడించారు.పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తూ సబ్బండ వర్గాల ప్రజలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు.పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ పథకం ఆర్థికంగా ఎంతో తోడ్పాటును అందిస్తుందని తెలిపారు.మహిళల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు.మహిళలు ఈ డబ్బులను వృథా చేయకుండా అవసరానికి వినియోగించుకోవలన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈసీ చంద్రశేఖర్ గౌడ్,బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి,మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు,జ్యోతి శ్రీనివాస్ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకురాలు అమృత సాగర్,ప్యాక్స్ చైర్మన్ ఏదుల పాండురంగారెడ్డి,కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్,మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ,శ్రీనివాస్ రెడ్డి,బీసీ సెల్ అధ్యక్షులు వరికుప్పల తిరుమలేష్,సురేందర్ రెడ్డి,గౌర శ్రీశైలం,ఎట్టి లక్ష్మయ్య,తహసిల్దార్ అయ్యప్ప,ఎంపీడీవో రాధా రాణి,కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు

Editor, Printer, Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1, Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar-500001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist: Karimnagar-505001, Telangana State. Editor: B.VENKATESHAM, Cell: 8341110 143